


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 261 | మంగళవారం 29 - 09 -2026 | పేజీలు : 12 | వెల-3


## భారీ వర్షాలకు ఏపీలో 44 వేల హెక్టార్లలో పంట నష్టం



## ప్రతిభకు ప్రోత్సాహం.. అంధుల క్రికెట్‌కు మంత్రి నారా లోకేశ్ భరోసా



మంత్రి లోకేశ్‌తో సమావేశమైన భారత అంధుల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజయ్ రెడ్డి

ఏపీలో అంధుల క్రికెట్‌ను బలోపేతం చేయడంపై కీలక చర్చ

క్రీడాకారులకు పూర్తి మద్దతు ఇస్తామని లోకేశ్ భరోసా

అంధ క్రికెటర్ల కోసం ప్రత్యేక మైదానాలు ఏర్పాటు చేస్తామని హామీ

వారి ప్రతిభ, సంకల్పానికి అండగా నిలుస్తామన్న మంత్రి

2లో

# ‘రాహుల్ హెచ్చరించిన ఓట్ల చోరీ నిజమైంది’

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి
- ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ నిరసన..
- హైదరాబాద్‌లో ఈసీ కార్యాలయం ముట్టడికి యత్నం
- రాజ్యాంగ ప్రతితో నిరసనలో పాల్గొన్న డిప్యూటీ సీఎం..
- ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకతాటిపైకి రావాలని పిలుపు

2లో



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ చేపట్టిన నిరసన కార్యక్రమం హైదరాబాద్‌లో ఉద్రిక్తతకు దారితీసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కాంగ్రెస్ శ్రేణులు నిరసన చేపట్టాయి. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. చేతిలో భారత రాజ్యాంగ ప్రతిని పట్టుకుని నిరసనలో పాల్గొన్న ఆయన.. ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని అన్నారు.

**‘రాహుల్ చెప్పిన మాటలు నిజమయ్యాయి’** దేశంలో పౌరుల ఓటు హక్కును కాలరాస్తూ ‘ఓట్ల చోరీ’ జరుగుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గతంలో చేసిన ఆరోపణలను భట్టి విక్రమార్క ప్రస్తావించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎన్నికల కమిషన్‌లోని సభ్యుల మధ్య విభేదాలు, అభ్యంతరాలపై వచ్చిన వార్తల నేపథ్యంలో రాహుల్ గాంధీ చేసిన హెచ్చరికలు నిజమయ్యాయని ఆయన వ్యాఖ్యానించారు. అయితే ‘ఓట్ల చోరీ’ జరిగిందన్నది కాంగ్రెస్ చేస్తున్న రాజకీయ ఆరోపణ.

## లంచం తీసుకుంటూ.. ఏసీబీకి చిక్కిన నాంపల్లి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్



వ్యవసాయ భూమికి సంబంధించిన పంచనామా నివేదికను తహసీల్దార్‌కు సమర్పించి అధికారిక ప్రక్రియ పూర్తి చేసేందుకు లంచం డిమాండ్ చేసిన నాంపల్లి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఆయన వద్ద ప్రైవేటు వ్యక్తిగా పనిచేస్తున్న మరో వ్యక్తి ఏసీబీ వలకు చిక్కారు. రూ.15 వేల లంచం తీసుకుంటుండగా సోమవారం నల్గొండ రేంజ్ ఏసీబీ అధికారులు ఇద్దరినీ పట్టుకున్నారు.

**పంచనామా నివేదిక కోసం లంచం**

ఏసీబీ డీఎస్పీ జగదీష్ చందర్ తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా నాంపల్లి మండల తహసీల్దార్ కమ్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రాళ్లబండి గోపరాజు (ఊా-1), ఫిర్యాదుదారుడి వ్యవసాయ భూమికి సంబంధించిన పంచనామా నివేదికను తహసీల్దార్‌కు సమర్పించేందుకు రూ.15 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. 2లో

## చిత్తూరు జిల్లాలో మరోసారి ఏనుగుల సంచారం..

### అధికారులను అప్రమత్తం చేసిన పవన్ కల్యాణ్



చిత్తూరులో సంచరిస్తున్న ఏనుగులను అడవిలోకి మళ్లించాలని పవన్ కల్యాణ్ ఆదేశం

ఆపరేషన్ కోసం ముసలమడుగు నుంచి కుంకీ ఏనుగులను తీసుకురావాలని సూచన

పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని స్పష్టం

మానవ-ఏనుగు ఘర్షణలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం

2లో

# కేసీ కాలువలో మృత్యుఘోష..

## 12 గంటల్లో ఇద్దరు గల్లంతు




2లో

### 12 ఏళ్ల బాలుడి మృతదేహం వెలికితీత.. మరో యువకుడి కోసం కొనసాగుతున్న గాలింపు

కేసీ కాలువలో వరుస గల్లంతు ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. కేవలం 12 గంటల వ్యవధిలోనే ఇద్దరు నీటిలో గల్లంతయ్యారు. ఆదివారం రాత్రి 12 ఏళ్ల బాలుడు పూల అభిజయ్ కాలువలో గల్లంతుకాగా, గాలింపు చేపట్టిన సహాయక బృందాలు అతడి మృతదేహాన్ని వెలికితీశాయి. ఈ ఘటన మరువకముందే సోమవారం మరో యువకుడు కాలువలో గల్లంతయ్యాడు. కేసీ కాలువలో నీటి ప్రవాహం పెరిగిన నేపథ్యంలో ఈతకు వెళ్లిన అజయ్‌కుమార్ (25) ప్రమాదవశాత్తు




# త్వరలోనే మరమ్మతులు పూర్తి చేస్తాం

2లో

తీవ్ర వాయుగుండం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారులను త్వరితగతిన పునరుద్ధరిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టామని వెల్లడించారు.వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడంతో రహదారులు దెబ్బతిన్నాయి. వరదనీరు, వర్షాల కారణంగా రోడ్లపై గుంతలు ఏర్పడటం, రహదారులు దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో నష్టాన్ని అంచనా వేసి పునరుద్ధరణ పనులకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

**2,405 కి.మీ. రహదారులకు నష్టం**

ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 2,405 కి.మీ. మేర ఆర్అండ్‌బీ రహదారులు దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. వీటి మరమ్మతులు, పునరుద్ధరణకు సుమారు రూ.1,498.30 కోట్ల వ్యయం అవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు.

జిల్లాల వారీగా పరిశీలిస్తే శ్రీకాకుళం జిల్లాలో అత్యధికంగా 412 కి.మీ. మేర రహదారులు దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. ఇతర జిల్లాల్లోనూ వర్షాలు, వరదల ప్రభావంతో రహదారులకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

## జగన్ పాలనలో బీసీలకు ద్రోహం



జగన్ పాలనలో బీసీలకు తీవ్ర ద్రోహం జరిగిందన్న మంత్రి కొల్లు రవీంద్ర

బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తామని ప్రకటన

34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి కుదించారని వైసీపీ ప్రభుత్వంపై విమర్శ

బీసీల అభ్యున్నతికి బడ్జెట్‌లో రూ.32,534 కోట్లు కేటాయించామని వెల్లడి

కూటమి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పునరుద్ధరణకు చిత్తశుద్ధితో ఉందని వెల్లడి

2లో

జగన్ ప్రభుత్వ హయాంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా నిలుస్తోందని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన

# గెలవాలంటే గేమ్ ఆడాల్సిందే



- సంక్షేమంపై పోటీ ఉంటే పోటీ పడక తప్పదు..
- హామీలు నెరవేర్చకపోతే ఎన్నికల్లో పోటీకి అనర్హత..
- విద్యతో పాటు నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి..
- ఐటీఐల్లో కాలం చెల్లిన కోర్సులకు చెక్..
- ఏఐతో వైట్‌కాలర్ ఉద్యోగాలకు కాలం చెల్లింది..
- ఓటర్ల హక్కులు పరిరక్షించాలని స్పష్టం
- జనాభా పెరుగుతుంటే ఓటర్ల సంఖ్య ఎలా తగ్గుతుంది?
- మెట్రో, ఆర్ఆర్ఆర్‌పై కేంద్రం సహకరించాలి

2లో

సంక్షేమ పథకాల విషయంలో రాజకీయ పార్టీలు పోటీ పడుతు న్నప్పుడు తాము కూడా పోటీ పడక తప్పదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. “ఎదుటి వాళ్లు ఫుట్‌బాల్ ఆడుతున్నప్పుడు

# మంగళగిరిలో వైసీపీకి షాక్..

### లోకేష్ సమక్షంలో టీడీపీలోకి వైసీపీ నేతలు



2లో

# మంగళగిరిలో వైసీపీకి షాక్..

స్థానిక ఎన్నికల వేళ మంగళగిరి నియోజకవర్గంలో పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. విద్య, ఐటీ శాఖల మంత్రి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ సమక్షంలో మంగళగిరి, తాడేపల్లి, ఉండవల్లి, నిడమర్రు, యర్రబాలెం ప్రాంతాలకు చెందిన పలువురు వైసీపీ సీనియర్ నేతలు, వారి కుటుంబ సభ్యులు టీడీపీలో చేరారు. ఉండవల్లిలోని లోకేష్ నివాసంలో జరిగిన కార్యక్రమంలో వారందరికీ పసుపు కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.మంగళగిరి పట్టణానికి చెందిన మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్, పట్టణ వైసీపీ మాజీ అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, ఆయన సతీమణి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ టీడీపీలో చేరారు. తాడేపల్లి రూరల్ ఉండవల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ కళ్లం సంజీవ్‌రెడ్డితో పాటు కళ్లం సాంబిరెడ్డి, కళ్లం శ్రీనివాసరెడ్డి తదితరులతో కూడిన ఆరు కుటుంబాలు పార్టీలో చేరాయి.తాడేపల్లి పట్టణానికి చెందిన వైసీపీ సీనియర్ నేత, దుర్గగుడి ట్రస్ట్ బోర్డు మాజీ ప్రత్యేక ఆహ్వానితుడు, స్టేట్ రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో పాటు సూరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సూరెడ్డి శ్రీనివాసరెడ్డి, కొల్లి లక్ష్మారెడ్డి, బొమ్మి కోటిరెడ్డి తదితరులతో కూడిన నాలుగు కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఇదే ప్రాంతానికి చెందిన వైసీపీ నేత దొంతిరెడ్డి వినయ్‌కుమార్‌రెడ్డితో పాటు మరో రెండు కుటుంబాలు కూడా టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. మంగళగిరి రూరల్ నిడమర్రుకు చెందిన వైసీపీ సీనియర్ నేత కట్టెపోగు బాబురావుతో పాటు ఆరు కుటుంబాలు, మంగళగిరి రూరల్ యర్రబాలెంకు చెందిన గుంటూరు బ్రాహ్మణ సంఘం కార్యదర్శి వేమవరపు నారాయణతో పాటు ఐదు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. వీరందరికీ మంత్రి లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**మంగళగిరి అభివృద్ధే నా నినాదం** ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. పలువురు నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత కూడా తనది ఒక్కటే నినాదమని.. అది మంగళగిరి అభివృద్ధేనని చెప్పారు. మంచి మెజార్టీతో తనను గెలిపిస్తే దేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని నంబర్-1గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చానని గుర్తుచేశారు. ప్రస్తుతం ఏపీ చూపు మంగళగిరి వైపు ఉందని, అందరం మంగళగిరి అభివృద్ధిలో భాగస్వాములం కావాలని పిలుపునిచ్చారు. ఆసుపత్రుల నుంచి స్మశానవాటికల వరకు మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని లోకేష్ తెలిపారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీరు, గ్యాస్ సదుపాయాలను కల్పిస్తామని చెప్పారు. రెండేళ్లలో అన్ని పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కలిసికట్టుగా మంగళగిరిని అభివృద్ధి చేసుకుందామని, మనందరం ఒక కుటుంబంలా ఉండాలని అన్నారు. తనను నమ్మితే ఏదైనా చేసి చూపిస్తానని చెప్పారు.

**ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి** మంగళగిరి ప్రజలు తనను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నారని, 91 వేల మెజార్టీతో గెలిపించారని లోకేష్ అన్నారు. దీంతో తమపై బాధ్యత మరింత పెరిగిందని, ఎలాంటి తప్పులు చేయకూడదని చెప్పారు. మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు తాను నిత్యం అందుబాటులో ఉంటానని, వారికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మూడు, నాలుగు వందల సంవత్సరాల తర్వాత కూడా మంగళగిరిని అప్పట్లో నారా లోకేష్ అభివృద్ధి చేశారని ప్రజలు చెప్పుకునేలా పనిచేయాలన్నదే తన లక్ష్యమని అన్నారు. అందుకోసం నిరంతరం కష్టపడుతున్నానని చెప్పారు. నాడు, నేడు, ఎప్పుడూ మంగళగిరికే తన తొలి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే అందరం కలిసి పరిష్కరించుకుందామని సూచించారు. ఒకసారి నిర్ణయం తీసుకున్న తర్వాత అందరూ దానిని తూచా తప్పకుండా పాటించాలని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు గుత్తికొండ ధనుంజయ్, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల జయసత్య, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకుడు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షుడు పడవల మహేష్, మండల పార్టీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, రూరల్ అధ్యక్షుడు దాసరి కృష్ణ పాల్గొన్నారు.

# గెలవాలంటే గేమ్ ఆడాల్సిందే

నేను కాలును, హాకీ ఆడుతున్నప్పుడు హాకీ స్టిక్‌ను ఉపయోగించక తప్పదు. చేతులు ఉపయోగిస్తే గోల్ చేయలేను.. గెలవలేను" అని వ్యాఖ్యానించారు. సంక్షేమం, ఉచిత పథకాలపై రాజకీయ పార్టీలు హామీలు ఇస్తున్నాయని, తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసిందని చెప్పారు. అయితే బీజేపీ పెద్దలు సంక్షేమం, గ్యారంటీలు వద్దంటారని, అదే సమయంలో మోదీ పేరు చెబితే సంక్షేమం గ్యారంటీ అంటున్నారని వ్యాఖ్యానించారు. మరి వారు చేసేది ఏమిటని ప్రశ్నించారు. ఇచ్చిన హామీల్లో 90 శాతం నెరవేర్చని రాజకీయ పార్టీలను, నాయకులను వచ్చే ఎన్నికల్లో పోటీకి అనర్హులను చేసే విధానం ఉంటేనే.. ఎన్నికల సమయంలో ఇచ్చే హామీల విషయంలో ఒక ప్రణాళికాబద్ధత వస్తుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వానికి వేతనాలు చెల్లించడం, పింఛన్లు ఇవ్వడం, కార్యాలయాల నిర్వహణ, సంక్షేమ పథకాలను అమలు చేయడం వంటి ఖర్చులు తప్పనిసరిగా ఉంటాయని చెప్పారు. వీటన్నింటికీ నిధులు కేటాయించిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలకు డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. అందుకే తమ రాష్ట్రంలో ఇంతకంటే ఎక్కువ సంక్షేమం ఇవ్వలేమని తాను పలుమార్లు స్పష్టంగా చెబుతున్నానని పేర్కొన్నారు.

**విద్యా విధానాన్ని గాడిలో పెడుతున్నాం** రాష్ట్రంలో విద్యా విధానాన్ని గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రేవంత్ రెడ్డి చెప్పారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు భాషతో పాటు కమ్యూనికేషన్, ఇతర నైపుణ్యాలను పెంపొందించేలా విద్యా విధానాన్ని రూపొందిస్తున్నామని తెలిపారు.ఇంగ్లీష్ అనుసంధాన భాషగా, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఉపయోగపడే భాషగా మారిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలు ఎంతో చురుకుగా, ప్రతిభావంతులుగా ఉన్నప్పటికీ తమ భావాలను వ్యక్తీకరించలేక ఆత్మన్యూనతకు గురవుతున్న సందర్భాలు ఉన్నాయని చెప్పారు. అందుకే 12వ తరగతి లోపే ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై దృష్టి పెడుతున్నామని వివరించారు. 12వ తరగతి తర్వాత విద్యార్థులకు ఉద్యోగాలు, ఉపాధికి ఉపయోగపడే నైపుణ్యాలను అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రం నుంచి ఏటా దాదాపు 1.80 లక్షల మంది ఇంజినీరింగ్ విద్యార్థులు బయటకు వస్తున్నారని, వారిలో కేవలం 20 వేల మంది మాత్రమే వారి విద్యార్హతలకు తగిన ఉద్యోగాలు పొందుతున్నారని చెప్పారు. మిగిలిన వారు తమ చదువు, స్థాయికి తగని ఉద్యోగాలు చేస్తున్నారని, ఇందుకు ప్రధాన కారణం అవసరమైన నైపుణ్యాలు లేకపోవడమేనని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని రేవంత్ రెడ్డి చెప్పారు. విద్యార్థులు కేవలం సర్టిఫికెట్ల కోసం చదవకుండా, ఉద్యోగం పొందేందుకు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకోవాలని సూచించారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్య ఆధారిత విద్య అందించడమే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ లక్ష్యంగా ఉంది. యూనివర్సిటీకి ఆనంద్ మహీంద్రా బోర్డు ఛైర్‌పర్సన్‌గా, శ్రీనివాస సి. రాజు కో-ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు అని వెల్లడించారు. ఉద్యోగాలు కల్పించే నైపుణ్యాలకు సంబంధించిన కోర్సులను రూపొందించే బాధ్యతను కార్పొరేట్ రంగానికి చెందిన ప్రతినిధులకు అప్పగించామని ముఖ్యమంత్రి చెప్పారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను దృష్టిలో పెట్టుకుని కోర్సులు రూపొందించడం వల్ల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. విద్య, పరిశ్రమ అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడమే ఈ విధానం ఉద్దేశమని తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రస్తుతం పరిశ్రమలతో కలిసి ఉద్యోగ ఆధారిత శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

**'అంబాసిడర్ కారు లేదు.. డీజిల్ మెకానిక్ కోర్సు ఎందుకు?'** 1956లో దేశంలో ఐటీఐలను ప్రారంభించినప్పుడు డీజిల్ మెకానిక్ వంటి అనేక కోర్సులను ప్రవేశపెట్టారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. దాదాపు 70 ఏళ్ల తర్వాత కూడా కొన్ని చోట్ల అదే తరహా కోర్సులు కొనసాగుతున్నాయని, కాలానుగుణంగా వాటిని మార్చాల్సిన అవసరం ఉందన్నారు. "ఇప్పుడు అంబాసిడర్ కారు లేదు. డీజిల్ మెకానిక్ లేదు. ఎక్కడ చూద్దామన్నా అంబాసిడర్ కారు లేదు. కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో ఒక్క అంబాసిడర్ కారు ఉంది. వాళ్ల పార్టీ గుర్తు. మరో కారు లేదు" అంటూ తనదైన శైలిలో వ్యాఖ్యానించారు.కాలం చెల్లిన కోర్సులను తొలగించి, వాటి స్థానంలో ఆధునిక సాంకేతికతకు అనుగుణమైన శిక్షణను అందిస్తున్నామని చెప్పారు. టాటా కంపెనీతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని, ఈ కార్యక్రమానికి 86 శాతం నిధులను టాటా కంపెనీ సమకూరుస్తుండగా, ప్రభుత్వం 14 శాతం భరిస్తోందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేశామని, వాటికి అవసరమైన సిలబస్‌ను పరిశ్రమ భాగస్వాములే రూపొందిస్తున్నారని చెప్పారు. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చి కొత్త తరం నైపుణ్యాలను యువతకు అందించే ప్రయత్నం చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. ఈ కేంద్రాల్లో ఈవీ, డ్రోన్ టెక్నాలజీ వంటి ఆధునిక రంగాలకు సంబంధించిన శిక్షణలను కూడా ప్రవేశపెట్టే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి.

**'ఏఐతో వైట్ కాలర్ ఉద్యోగాలకు కాలం చెల్లింది'** కృత్రిమ మేధస్సు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో సంప్రదాయ వైట్ కాలర్ ఉద్యోగాల స్వరూపం మారుతోందని ముఖ్యమంత్రి అన్నారు. ఇకపై బ్లూ కాలర్ ఉద్యోగాలకు కూడా పెద్దఎత్తున అవకాశాలు ఉంటాయని చెప్పారు. జర్మనీ, జపాన్, కొరియా వంటి దేశాల్లో నైపుణ్యం కలిగిన కార్మికులకు అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ యువత ఆయా దేశాల్లో ఉద్యోగాలు పొందేలా అవసరమైన శిక్షణతో పాటు జర్మన్, జపాన్, కొరియా భాషలను నేర్పించే కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఆయా దేశాలతో ఒప్పందాలు చేసుకుని తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. విద్యార్థులకు కేవలం డిగ్రీలు, సర్టిఫికెట్లు ఇవ్వడం కాకుండా, ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌కు అవసరమైన నైపుణ్యాలను అందించడమే లక్ష్యమన్నారు. విదేశీ భాషల శిక్షణ, పరిశ్రమలతో అనుసంధానమైన కోర్సులు, ప్రాక్టికల్ శిక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కూడా పేర్కొంటోంది.

**ఓటర్ల హక్కులు కాపాడాలి..** ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఓటరు హక్కు పరిరక్షించబడేలా చూడాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరు పరిపాలించాలన్నది ప్రజలే నిర్ణయిస్తారని, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని అన్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపు, అర్హతల నిర్ధారణ వంటి ప్రక్రియలు స్పష్టంగా, ప్రజలకు అర్థమయ్యే విధంగా ఉండాలని సూచించారు. ఓటు హక్కు విషయంలో ఎలాంటి అనుమానాలకు తావులేని విధంగా చర్యలు ఉండాలని పేర్కొన్నారు. దేశంలో జనాభా పెరుగుతున్న సమయంలో ఓటర్ల సంఖ్యలో తగ్గుదల ఎలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. అర్హత ఉన్న వ్యక్తి ఓటు హక్కును కోల్పోకుండా జాబితా సవరణ ప్రక్రియ సాగాలని అన్నారు. ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు, చేర్పులు, అర్హతల నిర్ధారణ వంటి అంశాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు.

**డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకూడదు**

నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని కూడా రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు భవిష్యత్తులో రాజకీయంగా నష్టం కలగకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. 1976లో నియోజకవర్గాల సంఖ్యను స్థిరీకరించిన నిర్ణయం, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలను ప్రస్తావించారు. జనాభా నియంత్రణలో ముందున్న రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపోయే పరిస్థితి రాకూడదని చెప్పారు.దేశ రాజకీయాల్లో సంఖ్యాబలం కీలకమని, లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గితే జాతీయ విధానాల రూపకల్పనలో దక్షిణాది రాష్ట్రాల వాదన బలహీనపడే అవకాశం ఉందని ఆయన విశ్లేషించారు. జనాభా నియంత్రణ విషయంలో ముందున్న రాష్ట్రాలకు శిక్ష పడినట్లుగా పరిస్థితి ఏర్పడకూడదని, సమతుల్యమైన విధానం అవసరమని పేర్కొన్నారు.

**తెలంగాణకు కేంద్రం సహకరిస్తే మరింత వేగంగా అభివృద్ధి** దేశ అభివృద్ధిలో అన్ని రాష్ట్రాలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ఒక రాష్ట్రంలో ఉన్న సామర్థ్యాన్ని అక్కడి స్థానిక వనరులు, మానవ వనరులతోనే అభివృద్ధి చేసుకునేలా కేంద్రం ప్రోత్సహించాలని సూచించారు. తెలంగాణకు సంబంధించిన కీలక ప్రాజెక్టులకు కేంద్రం నుంచి తగిన మద్దతు లభిస్తే రాష్ట్రం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారులు వంటి తెలంగాణకు కీలకమైన ప్రాజెక్టులు కేంద్రం వద్ద సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.

వీటికి కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు, సహకారం లభిస్తే రాష్ట్ర మౌలిక వసతులు మరింత బలోపేతమవుతాయని అన్నారు. తెలంగాణను విద్య, నైపుణ్యాలు, పెట్టుబడులు, మౌలిక వసతుల ఆధారంగా అభివృద్ధి చేసి దేశ ప్రగతిలో రాష్ట్రాన్ని కీలక భాగస్వామిగా నిలపాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ రెడ్డి తెలిపారు. యువతకు విద్యతో పాటు అవసరమైన నైపుణ్యాలను అందించడం, పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను రాష్ట్రంలోనే తయారు చేయడం ద్వారా ఉద్యోగ అవకాశాలను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం, నర్సరీ విద్య వంటి అంశాలపై ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని విద్యా రంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రాంతీయ భాషపై పట్టు కొనసాగిస్తూనే ఇంగ్లీష్ భాషలోనూ విద్యార్థులు నైపుణ్యం సాధించేలా విద్యా విధానం ఉండాలని అన్నారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యతో పాటు భాష, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించాల్సిన అవసరం ఉందని, 12వ తరగతి తర్వాత ఉద్యోగాలు, ఉపాధికి అవసరమైన ప్రత్యేక నైపుణ్యాలపై దృష్టి పెట్టామని రేవంత్ రెడ్డి వివరించారు. న్యూఢిల్లీలో అసోం దినపత్రిక 'ప్రతిదిన్' మీడియా నెట్‌వర్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ది కాంక్లేవ్ 2026'లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. 'ఇండియాస్ నెక్స్ట్ చాప్టర్' అంశంపై జరిగిన చర్చలో దేశ భవిష్యత్ దిశ, విద్య, నైపుణ్యాభివృద్ధి, తెలంగాణ అభివృద్ధి ప్రణాళికలు, మెట్రో రైలు విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, నియోజకవర్గాల పునర్విభజన, ఓటర్ల జాబితా సవరణ తదితర అంశాలపై ఆయన మాట్లాడారు.

## లంచం తీసుకుంటూ.. ఏసీబీకి చిక్కిన నాంపల్లి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్

**ప్రైవేటు వ్యక్తి ద్వారా నగదు స్వీకరణ** గోపరాజు వద్ద అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ప్రైవేటు వ్యక్తి అదుల్ల యాదగిరి (ఏూ-2) ద్వారా లంచం తీసుకునేలా ఏర్పాట్లు చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ క్రమంలో యాదగిరి రూ.15 వేల నగదు స్వీకరిస్తుండగా నల్గొండ రేంజ్ ఏసీబీ అధికారులు దాడి చేసి ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. యాదగిరి వద్ద నుంచి లంచం నగదును స్వాధీనం చేసుకున్నారు.



## శ్రీవారి భక్తులకు గమనిక.. వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. సామాన్య భక్తులకు త్వరితగతిన దర్శన భాగ్యం కల్పించేందుకు గాను, రెండు రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది. అక్టోబర్ 1 (గురువారం), అక్టోబర్ 5 (సోమవారం) తేదీల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేశారు. అయితే, ప్రొటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రం ఈ రద్దు నుంచి మినహాయింపు ఉంటుందని టీటీడీ స్పష్టం చేసింది. ప్రస్తుతం రోజుకు సుమారు 80 వేల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకుంటుండగా, మరో 30 వేల మంది భక్తులు మరుసటి రోజు దర్శనం కోసం తిరుమలలోనే వేచి ఉంటున్నారు. పెరటాసి మాసం కావడంతో పాటు వరుస సెలవులు ఉండటంతో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ కారణంగానే సామాన్య భక్తులకు త్వరితగతిన శ్రీవారి దర్శనం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన తేదీలకు సంబంధించి, ముందు రోజుల్లో అంటే సెప్టెంబర్ 30, అక్టోబర్ 4 తేదీల్లో ఎలాంటి సిఫార్సు లేఖలను స్వీకరించబోమని టీటీడీ స్పష్టం చేసింది

## ప్రతిభకు ప్రోత్సాహం.. అంధుల క్రికెట్‌కు మంత్రి నారా లోకేశ్ భరోసా

ఆంధ్రప్రదేశ్‌లో అంధుల క్రికెట్‌కు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని, క్రీడాకారులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. భారత అంధుల క్రికెట్ జట్టుకు మూడు ప్రపంచకప్‌లు అందించిన మాజీ కెప్టెన్, అర్జున అవార్డు గ్రహీత అజయ్ కుమార్ రెడ్డి సోమవారం మంత్రి లోకేశ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అంధుల క్రికెట్ ఎదుర్కొంటున్న సవాళ్లు, క్రీడాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ఈ భేటీ అనంతరం మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. అజయ్ కుమార్ రెడ్డిని కలవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. "ఆంధ్రప్రదేశ్‌లో అంధుల క్రికెట్‌ను మరింత బలోపేతం చేయడం, రాష్ట్ర, దేశ స్థాయిల్లో ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులకు మద్దతుగా నిలవడం, ప్రత్యేకించి దృష్టి లోపం ఉన్న క్రికెటర్ల కోసం ప్రత్యేక క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం వంటి కీలక అంశాలపై చర్చించాం" అని లోకేశ్ తెలిపారు. అంధ క్రీడాకారుల ప్రతిభ, అకుంఠిత దీక్ష, వారు సాధించిన విజయాలు ఎంతో స్ఫూర్తిదాయకమని మంత్రి కొనియాడారు. "వారి ప్రతిభకు తగిన ప్రోత్సాహం, అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా నిలుస్తుంది" అని ఆయన తన పోస్టులో స్పష్టం చేశారు. అజయ్ రెడ్డి వంటి క్రీడాకారులతో నేరుగా చర్చించి, ప్రభుత్వపరంగా పూర్తి మద్దతు ప్రకటించడం పట్ల రాష్ట్రంలోని అంధ క్రీడా వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

## చిత్తూరు జిల్లాలో మరోసారి ఏనుగుల సంచారం..

చిత్తూరు జిల్లాలోని పలు గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలను, రైతులను భయాందోళనలకు గురిచేస్తున్న ఏనుగుల గుంపును వెంటనే అడవిలోకి సురక్షితంగా మళ్లించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ముసలమడుగు శిబిరం నుంచి కుంకీ ఏనుగులను రంగంలోకి దించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు. సోమవారం పడిపుట్లబైలు సమీపంలో ఏనుగుల సంచారంపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.గత 15 రోజులుగా 11 ఏనుగులతో కూడిన గుంపు, దాని నుంచి విడిపోయిన మరో రెండు ఏనుగులు పడిపుట్లబైలు పంచాయతీ పరిధిలోని పుండ్లవల్లపల్లి, నడింపల్లి, కొండకిందపల్లి గ్రామాల్లో సంచరిస్తున్నాయని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ఏనుగులు వ్యవసాయ పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, ఒక ఏనుగుల గుంపు రహదారి దాటి మంగళంపేట బీట్‌లోకి ప్రవేశించగా, మరో రెండు ఏనుగులు చిత్తూరు వైపు కదులుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ ఏనుగుల సంచారం వల్ల పాకాల, పులిచెర్ల, చంద్రగిరి మండలాల ప్రజలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మానవ-ఏనుగు ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. "ఏనుగుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. అటవీ, పోలీసు, రెవెన్యూ, విద్యుత్ శాఖలు, హనుమాన్ బృందాలు సమన్వయంతో పనిచేయాలి. క్షేత్రస్థాయి బృందాలు నిరంతరం నిఘా ఉంచి, ప్రమాదం పొంచి ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలి" అని ఆయన స్పష్టం చేశారు. ఏనుగుల వల్ల పంట నష్టపోయిన రైతులకు తక్షణం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా చూసుకుంటూనే, ఏనుగులను సురక్షితంగా తిరిగి అటవీ ప్రాంతంలోకి మళ్లించే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. వన్యప్రాణుల సంరక్షణతో పాటు ప్రజల భద్రత, పంటల పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఉద్ఘాటించారు.

## జగన్ పాలనలో బీసీలకు ద్రోహం

మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్ల పాలనలో బీసీలను వెన్నుపోటు పొడిచిన వైసీపీ నాయకులు, ఇప్పుడు దొంగ నాటకాలు ఆడుతున్నారని ఆయన మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం బీసీలను రాజకీయంగా అణగదొక్కే ఉద్దేశంతోనే స్థానిక సంస్థల్లో ఉన్న 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి కుదించిందని మంత్రి ఆరోపించారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా సుమారు 16,800 మంది బీసీలు తమ రాజకీయ ప్రాతినిధ్యాన్ని కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, తమ ప్రభుత్వం బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరించేందుకు చిత్తశుద్ధితో ఉందని, ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేసి, అందుకు అనుగుణంగా కార్యాచరణను రూపొందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. బీసీల రక్షణ కోసం ప్రత్యేకంగా "బీసీ రక్షణ చట్టాన్ని" తీసుకురానున్నట్లు కొల్లు రవీంద్ర ఈ సందర్భంగా ప్రకటించారు. నారా లోకేశ్ తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే ఈ చట్టానికి సంబంధించిన ముసాయిదా సిద్ధమైందని ఆయన వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీల అభ్యున్నతి కోసం బడ్జెట్‌లో రూ.32,534 కోట్లను కేటాయించిందని, వారి ఆర్థిక స్వావలంబన కోసం పటిష్ఠమైన చర్యలు తీసుకుంటోందని వివరించారు. జగన్ పాలనలో బీసీలపై దాడులు జరిగినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, తమ ప్రభుత్వం మత్స్యకారులు, చేనేత కార్మికులు, వడ్డెరలు వంటి అన్ని వర్గాలకు ప్రత్యేక పథకాల ద్వారా భరోసా కల్పిస్తోందని మంత్రి పేర్కొన్నారు.

## త్వరలోనే మరమ్మతులు పూర్తి చేస్తాం:

**అధికారులతో నిరంతర సమీక్ష** భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ముందస్తు, సహాయక చర్యలు చేపట్టామని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. దెబ్బతిన్న రహదారులను పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో పునరుద్ధరణ పనులు చేపడతామని మంత్రి తెలిపారు. ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## కేసీ కాలువలో మృత్యుఘోష..

నీటిలో గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు, సహాయక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. యువకుడి ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోంది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కేసీ కాలువలో నీటి ప్రవాహం పెరిగినట్లు అధికారులు తెలిపారు. కర్నూలు నగర పరిధిలో కాలువలో భారీగా నీరు ప్రవహిస్తుండటంతో ఈతకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. నీటి ప్రవాహం, లోతు గురించి అంచనా లేకుండా కాలువలోకి దిగడం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. వరుసగా రెండు గల్లంతు ఘటనలు చోటుచేసుకోవడంతో కేసీ కాలువ పరిసరాల్లో భద్రతా చర్యలు పెంచాలని స్థానికులు కోరుతున్నారు. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు, నీటి ప్రవాహం అధికంగా ఉన్న సమయంలో ప్రజలు కాలువలోకి దిగకుండా అధికారులు మరింత అప్రమత్తత చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## 'రాహుల్ హెచ్చరించిన ఓట్ల చోరీ నిజమైంది'

ఎన్నికల కమిషన్ మాత్రం ఎస్ఐఆర్‌కు సంబంధించిన అన్ని తుది నిర్ణయాలు పూర్తి కమిషన్ ఏకాభిప్రాయంతోనే తీసుకున్నట్లు స్పష్టం చేసింది.

**సీఈసీ రాజీనామాకు డిమాండ్** ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన అంశాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభ్యంతరాలు వ్యక్తం చేశారన్న నివేదికలపై ఈసీ సమగ్ర వివరణ ఇవ్వాలని తెలంగాణ కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని పార్టీ కోరుతోంది. సెప్టెంబర్ 28న తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లోనూ నిరసనలు చేపట్టాలని టీపీసీసీ పిలుపునిచ్చింది. **రాజ్యాంగ ప్రతితో భట్టి** హైదరాబాద్‌లో నిర్వహించిన నిరసనలో భట్టి విక్రమార్కతో పాటు టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు డి. శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజహరుద్దీన్, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వైపు కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీగా వెళ్లాయి. **'ఓటు హక్కును కాపాడాలి'** రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉన్న రాజకీయ పార్టీలు కాంగ్రెస్ పోరాటానికి మద్దతు ఇవ్వాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడికి ఓటు హక్కు దక్కే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల జాబితాలో మార్పులు, తొలగింపులపై పూర్తి పారదర్శకత ఉండాలని డిమాండ్ చేశారు. **ఈసీ వివరణ ఇదీ..** మరోవైపు ఎన్నికల కమిషన్ మాత్రం ఎస్ఐఆర్ ప్రక్రియపై వస్తున్న విమర్శలకు స్పందించింది. కమిషన్‌లో భిన్నాభిప్రాయాలు ఉండటం సంస్థాగత ప్రక్రియలో సాధారణమేనని, గత ఏడాది తీసుకున్న ఆదేశాలన్నీ పూర్తి కమిషన్ ఏకాభిప్రాయంతోనే జారీ అయ్యాయని తెలిపింది.

29 మంగళవారం సెప్టెంబర్ 2026

# గుర్రపు డెక్క తొలగింపు ముమ్మరం

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**
**హైడ్రాలిక్ ఎక్స్కవేటర్‌తో తొలగింపు పనులు**
**వంతెనల వద్ద పేరుకుపోకుండా చర్యలు**
**వినాయక ఘాట్, జోహరాపురం వద్ద**
**కమిషనర్ పరిశీలన**



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు నగర పరిధిలోని కేసీ కెనాల్‌లో నీటి ప్రవాహంతో గుర్రపు డెక్క కొట్టుకుపోకుండా ఒకేచోట పేరుకుపోతున్న ప్రాంతాల్లో వాటిని తొలగించేందుకు చర్యలను ముమ్మరంగా చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. సోమవారం ఆయన వినాయక ఘాట్, జోహరాపురం వంతెన ప్రాంతాల్లో జరుగుతున్న గుర్రపు డెక్క తొలగింపు పనులను పరిశీలించారు. వంతెనల పిల్లర్ల వద్ద గుర్రపు డెక్క పెద్దమొత్తంలో పేరుకుపోకుండా హైడ్రాలిక్ ఎక్స్కవేటర్ సహాయంతో తొలగిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, డిఈఈ పవన్ కుమార్ రెడ్డి, వెహికల్ ఇంచార్జ్ కురుబ మధుబాబు, సానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, ఇంస్పెక్టర్ ఫరూక్, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుడికి రక్తదానం

**ద్రోణాచలం సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**



**డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ 28:** కర్నూలులోని విశ్వభారతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీనివాసులు అనే క్యాన్సర్ బాధితుడికి అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరమైంది. దీంతో బాధితుడి బంధువులు ద్రోణాచలం సేవా సమితిని సంప్రదించగా, సమితి సభ్యులు స్పందించారు. సేవా సైనికుడు జుబేర్ ఖాన్ తన పనులను పక్కనపెట్టి ఆసుపత్రికి చేరుకుని ఏ పాజిటివ్ రక్తాన్ని దానం చేశారు. అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేసిన జుబేర్ ఖాన్‌కు, సహకరించిన ద్రోణాచలం సేవా సమితి సభ్యులకు బాధితుడి బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

## పల్లె పండుగ3.0ను విజయవంతం చేయాలి

**జనసమీకరణ ఏర్పాట్లపై బద్వేల్‌లో టీడీపీ ముఖ్య నాయకులతో సుబ్బారెడ్డి సమావేశం**



**డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ 28** కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 29న ఉదయగిరి నియోజకవర్గంలో నిర్వహించనున్న పల్లె పండుగ3.0 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బద్వేల్ నియోజకవర్గంలో జనసమీకరణ ఏర్పాట్లను ముమ్మరం చేశారు. బద్వేల్ నియోజకవర్గ జనసమీకరణ పరిశీలకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి సోమవారం బద్వేల్‌లో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మండలాల ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా పల్లె పండుగ3.0 కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివెళ్లేలా చేపట్టాల్సిన ఏర్పాట్లపై నాయకులతో చర్చించారు. ప్రతి పంచాయతీకి కేటాయించిన బస్సుల ద్వారా ప్రజలను సురక్షితంగా కార్యక్రమానికి తరలించాలని సూచించారు. ప్రయాణ సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని తెలిపారు.అలాగే కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు భోజనం, తాగునీరు తదితర మౌలిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని మండలాల ముఖ్య నాయకులకు సూచించారు. ప్రజల రాకపోకలు, బస్సుల నిర్వహణ, భోజన సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి సమన్వయంతో పనిచేయాలని కోరారు. పల్లె పండుగ3.0 కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సుబ్బారెడ్డి సూచించారు.

## రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘ సోదర,సోదరీమణులందరికీ శుభాకాంక్షలు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ**



**కర్నూలు సిటీ నందిపత్రిక** దశాబ్ద కాలంగా దిశా నిర్దేశం చేయలేని రాష్ట్ర సంఘాలని ఏకీకృత సంఘంగా ఏర్పాటు చేయుటకు నిన్నటి సమావేశం విజయం సాధించిన విషయం అందరికీ తెలిసిందేఏకీకృత సంఘం, మరియు రాష్ట్రానికి కొత్త నెంబర్ తీసుకురావటంలో కీలక భూమిక పోషించిన, సమావేశం మొత్తం ఏకగ్రీవంగా ఆమోదించిన వేళ, గౌరవ అధ్యక్షులు బ్రహ్మశ్రీ జవ్వాది కూర్మచారి కి, ఆహ్వాన సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ ధనాలకోట వాసు కి, కార్యదర్శి ధనుంజయ ఆచారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానురాబోయే కాలంలో అనుభవం ఉన్న ఎలక్షన్ అధికారిని కూడా నియమించి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎలక్షన్లు నడిపించి రాష్ట్ర చరిత్రలో సుస్థిరమైన స్థానం సంపాదించుకోవాలని కోరుకుంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ గా నేను మరియు మా కార్పొరేషన్ డైరెక్టర్స్ అందరి సహకారం మీకు ఉంటుందని తెలియజేస్తున్నాను - నూతనంగా ఏర్పాటు చేయబోయే బైలాస్ ప్రకారం మహిళలకు కూడా సంఘంలో అవకాశం కల్పించాలని కోరుచున్నాను,విడిగా మహిళా సంఘం ఏర్పాటు చేయటంలో కాకుండా మెయిన్ సంఘంలో కూడా ఉండాలని నా ఉద్దేశం 33% మహిళా రిజర్వేషన్ ని మీరు గౌరవించాలి.

## భగత్‌సింగ్, గుర్రం జాషువా జయంతి వేడుకలు

**ఖాజీపేటలో షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు**



**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 28** ఖాజీపేట, సెప్టెంబర్ 28: వైఎస్సార్ కడప జిల్లా ఖాజీపేట బస్టాండ్ కూడలిలో సూక్ష్మ నిర్మాణాల కళాకారుడు, కవి షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, గుర్రం జాషువా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ 119వ జయంతి, ప్రముఖ తెలుగు కవి గుర్రం జాషువా 131వ జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భగత్‌సింగ్ స్వాతంత్ర్య పోరాటంలో చేసిన సేవలను, గుర్రం జాషువా తన రచనల ద్వారా సామాజిక సమానత్వం కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గాధం శెట్టి వెంకటసుబ్బయ్య, దరిశ సురేష్, కారం శెట్టి సుబ్బారావు, అయ్యవారయ్య పాల్గొన్నారు.

## విద్యార్థుల వలసలను నివారించి, మూతపడిన హాస్టళ్లను పున:ప్రారంభించాలి: ఏఐఎస్ఎఫ్



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు జిల్లాలో వర్షాభావ (ఎల్ నినో) పరిస్థితుల కారణంగా ఉపాధి లేక గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థుల వలసలు తీవ్రమవుతున్నాయని, వీటిని నివారించేందుకు జిల్లా యంత్రాంగం తక్షణమే చర్యలు చేపట్టడంతో పాటు మూతపడిన హాస్టళ్లను పున: ప్రారంభించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.ఈరేష్, జిల్లా కార్యదర్శి బి. రంగస్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సునయన అరిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఎస్.ఈరేష్, బి.రంగస్వామి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా తీవ్ర వర్షాభావ ఎలినో పరిస్థితుల వల్ల ఉపాధి కరువై గ్రామీణ ప్రాంతాల ప్రజలు తమ పిల్లలతో సహా బెంగళూరు, ముంబై, తెలంగాణ రాష్ట్రాలతో పాటు గుంటూరు తదితర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని తెలిపారు. కావున దీనివల్ల వందలాది మంది విద్యార్థులు తమ చదువుకు దూరమై ఉజ్వల భవిష్యత్తును నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల వలసలను నివారించేందుకు విద్యాశాఖ అధికారులతో తక్షణమే ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని డిమాండ్ చేశారు. కోసిగి మండలంలో మూసివేసిన 'ఇంటిగ్రేటెడ్ హాస్టల్'ను, అలాగే కోడుమూరు మండలంలోని 'బీసీ బాలుర హాస్టల్' ను వెంటనే పునరుద్ధరించి విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా వలసల ప్రభావం ఎక్కువగా ఉన్న మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగి, పెద్దకడుబూరు, కౌతాళం; ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరి, చిప్పగిరి, దేవనకొండ, హొళగుంద, ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని నందవరం మండలాలపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వలసల నివారణకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆటంకం కలగకుండా జిల్లా జాయింట్ కలెక్టర్ స్పందింస్తూ తగు చర్యలకు జిల్లా డి ఈ ఓ కి ఎం ఈ ఓ లకు ఆదేశాలు ఇచ్చి, విద్యార్థుల వలసలను నీరించడానికి అధికారులకు జారీ చేస్తామని వారు అన్నారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు ఎస్.అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరికొయ్యలను ముద్దాడిన సర్దార్ భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శం.

**భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో విశాఖ ఉక్కును కాపాడు కుందాం.**
**మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత పోరాటాలకు సిద్ధం కావాలి.**
**షాహిద్ భగత్ సింగ్ 119వ జయంతి.**
**ఎఐ ఎస్ఎఫ్ - ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి.**




**బేతంచెర్ల సెప్టెంబర్ 28 ( నంది పత్రిక ).** బేతంచర్ల పట్టణంలోని సిపిఐ కార్యాలయం నందు ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్.యన్నా అధ్యక్షతన,సర్దార్ భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్నా మండల సహాయ కార్యదర్శి డి.దస్తగిరి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటిష్ ముష్కరుల పాలన నుండి-దేశ ప్రజలు విముక్తి పొందడం కోసం- నా ప్రాణాన్ని త్యాగం చేయడానికి నేను ఎప్పుడూ సిద్ధంగానే వుంటాను-నా ఒక్కడి మరణం కన్నా కోట్లాది ప్రజల శ్రేయస్సే నాకు ముఖ్యం-చీకటి రాజ్యంలో-రాక్షసుల కబంధ హస్తాలలో చిక్కుకొని, విల విల లాడుతున్న భారతీయులకు, యువత ఐక్యత,చైతన్యం,త్యాగమే,ఒక సూర్యుడి లాంటి వెలుగును ఇవ్వగలదని, తెల్ల దొరలను ఈ దేశం నుండి తరిమికొట్టడమే మన లక్ష్యం కావాలి-మన కన్నా-మన కుటుంబం కన్నా-ఈ దేశ స్వాతంత్రం కోసమే మనం కలలు కందాం.ఆ కల నిజం అవ్వడం కోసం,నిరంతరం మనం సైనికులుగా పనిచేయాలి.ఈ దేశానికి కావాల్సిన స్వాతంత్ర్యం ముందు నా ప్రాణం గొప్పది కాదు,ఈ దేశం కోసం చావడానికైనా! చంపడాని కైనా !.నేను ముందు వరుసలో ఉంటాను.నన్ను క్షమించమని నేను ఎవర్నీ ప్రాధేయ పడను.నేను ఎవరికీ బానిసను కాదు.శత్రువుకు నేనెప్పుడూ శత్రువుగానే వుంటాను.ఈ దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారి చేతిలో ఎన్ని సార్లు మరణించడానికైనా నేను సిద్ధమే!.ఉరి కంభాన్ని ముద్దాడుతాను.చావును ఎగతాళి చేస్తాను.నా మరణం వృథా కాదు.నేను మరణించినా నా ఆశయం మరణించదు. దాన్ని ఎవరూ చంపలేరు.నేను ఇచ్చే ఈ నినాదం దేశంలోని కోట్లాది యువత మెదళ్ళల్లో నిలిచిపోతుంది.అది వారి తిరుగుబాటుకు కారణమై, దేశంలో స్వేచ్ఛా పరిమళాలను వెదజల్లుతుంది. అందుకే నేను ఈ లోకాన్ని విడిచి వెళుతున్నా. బ్రిటీష్ వారి చేతిలో మరణించడానికి మళ్ళీ నేను భగత్ సింగ్ గానే పుట్టాలి.ఈ దేశం కోసం పోరాడుతూనే వుండాలి... "ఇంక్విలాబ్ జిందాబాద్" అని సర్దార్ భగత్ సింగ్ చెప్పిన మాటలు యువత గుర్తుకు తెచ్చుకుని పోరాటాల వైపు యువత చైతన్యం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ ఎఐవైఎఫ్ మండల నాయకులు మధు, ప్రదీప్,ఖదీర్,ఎల్లకృష్ణ, గౌరీ ఉదయ్, రమేష్ రెడ్డి, భాస్కర్,దేవరాజు,కార్తీక్, షేక్షావలి, శివ,రవి,బాలు, గోపి,బుజ్జి, చంద్రశేఖర్, మంజునాథ్,విజయ్,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ నగర్ బస్టాప్ వద్ద ముమ్మరంగా 'స్వచ్ఛ' పనులు..

**స్పందించిన ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి,**

## రంగంలోకి మున్సిపల్ అధికారులు!




**కడప కార్పొరేషన్:**కడప నగరపాలక సంస్థ పరిధిలోని అశోక్ నగర్ బస్సు స్టాప్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు అధికారులు ముమ్మరంగా స్వచ్ఛ కార్యక్రమాన్ని చేపట్టారు. గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో స్థానికులు వేస్తున్న వ్యర్థాలు, చెత్తాచెదారం పేరుకుపోవడంతో తీవ్ర దుర్గంధం వ్యాపించింది. దీంతో బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు, స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యపై స్థానికుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు టీడీపి నగర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనం శిలాస్ క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. అనంతరం సమస్య తీవ్రతను కడప ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి .. బస్టాప్ పరిసరాల్లో ఉన్న వ్యర్థాలను తక్షణమే తొలగించి, శుభ్రపరచడంతో పాటు బస్టాప్ చుట్టూ గ్రీనరీ (మొక్కలు) పెంచి ప్రయాణికులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కడప నగరపాలక సంస్థ అధికారులు త్వరితగతిన స్పందించి పారిశుధ్య పనులను ప్రారంభించారు. కడప నగరపాలక సంస్థ శానిటరీ ఇన్స్ పెక్టర్ నరేష్ (ఈస్ట్ జోన్) 5/1 సచివాలయ శానిటరీ సెక్రటరీ మల్లారెడ్డి ప్రత్యక్ష ఆధ్వర్యంలో సిబ్బంది అక్కడ పేరుకుపోయిన వేస్టేజ్ మరియు చెత్తాచెదారాన్ని యుద్ధప్రాతిపదికన తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులు మరియు స్థానిక నాయకులు మాట్లాడుతూ: "నగరంలో ఎక్కడైనా బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేసి పరిసరాలను అపరిశుభ్రం చేస్తే చర్యలు తీసుకుంటాం. అశోక్ నగర్ బస్టాప్ ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రం చేసి, త్వరలోనే చుట్టూ మొక్కలు నాటి సుందరంగా తీర్చిదిద్దుతాం. ప్రయాణికులు, స్థానికులు కూడా పరిసరాల పరిశుభ్రతపై సహకరించాలి" అని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది మరియు స్థానిక సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బి . కోడూరు మండలం అంగన్‌వాడీ టీచర్లకు ఘన సన్మానం

**బి.కోడూరు, సెప్టెంబర్ 28 (నంది పత్రిక):**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బి . కోడూరు అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ శ్రీదేవి, సూపర్వైజర్ సుగుణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవిచంద్ర ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లను ఘనంగా సన్మానించారు.చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ఎదుగుదలతో పాటు విద్యాభివృద్ధికి అంగన్‌వాడీ టీచర్లు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందించడం, చిన్నారుల ఎదుగుదలను పర్యవేక్షించడం, విద్యకు పునాది వేయడం వంటి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు, కడప జిల్లా ఉపాధ్యక్షులు తిప్పలూరు రామసుబ్బారెడ్డి, బి ఎల్ ఎ -1 మరియు బి కోడూరు మండలం ఇంచార్జ్ బిజివేముల భాస్కర్ రెడ్డి, బి కోడూరు మండల అధ్యక్షుడు పోలుబోయిన రవిచంద్ర, కడప జిల్లా ఓబీసీ కార్యదర్శి మున్నెల్లి చిన్నగురయ్య, బద్వేల్ రూరల్ మండల అధ్యక్షుడు వెంకట సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, కడప జిల్లా కిసాన్ మోర్చా ఉప అధ్యక్షులు గాజులపల్లి శివా రెడ్డి, మౌనిక, కేశవరెడ్డి, మంజుల రామకృష్ణ,దొమ్మర శ్రీను, వంకదారి జయరామ్ , నుస్సుం గురప్ప,తదితరులు పాల్గొన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది సేవలను గుర్తించి సన్మానించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## 13వ రోజుకు చేరుకున్న సమ్మె

**గ్రామ రెవెన్యూ సహాయకుల అర్ధనగ్న ప్రదర్శన**

**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 28:** గ్రామ రెవెన్యూ నాయకులు అర్ధనగ్న ప్రదర్శనతో సోమవారం బండి ఆత్మకూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద సమ్మెకు పూనుకున్నారు. గ్రామ రెవెన్యూ సహాయకులు చేస్తున్న నిరవధిక సమ్మె కార్యక్రమం 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ సహాయకుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ పెద్దన్న నంద్యాల జిల్లా అధ్యక్షుడు నారాయణ అధ్యక్షుడు శేషు మాట్లాడుతూ తమ సమస్యలను గురించి అధికారుల దృష్టికి ఎన్ని మాటలు తీసుకు వెళ్లినప్పటికీ పరిష్కారం కాకపోవడంతో సమ్మెకు దిగాల్సి వచ్చిందని పేర్కొన్నారు. తక్కువ వేతనాలతో తమ కుటుంబాలను పోషించుకోవడం భారంగా మారిందని, పని మాత్రం పెరుగుతూ ఉందని కానీ జీతం మాత్రం పెరగడం లేదని నిరసన వ్యక్తం చేశారు. తమ ప్రధాన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వ మొండి వైఖరిని అవలంబిస్తే తమ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు హెచ్చరించారు.



## పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురణ



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నగర పరిధిలో ప్రతిపాదించిన 486 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన తుది జాబితాను అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సోమవారం ప్రచురించారు. స్థానిక వెంకటరమణ కాలనీలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో తుది పోలింగ్ కేంద్రాల జాబితాను అధికారికంగా ప్రదర్శించారు.ప్రచురించిన తుది జాబితాను నగర పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల నోటీసు బోర్డుల్లో ప్రదర్శించనున్నట్లు కమిషనర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించి అవసరమైన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ శబ్నం శాస్త్రీ, ఏసీపీ నాగరాజు, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## రైలు బోగీలో మూత్రవిసర్జన.. ప్రయాణికుడికి దేహశుద్ధి

రద్దీగా ఉన్న రైలు బోగిలో ఓ వ్యక్తి బహిరంగంగా మూత్ర విసర్జన చేయడం, ఆగ్రహించిన తోటి ప్రయాణికులు అతడికి దేహశుద్ధి చేసి, ఆ ప్రదేశాన్ని శుభ్రం చేయించిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ దృశ్యాలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో రైల్వే శాఖ స్పందించింది. వివరాల్లోకి వెళితే, ప్రయాణికులతో కిక్కిరిసి ఉన్న ఓ రైలు జనరల్ కోచ్‌లో ఓ వ్యక్తి టాయిలెట్‌కు వెళ్లకుండా బోగిలోనే మూత్ర విసర్జన చేశాడు.

# ప్రముఖ వ్యాపారవేత్త గోళ్ళ రాజేష్ కు జన సేన నేతలు పార్టీలోకి ఆహ్వానిస్తున్నారా.?







**రాజేష్ స్టైల్ మార్చింది ఇందుకేనా.**
**రాజేష్ జన సేన లో చేరితే బలిజ,ఆర్యవైశ్య సామాజిక వర్గాలు బలపడేనా.**
**మున్సిపల్ ఎన్నికల ముందు రాజకీయాల్లో పెను సంచలనం జరగబోతందాదా.**
**నంద్యాలలో జనసేన బలోపేతానికి అధిష్టానం కసరత్తు చేస్తుందా.**
**కూటమి,వైసిపి నాయకులకు అంతుపట్టని రాజేష్ వ్యూహాలు.**

నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 28 ( నంది పత్రిక ) మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తుండటంతో నంద్యాల రాజకీయాలు రోజుకో మలుపులు తిరుగుతున్నాయి.పార్టీల్లో ఉన్నవారు అప్పుడే కప్పగంతులు వేస్తున్నారు.వైసిపి లో ఉన్నవారు అన్ని నియోజకవర్గాల్లో అధికార పార్టీ వైపు చేరుతున్నారు.రాష్ట్రంలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కార్పొరేషన్,మున్సిపాలిటీలో జండా ఎగురవేయాలని కూటమి,వైసిపి శతవిధాలుగా ప్రయత్నాలు మొదలు పెట్టింది.రిజర్వేషన్లు,నోటిఫికేషన్ వెలువడకముందే ఆశావహులు పార్టీల్లో సీటు కోసం బడా నేతల టచ్ లో ఉన్నారు.ఎన్నికల్లో చైర్మెన్ ను డైరెక్ట్ గా ఎన్నికలు ఉండడంతో కోట్లాది రూపాయలు ఖర్చు అవుతున్నా లెక్కచేయకుండా రిజర్వేషన్లు ఖరారు అయితే బరిలో దిగడానికి ప్రధాన పార్టీలు,స్వతంత్ర అభ్యర్థులు ఆశిస్తున్నారు.నంద్యాలలో టీడీపీ ,వైసిపి లో చైర్మెన్ అభ్యర్థి ప్రధాన అభ్యర్థులు ఎవరు బయట పడకపోవడం విశేషం.తాజాగా నంద్యాల బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు సతీమణి మాధవీలత చైర్మెన్ రేసులో ఉన్నట్టు ప్రకటించిన విషయం విదితమే.రాజకీయాల్లో హీట్ నడుస్తున్న సమయంలో నంద్యాల జనసేన పార్టీలో నాలుగు గ్రూపుల్లో సమన్వయం కొరవడటం,పార్టీ కార్యక్రమాల్లో ఎవరికి వారే యమునా తీరు అన్న చందంగా మారడంతో జనసేన రాష్ట్ర నాయకులు ఆలోచనలో పడ్డారు.నంద్యాలలో గతంలో జన సేన పార్టీలో మూడు వర్గాలు ఉండగా నాల్గవ వర్గం ప్రముఖ వ్యాపారవేత్త భవనాశి వాసు చేరికతో బలపడుతుందని ఆశించిన అధిష్టానానికి నిరాశే మిగిలింది.నాలుగు గ్రూపులు జన సేన కు ఉన్నా సభ్యత్వాలు చేయడం,జన సేన కార్యక్రమాలు చేయడంలో స్థానిక నేతలు పెద్దగా ఆసక్తిగా చూపడం లేదన్న ఆలోచన పడ్డారు.ఈ నేపథ్యంలోనే తాజాగా నంద్యాల పట్టణం రహదారులు,భవనాల శాఖ అతిథి గృహంలో కూటమి నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు.మున్సిపల్ ఎన్నికల్లో జన సేన పార్టీకి 40 శాతం సీట్లు ప్రతిపాదన అంశం వచ్చినట్టు సమాచారం.మరోవైపు నంద్యాల జన సేన కు కొత్త నాయకుడిని ఏర్పాటు చేయాలనే ఆలోచన వచ్చినట్టుకూడా సమాచారం.రెండు సామాజిక వర్గాలను ప్రస్తుత నాయకులు విస్మరిస్తున్న విషయాన్ని సైతం గుర్తించినట్టు తెలుస్తోంది.ఆ రెండు సామాజిక వర్గాల్లో రాజకీయాల్లో ఆసక్తి డబ్బు ఖర్చు చేసేవారిని ఎవరినైనా నియమించాలనే ఆలోచన వచ్చినట్టు తెలుస్తోంది.ఈ నేపథ్యంలోనే గత ఏడాదిగా పుట్టిన గడ్డకు సేవ చేయాలనే తలంపుతో ప్రముఖ వ్యాపారవేత్త చిన్న వయసు ఉన్న పెద్ద మనసుతో కోట్లాది రూపాయలు ఉచితంగా ఇస్తూ తనదైన శైలిలో సేవా కార్యక్రమాలు చేస్తూ రాజకీయ రంగ ప్రవేశం చేసి గోళ్ళ రాజేంద్ర ప్రసాద్ కొత్త పార్టీ పెడుతున్నట్టు ప్రకటించిన విషయం విదితమే.మున్సిపల్ ఎన్నికలు వస్తున్నాయి అనే ముందు నా ఆధ్వర్యంలో చైర్మెన్,18 మంది కౌన్సిలర్ అభ్యర్థులు బరిలో ఉంటారని ముందుగానే సమాచారం అందించారు.అభ్యర్థులకు అన్ని విధాలుగా ఆర్థికంగా సహకరిస్తానని ప్రకటించడంతో అధికార,ప్రతి పక్ష పార్టీల్లో ఉన్న కొందరు గుట్టుగా కలిసి తమకు సేతు రాని పక్షంలో మాకు అవకాశం కల్పించాలని మేము కలిసిన విషయం బయట పెట్టొద్దని గోళ్ళ రాజేష్ తో సంప్రదింపులు జరిపినట్టు తెలుస్తోంది.ప్రధానంగా గోళ్ళ రాజేష్ గత 2024 ఎన్నికల ముందు నంద్యాలలో రంగప్రవేశం చేశారు.సేవాకార్యక్రమాలు,రాజకీయాల్లో ప్రవేశించాలని అప్పట్లో వైసిపి లో చేరేశానాయంలో కొన్ని రాజకీయ పరిణామాలు చోటు చేసుకోవడం చిన్న చూపు చూడడంతో రాజేష్ గట్టి నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది.ఎన్నికలు ముగిసిన తర్వాత ఆయన మదిలో ఆర్యవైశ్యులు అంటే రాజకీయ నాయకులకు ఇంత అలుసా నేను ఎంతో చూపెడతానని అనుకొని కొన్ని రోజులు నంద్యాల కు దూరంగా ఉన్నారు.సరిగ్గా ఏడాది క్రితం నంద్యాలకు చేరుకున్న గోళ్ళ రాజేష్ అందరికీ షాక్ కొడుతూ సేవాకార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.సేవా కార్యక్రమాలకు,రాజకీయ కార్యక్రమాలకు ఎస్పీవై రెడ్డి,శిల్పా మోహన్ రెడ్డి సక్సెస్ లను బేరీజు వేసుకున్నారు.దాన కర్ణుడు ఎస్పీవై రెడ్డి పేద ప్రజలు ఆకలితో ఉండకూడదని ఒక్క రూపాయికే రొట్టె పప్పు అందించి పేదల కడుపులు నింపి మహానుభావుడయ్యారు. ఆకలీ అన్న ప్రతి ఒక్కరికి కడుపునిండా ఉచితంగా భోజనం పెట్టారు.ఇక శిల్పా మోహన్ రెడ్డి సైతం నంద్యాలకు వచ్చి వడ్డీ లేని రుణాలు,మహిళా బ్యాంక్,శిల్పా సహకార లాంటి సేవా కార్యక్రమాలు చేయడంతో అటు ఎస్పీవై రెడ్డి ఎంపీగా,శిల్పా మోహన్ రెడ్డి ఎమ్మెల్యే గా నంద్యాల ప్రజలు ఆదరించారు.శిల్పా మోహన్ రెడ్డి రెండవసారి గెలిచి హౌసింగ్ మినిస్టర్ గా చేశారు.ఎస్పీవై రెడ్డి సైతం రెండు సార్లు ఎంపీగా గెలిచారు.సేవతోనే రాజకీయాల్లో ఎదగవచ్చని గోళ్ళ రాజేష్ నంద్యాలలో మొదట కౌలు రైతులు,నిరుద్యోగ భృతి,ఆరోగ్యాని ఇబ్బంది పడే వారికి మందులకు సహాయం,ప్రభుత్వాలు,రాజకీయ నాయకులు చేయలేని సాహసం పాత్రికేయులకు సైతం ఆర్థిక చేయూత,దేవాలయాల అభివృద్ధికి,చివరి మజిలి వైకుంఠ రథం కోసం 10 లక్షలు విరాళం,పేద ప్రజలు కడుపు నిండా తినడానికి ఒక్క రూపాయికే రొట్టె పప్పు,కలర్ రైస్ తో పాటు నంద్యాల,గోస్పాడు మండలాల ప్రజల కోసం రెండు మొబైల్ వాహనాలు నిరంతరం ఉదయం,మధ్యాహ్నం,రాత్రి ఒక్కరూపాయి పేదల ఆకలి తెరుస్తున్నారు.ఇటీవల మార్కెట్ యార్డ్ లో ఉన్న శిల్పా సహకార మూసివేసిన విషయం తెలిసిందే.శిల్పా సహకార్ మూసివేయడంతో ప్రజలు అధిక ధరలకు నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయకుండా ఉండేందుకు అక్కడ దుకాణాలు దక్కించుకొని ప్రతి ఒక్కరికి కొనుగోలులో 15 శాతం రాయితీ ప్రకటించారు.వినాయక చవితి సందర్భంగా 3 వేల ఉచిత మట్టి విగ్రహాలు సైతం పంపిణీ చేశారు.భవిష్యత్తులో రాజకీయాల్లో ప్రజలు ఆదరించిన,ఆదరించకపోయినా సేవా కార్యక్రమాలు ఇంకా పెంచుతారు కానీ తగ్గేది లేదని చెప్పుకొస్తున్నారు.ఈ నేపథ్యంలోనే నంద్యాల లో రాజకీయాలు అర్థం కానీ పరిస్థితి నెలకొంది.రెండు పార్టీల్లో అభ్యర్థులు ఎవరన్నది ప్రశ్నార్థకంగా మారింది.వైసిపి లో సమస్య లేదు కానీ వచ్చిన చిక్కు అంతా కూటమిలోని సమస్య ఉత్పన్నం అవుతుంది.గత ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయానికి కృషిచేసిన నేతలను దూరం పెట్టడం తో టీడీపీ లో లుకలుకలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఇటీవల చోటి చేసుకున్న పరిణామాలు లో రిజర్వేషన్లు కీలకంగా మారనున్నాయి.టీడీపీ,జన సేన కంటే 100 అడుగులు ముందుకు వేసి బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఆయన సతీమణి మాధవీలతకు చైర్మెన్ రేసులో ఉందని అధిష్టానం దృష్టికి తీసుకొచ్చినా విషయం విదితమే.ఇక జన సేన లో నాయకత్వ లోపం గోళ్ళ రాజేష్ కు వరిస్తుందని ఊహాగానాలు వెలువడ్డాయి.ప్రధానంగా గోళ్ళ రాజేష్ కు తెలంగాణా,కర్ణాటక రాష్ట్రాల్లో ఉన్న రాజకీయ అతిరదుల పరిచయాలు ఉండడం,కోట్లాది రూపాయలు ఇప్పటికే ఖర్చు చేస్తుండడం ఆయనకు కలిసి వచ్చినట్టు తెలుస్తోంది.జన సేన పార్టీలో గోళ్ళ రాజేష్ కు జన సేన పార్టీ పెద్దలు గ్రీన్ సిగ్నల్ ఇస్తే బలిజ సామాజిక వర్గం,ఆర్యవైశ్య సామాజిక వర్గం బలపడితే ఎన్నికల్లో అభ్యర్థుల విజయం సునాయాసం అవుతుందని పార్టీ పెద్దలు భావిస్తున్నట్టు సమాచారం.మరో వైపు చైర్మెన్ అభ్యర్థిగా టీడీపీ అభ్యర్థి నిలబడితే 26 సీట్లు టీడీపీ కి 12 బీజేపీ,12 జన సేన కు కేటాయించాలనే డిమాండ్ ఉన్నట్టు తెలుస్తోంది.రిజర్వేషన్ ప్రక్రియలో బీజేపీ అభ్యర్థికి అవకాశం వస్తే సీట్ల సర్దుబాటు మారవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.రిజర్వేషన్ లు ఖరారు కాకముందే నంద్యాల జన సేన బలోపేతం కావడానిక రెండు సామాజిక వర్గాల్లో ఎందరో బడా వ్యాపారస్తులు,నేతలు ఉన్న ముందుకు రాకపోవడంతో అధిష్టానం లోని కొందరు పెద్దలు గోళ్ళ రాజేష్ ను పార్టీలో చేర్చుకుంటే రెండు సామాజిక వర్గాలు బలోపేతం అవుతాయనే ఆలోచన చేసినట్టు తెలుస్తోంది.గోళ్ళ రాజేష్ ను జన సేన పార్టీ ఆహ్వానించింది లేదో అన్నది వారు చెపితే కానీ అర్థం కానీ పరిస్థితి.ఒకరి మాత్రం వాస్తవం రెండు సామాజిక వర్గాలను పట్టించుకొని రెండు పార్టీలకు గోళ్ళ రాజేష్ పెద్ద గుదిబండగా మారవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఎన్నికలు సమీపిస్తున్నాయని ఇటీవల శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటు చేసి బలిజ సాంగ్యుల్లో ఆశలు చిగురింపుచేశారని భావిస్తున్నారు.ఓట్లలో మైనార్టీ,బలిజ సామాజిక వర్గాల తర్వాత ఆర్యవైశ్యులు మూడవ స్థానంలో ఉన్న ఆర్యవైశ్యులకు తగిన గుర్తింపు లేకపోవడం ఇటీవల ఆర్యవైశ్యుల స్థలాల కబ్జాలు అధికం కావడంతో కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతున్నారు.ఆర్యవైశ్యులకు అన్యాయం జరుగుతున్న ఒక్క నాయకుడు పట్టించుకోక పోవడంతో రాజకీయాల్లో కి ధైర్యంగా ముందుకు వచ్చిన గోళ్ళ రాజేష్ కు ఆర్యవైశ్యుల సహకారం ఇస్తారని ఆశిద్దాం.












# పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

## తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

కర్నూలు సిటీ నంది పత్రిక తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ఐటీడీపీ సభ్యులకు సూచించారు. కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ ఐటీడీపీ అధ్యక్షులు గట్టు తిలక్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగమైన ఐటీడీపీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్లమెంట్ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ హాజరై ఐటీడీపీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కృష్ణమ్మ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని తెలుగుదేశంజనసేనబీజేపీ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా వివరించాలని సూచించారు.ప్రతిపక్షాల నుంచి వచ్చే ఆరోపణలు, తప్పుడు సమాచారాన్ని వాస్తవాలతో ప్రజలకు వివరించే బాధ్యత ఐటీడీపీ సభ్యులపై ఉందన్నారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. త్వరలో పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల స్థాయిలో ఐటీడీపీ నూతన కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామం నుంచి ఇద్దరు సభ్యులతో గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేసి, సోషల్ మీడియా ద్వారా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. మంత్రులు, శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జిల సహకారంతో ఐటీడీపీ కమిటీల ఏర్పాటును పూర్తి చేసి, రానున్న రోజుల్లో సోషల్ మీడియా వేదికగా పార్టీని మరింత బలోపేతం చేయాలని కృష్ణమ్మ తెలిపారు.ఈ సమావేశంలో ఐటీడీపీ నాయకులు హెచ్. నాగరాజు, బి. కృష్ణ నాయుడు, కే. వీరేష్, వీరేష్ బాబు, బి. విజయ్, ఎం. చిదానంద, వి. కిరణ్ కుమార్, మున్వర్, సయ్యద్ భాష తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛతతోనే ఆరోగ్యకర సమాజం

## గోసానిపల్లె హైస్కూల్‌లో 'స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్'పై అవగాహన



డోన్ : నందిపత్రిక సెప్టెంబర్ 28 డోన్ మండలం గోసానిపల్లె గ్రామ హైస్కూల్‌లో 'స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్'పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో, హెచ్‌ఎం ఎస్. ఉమాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షుడు ఏఈ నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, మొక్కలు నాటి సంరక్షించడం, నీటిని వృథా చేయకుండా జలసంక్షోభాన్ని నివారించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టి విషజ్వరాల నుంచి రక్షించుకోవచ్చని మహమ్మద్ రఫీ తెలిపారు. ప్రజలు, అధికారులు సమిష్టిగా కృషి చేస్తే స్వచ్ఛాంధ్ర సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్. షణ్ముగం, బి. జానకిరాముడు, రాజశేఖర్, నాగరాజు, వేణుగోపాల్, సంజీవరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ఎన్ హెచ్ హైవే మేనేజర్ రసూల్



పోరుమామిళ్ల, సెప్టెంబర్ 28( నంది పత్రిక ): హైవే 6 లైన్ రోడ్ దాదాపు 23 కిలోమీటర్ల మేర మల్లేపల్లి నుంచి చెన్నారెడ్డి పేట గ్రామం వరకు వచ్చిందని, హైవే నిర్మాణంలో నష్ట పోయిన రైతుల పొలాలకు సంబంధించి రావాల్సిన నష్ట పరిహారం ఇంకా 40 శాతం వరకు మిగిలివుందని, వెంటనే ఇప్పించాలని చెన్నారెడ్డి పేట రైతులు మురళీ మోహన్ రెడ్డి, సిద్దు గురివిరెడ్డి, అంబవరం గురివిరెడ్డి, ప్రతాప్ రెడ్డి కోరుతున్నారు. .రెవిన్యూతో కుమ్మక్కైన ఎన్ హెచ్ హైవే మేనేజర్ రసూల్ తో రైతులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని, సమస్య లేకపోయినా, సమస్య ఉన్నట్లు సృష్టించి రైతుల వద్ద నుంచి భారీగా డబ్బులు దండుకోవడమే కాకుండా చెన్నారెడ్డిపేట నుంచి మట్టి, గ్రావెల్ తో పాటు, చెన్నారెడ్డిపేట కొండనుంచి కూడా అక్రమంగా మట్టి తోలుతున్నాడనిని ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. ఎవరు డబ్బులు ఇస్తే వాళ్లకు పనులు ఇస్తున్నాడని, రైతులను ఇష్టం వచ్చినట్లు భూతులు మాట్లాడుతున్నాడని, ఈయన వేధింపులు తట్టుకోలేక ఒక రైతు ఆత్మహత్య ప్రయత్నం కూడా చేశారని మురళి మోహన్ రెడ్డి చెబుతున్నారు. ముడుపులు ముడితేనే ఫైళ్లు కదిలిస్తూ వున్నాడని చెబుతున్నారు. రసూల్ ను ప్రసన్నం చేసుకొని 2 నుంచి 3 శాతం కమీషన్ ఇస్తేనే సహకరిస్తున్నాడని రైతులు బాధను వ్యక్తం చేస్తున్నారు. లోకల్ సబ్ కాంట్రాక్టర్ల వద్ద నుంచి కూడా 2 నుంచి 3 శాతం వరకు కమీషన్ తీసుకుంటున్నాడని, డబ్బులిస్తేనే బిల్లులు చేయిస్తానని బెదిరింపులకు దిగుతున్నాడని సబ్ కాంట్రాక్టర్లు కూడా బాధను వెలిబుచ్చుతున్నారు. సంబంధిత అధికారులు, కంపెనీ పెద్దలు రసూల్ పై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. అతనే రైతులకు సమస్య సృష్టించి అతనే పరిష్కరిస్తున్నాడని ఇది మంచి పద్ధతి కాదని, దుర్మార్గమైన చర్య అని, ఇతని అక్రమాలు అరికట్టాలని కోరుతున్నారు. రసూల్ నుంచి తమ గ్రామ రైతులను కాపాడి, వాళ్లకు రావాల్సిన డబ్బులు వెంటనే పడేలాగ చూడాలని, రైతులను కష్టాలనుంచి గట్టెక్కించాలనిమురళిమోహన్‌రెడ్డికోరుతున్నారు.అలాగే చెన్నారెడ్డిపేటకే చెందిన సిద్దారెడ్డి మాట్లాడుతూ... హైవే కు ఇరువైపులా వున్న తన పొలాలు సర్వే నెంబర్ 216/7 లో 41 సెంట్లు, 23/6 లో 33 సెంట్లు,23/3 లో 9సెంట్లు, 11/14లో 35 సెంట్లు,16/15 లో 24 సెంట్లు పోతోందని, ఇంతవరకు నాకు ఒక్క రూపాయి కూడా పడలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రసూల్ ను అడగ్గా నా పర్సంటేజ్ నాకిస్తే చేయిస్తాను అంటున్నాడని చెబుతున్నారు. నాకు డబ్బులు పడకపోవడంతో పనులు జరగకుండా ఆపి వున్నాను అని చెబుతున్నారు. తన భూమి మొత్తం హైవే లో 1 ఎకరా 70 సెంట్లు పోయిందని చెబుతున్నారు. నాపొలాలు 4 నుంచి 5 కోట్ల విలువ చేస్తాయని నష్టపరిహారం పెంచమని అడిగితే మీది అవార్డు అయింది పెంచడం కుదరదు అంటున్నారని, తహసీల్దార్, ఆర్డీఓ ల చుట్టూ తిరిగి వేసారిపోయాను అని రైతు సిద్దయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .

# జెడ్పీటీసీ నిధులతో రహదారి అభివృద్ధి.. ఏళ్ల సమస్యకు పరిష్కారం



పోరుమామిళ్ల, సెప్టెంబర్ 28 (నంది పత్రిక): పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ పరిధిలోని ఒకటో సచివాలయం ప్రధాన రహదారిని ఈరోజు సందర్శించి పరిశీలించారు. పోస్ట్‌ఆఫీస్, కృష్ణశారద కాలేజీ, రామాయపల్లి వెళ్లే మార్గం కావడంతో ఈ రహదారిపై నిత్యం రద్దీగా ఉంటుంది. వర్షాకాలంలో రహదారి పరిస్థితి అధ్వానంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన అప్పటి వైసీపీ ప్రభుత్వ హయాంలో జెడ్పీటీసీ నిధుల నుంచి మాజీ జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్ రూ.15 లక్షలతో కృష్ణశారద కాలేజీ నుంచి ఒకటో సచివాలయం వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం రహదారిని సందర్శించడంతో పాటు పరిస్థితిని పరిశీలించారు. సిమెంట్ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు తగ్గి సౌకర్యం కలగనుంది.

# ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి. సిపిఐ. సిపియం

కర్నూల్ సిటీ నంది పత్రిక భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలతో ప్రజాస్వామ్యానికి ప్రమాదం వచ్చిందని పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి చెదలు పట్టిందని భావిస్తూ సిపిఎం సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో కోట్ల సర్కిల్ నందు ఆందోళన నిర్వహించారు జిపి వీరన్న అధ్యక్షతన జరిగిన ఈ ఆందోళనలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి బి రాజు సిపిఎం పార్టీ మండల నాయకులు గఫూర్ మియా హాజరై మాట్లాడారు వారు మాట్లాడుతూ ముగ్గురు ఎన్నికల కమిషనర్లలో మిగిలిన ఇద్దరూ చెప్పిన ఏ విషయాన్ని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వినలేదని ఏకపక్షంగా దేశంలో 13 కోట్ల ఓటర్లను తొలగించారని 14 సార్లు క్యాబినెట్ సెక్రటరీకి లేఖ రాసిన స్పందించలేదు ఇటువంటి వ్యక్తి ప్రజాస్వామ్య వ్యవస్థకు పనికిరాడు సీఈసీగా తొలగిస్తే తప్ప ప్రజాస్వామ్యం బతకదు గతంలో ఎన్నికలు జరిగినా పశ్చిమ బెంగాల్లో 17 లక్షల ఓట్లు తొలగించి ఎన్నికలు పూర్తయిన తర్వాత తిరిగి మరియు వాటిని కొనసాగించారని అక్కడి ప్రజలు చెప్తున్నారు ఇది అక్కడి ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపింది ఎన్నికలకు ముందు సర్ ప్రక్రియ మొదలుపెట్టి తమ వ్యతిరేక ఓట్లు ఎన్నికల కమిషన్ ద్వారా తొలగించుకొని ఫలితాలు తమకు అనుకూలంగా వచ్చేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్నది ప్రధాని మోడీ అమిత్ షా ఆదేశాల మేరకు జ్ఞానేశ్ కుమార్ భారత ఎన్నికల వ్యవస్థను పూర్తిగా దెబ్బతీశాడు ఆయన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలారా పనిచేస్తున్నాడని చెప్పవచ్చు మొదట ప్రధాన ఎన్నికల కమిషన్ ఎంపిక కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉండేవారు ఇప్పుడు బిజెపి ప్రభుత్వం వచ్చాక ఆయనను తొలగించి క్యాబినెట్ ర్యాంకు మంత్రిని పెట్టారు అనంతరం ఎన్నికల వ్యవస్థను నాశనం చేశారు ఓట్లు తగ్గించే విధంగా సాఫ్ట్ వేర్ తయారు చేసి ఎన్నికల కమిషన్ను తన గుప్పిట్లో పెట్టుకొని అధికారం చాలా ఇస్తుంది బిజెపి ప్రభుత్వం కావున దేశ ప్రజలు ఎన్నికల కమిషన్ కు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నారు వెంటనే జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి లేనిపక్షంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని వారన్నారు ఈ కార్యక్రమంలో కనికె లక్ష్మన్న. గంగాధర్. నక్క గిడ్డయ్య నాగరాజు. మధుబాబు. నాయుడు. మద్ది వెంకటస్వామి చిన్న రాముడు విశ్వనాథ్ చంద్ర. పాల్గొన్నారు.



# వందేమాతరం స్ఫూర్తితో భగత్ సింగ్ జయంతి రోజు ...





## నూనెపల్లె రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణ సాధనకై నూనెపల్లి సెంటర్లో నిరవధిక రిలే నిరాహార దీక్షలు

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 28 ( నంది పత్రిక )** వందేమాతరం స్ఫూర్తితో భగత్ సింగ్ జయంతి రోజు నూనెపల్లె రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణ సాధనకై నిరాహార దీక్షలు ప్రారంభించారు.ప్రారంభానికి ముందు భగత్ సింగ్ జయంతి కావడంతో భగత్ సింగ్ చిత్రపటానికి నూనెపల్లి అభివృద్ధి కమిటీ సభ్యులు కె.సి. బాలా గౌడ్ పూలమాలవేసి భగత్ సింగ్ స్ఫూర్తితో సమస్య పరిష్కారానికి పోరాడుదాం అన్నారు. నూనెపల్లి ప్రాంతంలో ఉన్న పశు పోషనే జీవనోపాధి ఉన్న వందలాదిమంది మహిళల తరఫున, మహిళలు నిరవధిక రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని ప్రారంభించారు. రిలే నిరాహార దీక్షలో నూనెపల్లె ప్రాంత ప్రజలు అయిన తోట పెద్ద మద్దిలేటి చెరుకు రామస్వామి , రిటైర్డ్ ఏఎస్ఐ వెంకటసుబ్బయ్య , మేడ విజయ భాస్కర్ రెడ్డి , పోలుదాసు నరసింహులు , బషీర్ అహమ్మద్ పాల్గొనడం జరిగినది. వీరికి నూనెపల్లె ప్రాంత ప్రజలు పూలమాలలు వేసి ఉద్యమానికి మద్దతు ప్రకటించడం జరిగినది.నూనెపల్లి సమస్యలపై కళాకారులు చిన్న బాల ఉసేని, సుధాకర్, వీర సేన వారి పాటలతో ఈ సమావేశానికి వచ్చిన వందలాది మంది ప్రజలు మాజీ కౌన్సిలర్లు గ్రామ సభ్యులు నినాదాలతో ఈ ప్రాంతమంతా మారుమ్రోగింది. నూనెపల్లి మున్సిపాలిటీ ఏర్పడి 128 సంవత్సరాలు అయ్యింది. గతంలో నూనెపల్లి ప్రాంతంలో అనేక పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ సంస్థలు ఉండి విశాలమైన వీధులతో కళకళలాడుతూ ఉండేది.. నూనెపల్లె ప్రాంతానికి పశుపోషణ, వ్యవసాయము మరియు వ్యాపారస్తులకు జీవనోపాధి ఉండేది. రైల్వే ట్రాక్ నూనెపల్లి మధ్యలో ఉండటం వలన మరియు రైల్వే ఓవర్ బ్రిడ్జి రావటం వలన పది కౌన్సిల్ వార్డులలో ఉన్నటువంటి 40,000 మంది మరియు 30 గ్రామాల నుండి వచ్చేటువంటి వేలాదిమంది ప్రజలు అనేక అష్ట కష్టాలతో ప్రమాదాలకు గురవుతూ రైల్వే ట్రాక్కు వేలాదిమంది దాటి వెళ్ళటం జరుగుతున్నది. పశు వులను, వ్యవసాయ పనిముట్లను గ్రామానికి సంబంధించిన పొలాలకు తీసుకువెళ్లడానికి ఓవర్ బ్రిడ్జి పై వెళుతున్నప్పుడు ప్రమాదాలు జరగటమే కాకుండా కొన్ని కిలోమీటర్లు అదనంగా ప్రయాణం చేయవలసి వస్తున్నది. ఈ విషయంలో రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం అవసరమని భావించి ఎనిమిది సంవత్సరాల క్రితం బ్రిడ్జి నిర్మాణానికి అనేక ప్రయత్నాలు చేయడం జరిగినది. ప్రజా ప్రతినిధులు మారడం తప్ప నూనెపల్లె ప్రాంత ప్రజల కోరిక నెరవేరలేదు. పలుమార్లు అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ప్రణాళికలు తయారు చేయడం మరి అవి వమ్ముకావటం జరుగుతూ వస్తున్నాయి. చివరికి ఈ పరిస్థితిని గమనించి వందల సంవత్సరాల చరిత్ర ఉన్న, ప్రజా ఉద్యమాలకు నెలవైన నూనెపల్లె ప్రాంతం కళాహీనమవుతున్నదని, గత వైభవాన్ని తీసుకురావడానికి పరిష్కల సమస్యల పరిష్కారానికి రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా నూనెపల్లె అభివృద్ధి కమిటీ ఒకటి ఏర్పడి స్థానిక పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి ని కలిసి నూనెపల్లె రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణ సమస్యను విన్నవించడం జరిగినది. రైల్వే డివిజనల్ మేనేజర్ కు ఈ సమస్యపై లేక పంపియున్నారు, డివిజనల్ మేనేజర్ రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి అవసరం ఉన్నందున రైల్వే డిపార్ట్మెంట్ వారి నిధులతోనే బ్రిడ్జిని నిర్మిస్తామని అయితే స్థల సేకరణ రాష్ట్ర ప్రభుత్వము సేకరించి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పంపించడం జరిగినది అన్నారు. ఈ విషయము మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తీసుకొని పోగ వారు కూడా స్పందించి రైల్వే, రెవెన్యూ,అర్ అండ్ బి మున్సిపాలిటీ వారితో జాయింట్ మీటింగ్ వేసి స్థల సేకరణకు నష్టపరిహార అంచనాను తయారు చేయవలయునని చెప్పి ఉన్నారు. ఏమైనా 10 మాసాలుగా నూనెపల్లి అభివృద్ధి కమిటీ అధికారుల దగ్గరికి ప్రజాప్రతినిధుల దగ్గరికి పలుమార్లు వెళ్లి విన్నవించుకున్న ఎలాంటి పురోగతి అగుపడలేదు. ఈ పరిస్థితులలో గత్యంతరం లేక నూనెపల్లి ప్రాంత ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఈ సమస్య పరిష్కారానికి నిరవధిక రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ప్రజా ఉద్యమానికి ప్రజా ప్రతినిధులు అధికారులు సమస్య పరిష్కారానికి స్పందించకపోతే భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు తీవ్రతం చేయవలసి వస్తుందని ఈ సందర్భంగా నూనెపల్లె అభివృద్ధి కమిటీ కన్వీనర్ శంకరయ్య, కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ మంచాల విజయభాస్కర్ రెడ్డి, సి.పి.ఎం జిల్లా నాయకులు నాగరాజు, ఆముదాల చంద్రమౌళి, బుసగాని వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్లు బాల పకిరయ్య కృష్ణమోహన్, పార్థసారథి, అమృత రాజు, రహమతుల్లా మరియు కాంగ్రెస్ నాయకులు, సిపిఎం నాయకులు మద్దులు మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు రజనీకాంత్, నవభారత్ స్కూలు కరెస్పాండెంట్ హుస్సేనీ, ఆముదాల కొండారెడ్డి, అడ్వకేట్ పి శ్రీనివాసులు తదితరులు ఈ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని సమస్య పరిష్కారమయేంతవరకు పోరాడుదాం అని ముక్తకంఠంతో ఉద్యమాన్ని బలపరిచారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 128 ఫిర్యాదులు.**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ.**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 128 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) పోస్టల్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని ముగ్గురి వద్ద నుండి రూ. 18 లక్షలు తీసుకుని మోసం చేసిన సంపంగి వెంకటేశ్వర్లు పై చర్యలు తీసుకోవాలని కర్నూలు మండలం, దిన్నదేవరపాడుకు చెందిన వెంకట సుబ్బారెడ్డి ఫిర్యాదు చేశారు.

2) సౌత్ సెంట్రల్ రైల్వేలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల పేరిట నకిలీ ఐడీ కార్డులు, ఇంటర్వ్యూ లెటర్లు ఇచ్చి రూ. 4 లక్షలు తీసుకున్నారు. ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిన కడప జిల్లాకు చెందిన మహిళ పై చర్యలు తీసుకోవాలని కర్నూలు ,కల్లూరు మండలం కు చెందిన రవితేజ, జయచంద్ర ఫిర్యాదు చేశారు.



3) 2021లోనే మరణించిన నా తండ్రి కి 2024లో మాట్లాడినట్లు, నోటీసులు ఇచ్చినట్లు తప్పుడు రికార్డులు సృష్టించి, నాకు తెలియకుండా రూ. 12 లక్షల విలువైన 2 ఎకరాల 30 సెంట్ల భూమిని అక్రమంగా మ్యుటేషన్ చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని ఉయ్యాలవాడకు చెందిన మల్లికార్జున ఫిర్యాదు చేశారు .

4) ఆస్పరిలోని శాంతా హెల్పింగ్ మిషన్ అనాథాశ్రమానికి వివిధ కంపెనీల నుంచి రూ. 30 నుంచి 40 లక్షల వరకు ఫండింగ్ ఇప్పిస్తామని ఆశచూపి తమ వద్ద రూ. 8 లక్షలు తీసుకుని మోసం చేసిన కదిరికి చెందిన మంజునాథ్ పై చర్యలు తీసుకోవాలని ఆస్పరి మండలం, ముత్తకూరు గ్రామానికి చెందిన రమేష్ ఫిర్యాదు చేశారు.

5) మా ఇంటి ముందు ఖాళీ స్థలం ఉన్నప్పటికీ మరుగుదొడ్డి నిర్మించుకోనివ్వకుండా గొడవలు సృష్టిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న పక్కింటి వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని పెద్దకడబూరు మండలం , మురవణి గ్రామానికి చెందిన పద్మ ఫిర్యాదు చేశారు.

6) అవసరం ఉండి రూ. 45 వేలు అప్పుగా తీసుకుంటే, అందుకు పూచీకత్తుగా ఉంచుకున్న 5 తులాల బంగారాన్ని తిరిగి ఇవ్వకుండా మోసం చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కర్నూలు, చిదంబరరావు వీధికి చెందిన అనురాధ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , సిఐలు శివశంకర్, మస్తాన్ వలి, రామకృష్ణ లు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**'ప్రజా ఫిర్యాదుల' స్వీకరణకు 21 అర్జీలు**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగర ప్రజల నుంచి వివిధ రూపాల్లో అందుతున్న అర్జీల పరిష్కారంలో జాప్యం తగదని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులకు సూచించారు. ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య ప్రాంతాన్ని సందర్శించినప్పుడు సమస్యను పూర్తిగా గ్రహించి, పరిష్కారం కనుగొనడం సులభమవుతుందన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను నిర్దేశిత గడువులోపు శాశ్వతంగా పరిష్కరించి, ప్రజల సంతృప్తి స్థాయిని పెంచుదామని కమిషనర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 21 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ జునైద్, ఎస్ఈ రమణమూర్తి, డిసిపి శబ్బం శాస్త్రీ, ఏసిపి నాగరాజు, ఆర్వోలు వాజిద్, క్రిస్టోఫర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



# నేడే వి.బి .జి. రామ్.జి పల్లె పండుగ 3.0 కార్యక్రమం.

## బేతంచెర్ల మండలంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ.

**పాల్గొంటున్న డోన్ ఎమ్మెల్యే కోట్ల.**



**బేతంచెర్ల సెప్టెంబర్ 28 ( నంది పత్రిక ).** వి బి జి రామ్ జి. పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా,బేతంచెర్ల మండలంలో పలు అభివృద్ధి పనులకుగాను,భూమి పూజా కార్యక్రమాలలో డోన్ ఎంఎల్ఎ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొంటారని తెలుగు దేశం పార్టీ -బేతంచెర్ల వారు ప్రకటన ద్వారా సోమవారం తెలియ జేశారు. ప్రకటన వివరాలు ఇలా ఉన్నాయని తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ఎంబాయి గ్రామంలో 10 లక్షల రూపాయల వ్యయంతో, సీసీ రోడ్లు, డ్రెయిన్ నిర్మాణానికి భూమి పూజ.ఉదయం పదిన్నర(10.30) గంటలకు బైనపల్లె గ్రామంలో 10 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ నిర్మాణానికి భూమి పూజ. అనంతరం 1కోటి 98 లక్షల రూపాయలతో (ఏపీఆర్ఆర్ఆర్ ఎస్పి గ్రాంట్ ) బైనపల్లె టూ కొమరవోలు రహదారి నిర్మాణానికి భూమి పూజ.,ఉదయం 11 గంటలకు శంకరాపురం గ్రామంలో 15 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ నిర్మాణానికి భూమి పూజ.ఉదయం 11:30 గంటలకు సీతారామాపురం గ్రామంలో 15 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ నిర్మాణానికి భూమి పూజా తదితర కార్యక్రమాలలో ఎంఎల్ఎ పాల్గొంటారు కావున కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు హాజరై విజయ వంతం చేయ వలసిందిగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం బేతంచెర్ల వారు కోరుతూ తెలియ జేశారు.

## ఎం ఆర్ పి కంటే అధిక ధరలకు కూల్‌డ్రింక్స్, వాటర్ బాటిళ్ల విక్రయంపై చర్యలు తీసుకోవాలి:

**వి వి యస్ అధ్యక్షుడు ఆనంద్ బాబు**



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతం, బళ్ళారి చౌరస్తా, సి-క్యాంప్, నంద్యాల చెక్‌పోస్ట్, రైల్వే స్టేషన్ తదితర ప్రధాన రద్దీ ప్రాంతాల్లో కూల్‌డ్రింక్స్, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ బాటిళ్లను ఎం ఆర్ పి కంటే 2 నుంచి 10 వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని విశ్వ విద్యార్థి సేన (వి వి యస్ ) అధ్యక్షుడు పగడాల ఆనంద్ బాబు ఆధ్వర్యంలో ప్రతినిధులు కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖుమర్ ని కలిసి ఫిర్యాదు చేశారు.పైన తెల్పిన ప్రయాణికుల రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, ఎమ్మార్పీ కంటే అధిక ధరలు వసూలు చేస్తున్న విక్రేతలపై చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు.సంబంధిత ఫిర్యాదు పై లీగల్ మెట్రాలజీ అధికారులతో తనిఖీలు నిర్వహించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించినట్లు వి వి యస్ తెలిపింది. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి జేఏసీ చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు, ఏస్సీ యువజన నాయకుడు కుషాల్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై కమిషనర్ జయకృష్ణ ఆకస్మిక తనిఖీలు.



**తిరుపతి బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 28 నంది పత్రిక** తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ ఆదివారం ఉదయం నగరంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. ఎం.ఆర్.పల్లి, పద్మావతి యూనివర్సిటీ రోడ్డు, సీతమ్మ నగర్ రోడ్డు, అన్నమయ్య సర్కిల్, రాయల్ నగర్, న్యూ బాలాజీ కాలనీ పరిసర ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. పలు చోట్ల రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్త, శిథిల వ్యర్థాలను పరిశీలించిన కమిషనర్, వాటిని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. చెత్త సేకరణ వాహనాలు సక్రమంగా పనిచేస్తున్నాయా? లేదా అని ఆరా తీశారు. పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు కూడా సహకరించాలని కోరారు. అనంతరం ఎం.ఆర్.పల్లి దగ్గర ఉన్న అన్న క్యాంటీన్‌ను కమిషనర్ సందర్శించారు. క్యాంటీన్‌లో పరిశుభ్రత, ఆహార నాణ్యత, మౌలిక వసతులను పరిశీలించారు. అక్కడ భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడి భోజనం నాణ్యత ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్లలో నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీల్లో హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, శానిటేషన్ సూపర్‌వైజర్ చెంచయ్య మరియు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



# ఇంకుడు గుంతలు తవ్వండి...

## భూగర్భ జలాల పెంపుకు సహకరించండి.

**కమిషనర్ ఎం.జయకృష్ణ.**

**తిరుపతి బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 28 నంది పత్రిక** నగరంలో ప్రతి ఒక్కరూ ఇంకుడు పరిసరాల్లో ఇంకుడుగుంతలు తవ్వుకోవడం వలన భూగర్భ జలమట్టం పెరిగి నీటి కొరత తగ్గుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ ప్రజలకు సూచించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 28 మంది వినతులు అందించగా, 20 మంది ఫోన్ ద్వారా కమిషనర్ కు సమస్యలు తెలిపారు. కాగా పద్మావతి పార్కును అభివృద్ధి చేయాలని, తెలుగుగంగ నీరు సక్రమంగా పంపిణీ చేయాలని, కె.టి.రోడ్డులోని మోర్ మార్కెట్ వద్ద యుడిఎస్ లీకేజీ అరికట్టాలని, సత్యనారాయణ పురం వద్ద ప్రజల నీటి సౌకర్యం కొరకు బోరు వేయించాలని, నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీ లతో ఇబ్బందులు ఉన్నాయి పరిశీలించాలని, సప్తగిరి నగర్ లోని గరుడాద్రి ఎంక్లేవ్ లో పెంట్ హౌస్ అక్రమ నిర్మాణలపై చర్యలు చేపట్టాలని, మారుతీ నగర్ జె.ఎస్.టవర్స్ అక్రమ నిర్మాణం చేసి లాడ్జి నిర్వహణపై చర్యలు చెపట్టాలని, టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, అక్కారంపల్లి వద్ద రోడ్డుపై అక్రమంగా ఏర్పాటు చేసిన షెడ్ తొలగించాలని, లక్ష్మీపురం స్మశానం ను శుభ్రం చేయించాలని, కెనడీ నగర్ సచివాలయం కు రోడ్డు ఏర్పాటు చేయాలని, శ్రీనివాస నగర్ లో తెలుగు గంగ నీరు సక్రమంగా రాకపోవడంతో ట్యాంకుల నీరు కొనుగోలు చేసుకుంటున్నాము పరిశీలించాలని, డ్రైనేజి కాలువలు మరమ్మత్తులు చెపట్టాలని కోరారని తెలిపారు. ఆటా విభాగాల అధికారులు స్పందించి పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డి.ఈ. లు రమణ, మహేష్, మధు, వెంకట ప్రసాద్, దేవిక, రాజు, శిల్ప, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, మేనేజర్ హాసీమ్, తదితరులు ఉన్నారు.



# గుండె హెచ్చరికలను నిర్లక్ష్యం చేయొద్దు!

**గుండె జబ్బులు బయటకు కనిపించకుండానే ముప్పు తెచ్చిపెట్టొచ్చు**
**ఛాతి నొప్పి ఒక్కటే హెచ్చరిక కాదు**
**నేడు ప్రపంచ హృదయ దినోత్సవం**
**డా సందీప్ కుమార్ కన్సల్టెంట్ ఇంటర్నెషనల్ కార్డియాలజిస్ట్ కిమ్స్ హాస్పిటల్స్ కర్నూలు.**

కర్నూలు సిటీ నంది పత్రిక మన గుండె నిరంతరం పనిచేస్తూనే ఉంటుంది. అయితే గుండె జబ్బులు వచ్చినప్పుడు ప్రతిసారీ తీవ్రమైన ఛాతినొప్పి వంటి స్పష్టమైన లక్షణాలు కనిపించకపోవచ్చు. కొన్నిసార్లు సాధారణ అలసట, వయసు పెరగడం, ఒత్తిడి లేదా అజీర్తి కారణంగానే అనుకుని కొన్ని లక్షణాలను నిర్లక్ష్యం చేస్తుంటారు. ఈ ఏడాది ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా 'డోంట్ మిస్ ఎ బీట్' అనే సందేశం.. గుండె ఇచ్చే చిన్నపాటి హెచ్చరికలను కూడా విస్మరించొద్దని గుర్తుచేస్తోంది.

**ఛాతినొప్పి లేకపోయినా..** గుండెపోటు అనగానే తీవ్రమైన ఛాతినొప్పి, చెమటలు వంటి లక్షణాలే మనకు గుర్తుకొస్తాయి. అయితే ప్రతి ఒక్కరిలోనూ ఇదే విధంగా లక్షణాలు కనిపించవు. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు, వృద్ధులు, కొంతమంది మహిళల్లో గుండెపోటు లక్షణాలు భిన్నంగా ఉండొచ్చు. అకారణంగా ఆయాసం రావడం, సాధారణం కంటే ఎక్కువగా అలసటగా అనిపించడం, కొద్దిపాటి శ్రమకే నీరసపడటం, తల తిరగడం, చెమటలు పట్టడం, వికారం, ఛాతి, భుజం, చేయి, వీపు, మెడ లేదా దవడ ప్రాంతాల్లో అసౌకర్యం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదు. ముఖ్యంగా నడక, మెట్లు ఎక్కడం వంటి శ్రమ చేసినప్పుడు ఇవి కనిపిస్తే వైద్యులను సంప్రదించడం అవసరం. 'గ్యాస్', 'అజీర్తి', 'ఒత్తిడి' లేదా 'వయసు వల్లే' అని అనుకుని ఆలస్యం చేయడం ప్రమాదకరం. గుండెపోటు వచ్చినప్పుడు ప్రతి నిమిషం కీలకమే. సకాలంలో చికిత్స అందితే గుండె కండరానికి జరిగే నష్టాన్ని తగ్గించవచ్చు.

**ముందస్తు జాగ్రత్తలే మేలు...** గుండెపోటు వచ్చిన తర్వాత చికిత్స చేయడం కంటే.. అది రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యం. రక్తపోటు, రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. ముఖ్యంగా ఎల్‌డీఎల్ (చెడు) కొలెస్ట్రాల్‌పై దృష్టి పెట్టాలి. రోజువారీ జీవితంలో శారీరక వ్యాయామం ఉండేలా చూసుకోవాలి. అధిక బరువు ఉంటే తగ్గించుకోవాలి. కూరగాయలు, పండ్లు, తృణధాన్యాలు తదితరాలతో సమతుల ఆహారం తీసుకోవాలి. పొగాకు పూర్తిగా మానేయాలి. మద్యం తీసుకునేవారు పరిమితంగా ఉండాలి. తగినంత నిద్ర కూడా గుండె ఆరోగ్యానికి అవసరం. అధిక రక్తపోటు, మధుమేహం లేదా అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు జీవనశైలిలో మార్పులతో పాటు అవసరమైతే వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడాలి. మందులు వాడుతున్నాం కాబట్టి ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం లేదనుకోవడం సరికాదు. అదే సమయంలో అవసరమైన వైద్య చికిత్సను ఆలస్యం చేయకూడదు.

**కొలెస్ట్రాల్.. నిశ్శబ్ద ముప్పు...** అధిక ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్ సాధారణంగా ఎలాంటి లక్షణాలను కలిగించదు. వ్యక్తి పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నట్లు అనిపించినప్పటికీ.. కాలక్రమంలో రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోయి వాటిలో అడ్డంకులు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. అందుకే గుండెపోటు వచ్చిన తర్వాతే కొలెస్ట్రాల్ పరీక్ష చేయించుకోవడం కాకుండా ముందుగానే పరీక్షలు చేయించుకోవాలి. మధుమేహం, అధిక రక్తపోటు, కుటుంబంలో చిన్న వయసులోనే గుండె జబ్బులు వచ్చిన చరిత్ర లేదా ఇప్పటికే గుండె జబ్బు ఉన్నవారు ప్రత్యేకంగా వైద్యుల సలహా తీసుకోవాలి. గుండె జబ్బుల ముప్పు ఎక్కువగా ఉన్న కొందరిలో ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్‌ను తగిన స్థాయికి తీసుకురావడానికి ఒకటి కంటే ఎక్కువ రకాల చికిత్సలు అవసరం కావచ్చు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక కొలెస్ట్రాల్ తగ్గించే చికిత్సలతో గుండె జబ్బుల ముప్పును గణనీయంగా తగ్గించే అవకాశం ఉంది.



**లక్షణాలను గుర్తించి.. వెంటనే స్పందించాలి** గుండె ఆరోగ్యం అంటే జబ్బు వచ్చిన తర్వాత చికిత్స తీసుకోవడం మాత్రమే కాదు. ముప్పు కారకాలను ముందుగానే గుర్తించడం, హెచ్చరిక లక్షణాలను తెలుసుకోవడం, అవసరమైన సమయంలో వైద్య సహాయం పొందడం కూడా అంతే ముఖ్యం. కొత్తగా ఛాతిలో అసౌకర్యం, కారణం తెలియని ఆయాసం లేదా ఇతర అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే.. ముఖ్యంగా శారీరక శ్రమ సమయంలో అవి వస్తే.. అజీర్తి లేదా అలసట వల్లే అని భావించి వాయిదా వేయకూడదు. వైద్యులను సంప్రదించాలి. గుండెపోటు లక్షణాలు ఉన్నట్లు అనిపిస్తే అవి తగ్గిపోతాయేమోనని ఎదురుచూడకుండా వెంటనే అత్యవసర వైద్య సహాయం పొందాలి. సత్వర చికిత్స గుండె కండరాన్ని కాపాడటంతో పాటు ప్రాణాలను రక్షించగలదు. ఈ ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఒక్క విషయాన్ని గుర్తుంచుకుందాం.. గుండె ఇచ్చే ప్రతి హెచ్చరికను గమనించాలి. ఆలస్యం చేయకుండా స్పందించాలి. మీ రక్తపోటు.. రక్తంలో చక్కెర.. కొలెస్ట్రాల్ స్థాయిలు తెలుసుకోండి. గుండెపోటు హెచ్చరిక లక్షణాలను గుర్తించండి. సమయానికి స్పందించండి.

## మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించిన వైఎస్ఆర్సిపి చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి సాన శ్రీనివాసులు



కర్నూలు సిటీ నంది పత్రిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శిగా 32వ వార్డు మాజీ కార్పొరేటర్ సాన శ్రీనివాసులును ఆ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా సాన శ్రీనివాసులు సోమవారం వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సాన శ్రీనివాసులు మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వైఎస్సార్‌సీపీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, చేనేత రంగానికి సంబంధించిన సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మైతపు నరసింహులు, కో-ఆప్షన్ మెంబర్ కృష్ణమూర్తి, నాయకులు సాపూరి వీరయ్య, మంచాల సుధాకర్ రెడ్డి, రంగప్ప, వీరేంద్ర కుమార్, అబ్దుల్లా భాష, మోహన్, కంగాల్ భాష, రహిమాన్, కేశవ, కేశవ రెడ్డి, ఆదినారాయణ, సుందరం, మనోహర్ రాజు, బొగ్గుల అయ్యన్న, ఇలియాస్, రమణ, దేవేంద్ర, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఉద్యమస్ఫూర్తితో ఓట్ల చోరీకి వ్యతిరేకంగా ఉద్యమిస్తాం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్




కర్నూల్ సిటీ నంది పత్రిక విప్లవ యువకిశోరం భారత దేశ విముక్తి కోసం ఉరితాడును వర్ణమాలగా స్వీకరించి ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన సర్దార్ భగత్ సింగ్ 119వ జయంతి కార్యక్రమాన్ని ఏఐఎస్ఎఫ్‌బి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక సిఆర్ భవన్ నందు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వీరేష్, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బిషన్న అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఏఐవైఎఫ్ నాయకులు కె జగన్నాథం, పి రామకృష్ణారెడ్డి లు, మొదటగా ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల బానిస చేరానుండి మాతృభూమి విముక్తి కోసం అతి చిన్న వయసులోనే స్వాతంత్ర ఉద్యమంలో గర్జించి లాల లజపతిరాయ్ మరణానికి కారణమైన సాండర్స్ ను హత్య చేయడానికి సైతం వెనకాడని ధీరుడు సర్దార్ భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తితో నేటి యువకులు, విద్యార్థులు సమాజంలో జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శులు రంగస్వామి శ్రీనివాసులు మాట్లాడుతూ నేడు భారతదేశంలో భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ బిజెపి ప్రభుత్వం విద్యార్థులను యువకులను మోసం చేస్తుందని మండిపడ్డారు ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువకులు ఈ దేశ పరిపాలన చేయడానికి ఎవరు అర్హులు అని నిర్ణయించే ఓటు హక్కును నేడు బిజెపి ప్రభుత్వం ఎన్నికల కమిషన్ అడ్డుపెట్టుకొని యువకుల ఓట్లను మాయం చేస్తుందని వారి మండిపడ్డారు భగత్ సింగ్ జయంతి సందర్భంగా బిజెపి కొట్టాలని తిప్పికొట్టేందుకు సార్ పేరుతో ఓట్ల తొలగింపును అడ్డుకొని బిజెపికి కొమ్ముకాస్తున్న కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీనామా చేసేంతవరకు ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఈ సందర్భంగా వారు ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి మహేష్, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు నగర నాయకులు చంటి, భద్ర కుమార్, శివ, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు అభిషేక్ నగర నాయకులు చిన్న, అభి ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి శ్రీను నగరనాయకులు మల్లీ డప్పు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి :

**ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి**

**ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని క్యాడర్ సమావేశం**



నంది పత్రిక ఆత్మకూరు.. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం టిడిపి ఆఫీస్ నందు పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఒక వరం అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 39 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 26 లక్షల విలువగల చెక్కులను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం నారా చంద్రబాబు నాయుడు సహకారంతో పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం అందుతుందని అన్నారు. అలాగే ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని టిడిపి నాయకులు కార్యకర్తలతో మున్సిపాలిటీ పరిధిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇనుప విద్యుత్ స్తంభాల స్థానంలో సిమెంట్ పోల్స్ ఏర్పాటు చేయాలి

**మున్సిపల్ కమిషనర్‌కు బీజేపీ నేత వీరేష్‌బాబు వినతి**



డోన్ : నందిపత్రిక సెప్టెంబర్ 28: డోన్ పట్టణంలోని కొత్తపేట కాలనీలో శిథిలావస్థకు చేరిన ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో నాణ్యమైన సిమెంట్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని బీజేపీ నంద్యాల పార్లమెంట్ జిల్లా ఐటీ కన్వీనర్ ఏ. వీరేష్‌బాబు కోరారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. కొత్తపేటలోని రాజా టాకీస్ వెనుక ప్రాంతంలో ఎస్.కె.పి. 2/గా నుంచి 2/జు వరకు సుమారు ఐదు ఇనుప విద్యుత్ స్తంభాలు ప్రస్తుతం వినియోగంలో ఉన్నాయని వీరేష్‌బాబు తెలిపారు. చాలాకాలంగా వినియోగంలో ఉండటంతో స్తంభాల పరిస్థితిపై స్థానికుల్లో ఆందోళన నెలకొందన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో విద్యుత్ లీకేజీలు, షార్ట్‌సర్క్యూట్ తదితర ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు.కాలనీలో చిన్నారులు, మహిళలు, వృద్ధులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారని, విద్యుత్ స్తంభాల సమస్య కారణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యను పరిశీలించి, ఇనుప స్తంభాల స్థానంలో నాణ్యమైన సిమెంట్ పోల్స్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు.ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సమస్యను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వీరేష్‌బాబు విజ్ఞప్తి చేశారు.

## పూసల సామాజిక వర్గం బి సి లకు కుల ధ్రువీకరణ పత్రాల్లో ఓసి లుగా నమోదు.

**తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన పూసల సామాజిక వర్గ ప్రజలు.**



బేతంచెర్లసెప్టెంబర్28(నందిపత్రిక). బేతంచెర్ల పట్టణం కోట పేటలో నివసిస్తున్న పూసల సామాజిక వర్గ ప్రజలు బిసిలుగా కలరని, అయితే కుల ధ్రువీకరణ పత్రంలో ఓసిలుగా నమోదు చేస్తుండటం వల్ల, చాలా నష్ట పోతున్నామన్న సమస్యను, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి దృష్టికి గతంలో తీసుకెళ్లారు.బాధితులు సోమవారం డోన్ మాజీ ఎంఎల్ఎ కోట్ల సుజాతమ్మను కలిసి తమ సమస్యను వివరించారు.వారి సమస్యను విన్న కోట్ల సుజాతమ్మ స్పందించి,సోమవారం నాడు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో, బేతంచెర్ల మండల తహసీల్దార్ నాగమణితో మాట్లాడారు. పూసల సామాజిక వర్గానికి చెందిన అర్హులైన వారికి బిసి.కుల ధ్రువీకరణ పత్రాలు అందించేలా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తో హామీ ఇప్పించారు.తమ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు స్పందించిన కోట్ల సుజాతమ్మకు, పూసల సామాజిక వర్గం ప్రజలు ధన్యవాదములు తెలిపారు.



## ఎన్నికల ప్రధాన కమీషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి.

**బేతంచెర్లలో రాస్తా రోకో నిర్వహించిన సిపిఎం.**




బేతంచెర్ల సెప్టెంబర్ 28 ( నంది పత్రిక ). ఎన్నికల సంఘం స్వతంత్రతను, విశ్వస నియతను దెబ్బ తీసిన భారత ఎన్నికల ప్రధాన కమీషనర్ జ్ఞానేశ్వర కుమార్ ను వెంటనే పదవి నుంచి తొలగించాలని సిపిఎం ప్రధాన కార్యాలయం పిలుపులో భాగంగా,బేతంచెర్ల పాత బస్ స్టాండ్ సెంటర్ నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తా రొకో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు వైఎల్లయ్య,వి. సుబ్బరాయుడు,బి. రామాంజనేయులు మాట్లాడుతూ ప్రమాదంలో ప్రజా స్వామ్యం నడుస్తున్నదని అన్నారు.ఎన్నికల ప్రధాన కమీషనర్ ( సిఈసి )జ్ఞానేష్ కుమార్ తో పాటు మరో ఇద్దరు కమీషనర్లు సమాన హోదా కలిగిన వారని ఏవైనా భిన్నాభిప్రాయాలను మెజార్టీ లేదా ఏకాభి ప్రాయంతో పరిష్కరించు కోవాలని అలా కాకుండా, సిఈసి జ్ఞానేష్ కుమార్ మెజార్టీ అభిప్రాయాన్ని బేఖాతరు చేస్తూ, తను ఒక్కరే నిర్ణయం తీసుకోవడం, బిజెపి కేంద్ర ప్రభుత్వం వెనుక నుండి కమీషనర్ ను నడిపించడం అంటే,ప్రజా స్వామ్య మనుగడకు ముప్పు అని అన్నారు. బిజెపి జేబు సంస్థగా భారత ఎన్నికల సంఘం పని చేయరాదని అన్నారు. ఎస్.ఐ.ఆర్ పేరుతో 13 కోట్ల మంది ఓటర్లను తొలగించడం సరైన పద్ధతి కాదన్నారు.ఈ కార్యక్రమంలో టి. శ్రీనివాసులు,ఆర్.మద్దయ్య, డి.రాజు,అయ్యన్న,లోకేష్, ధనుంజయుడు, షఫీ,నాగరాజు, వెంకట రాముడు, వెంకటేశ్వర నాయక్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన "ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ ".



బేతంచెర్ల సెప్టెంబర్ 28 ( నంది పత్రిక ). బిక్షాటన చేసుకుంటూ జీవనం సాగించే సుమారు 60 సంవత్సరాల వృద్ధుడు శనివారం బిక్షాటన ముగించుకొని, శ్రీ మద్దులేటి లక్ష్మి నర సింహ స్వామి దేవస్థానం నుంచి వస్తూ, బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామ నాగులకట్ట పై,నిద్రిస్తూ ప్రాణం కోల్పోయాడు. ఆదివారం రాత్రి 7 గంటలకు స్థానికులు గమనించి, అతను మరణించాడని తెలుసుకొని,బేతంచెర్ల పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసు వారు దర్యాప్తు ప్రారంభించి, గుర్తుతెలియని అనాధ మృతదేహంగా గుర్తించి,ఆ యొక్క మృత దేహానికి అంత్యక్రియలు నిర్వహించాలనిలిఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థలి వ్యవస్థాపక అధ్యక్షులు వన్నూర్ భాషాకు సమాచారం ఇచ్చారు. వన్నూరు బాష, మిత్రుడు మధు సుధాకర్ మరియు తదితర సహకారంతోఆర్ఎస్.రంగాపురం గ్రామ హిందూ స్మశాన వాటికలో అంతక్రియలు నిర్వహించారు.

## భగత్ సింగ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలి... పి డి ఎస్ యు (విజృంభణ)



జూపాడు బంగ్లా సెప్టెంబర్ 28 (నంది పత్రిక) భగత్ సింగ్ యువత ఆదర్శంగా తీసుకోవాలని భగత్ సింగ్ 119 వ జయంతిని సోమవారం పాఠశాలలో విద్యార్థులతో కలిసి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కె ఆది మాట్లాడుతూ కోట్లాది మంది ప్రజల గుండెల్లో భగత్ సింగ్ ఇంకా బతికే ఉన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడుగా ఉద్యమకారుడిగా దేశ స్వాతంత్రం కోసం పోరాడిన గొప్ప వీరుడు బ్రిటిష్ దొరలనుంచి వారి బానిస సంకెళ్ల నుంచి దేశానికి విముక్తి కలిగించేందుకు భగత్ సింగ్ తన ప్రాణాలను అర్పించాడాని తెలిపారు. 23 సంవత్సరాల వయసులో దేశం కోసం యువతరాన్ని సమీకరించి బ్రిటిష్ వారిపై పోరాటం చేసేందుకు సంసిద్ధులు చేశారని అన్నారు. ఒక మనిషిని మరొక మనిషిని దోచుకోవడానికి వీలు లేని సమాజంలోనే నిజమైన స్వాతంత్రం ఉందని భగత్ సింగ్ తెలిపారు అన్నారు. తెల్ల దొరల గుండెల్లో సింహస్వప్నంగా నిలిచాడు భగత్ సింగ్ గారిని యువత మరియు విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని దేశం కోసం పని చేసే దేశభివృద్ధిలో ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలని వారు తెలిపారు. ఖాళీగా ఉన్న 12 వేల కానిస్టేబుల్ పోస్టులను విడుదల చేయాలన్నారు. 12 వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయని ప్రభుత్వం కనీసం పదివేల టీచర్ పోస్టులతో డీఎస్సీ విడుదల చేయాలని, రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను ఏపీపీఎస్ ద్వారా విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్రంలో మరో జీఎన్ జెడ్ ఉద్యమానికి విద్యార్థులు అందరిని ఐక్యం చేసి మరో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రశ్నించే యువతే ప్రజాస్వామ్యానికి జీవం. అన్యాయాన్ని చూసి మౌనంగా ఉండని యువతే మార్పుకు పునాది. ఆయన మాదిరిగా సమాజాన్ని ప్రశ్నించే ధైర్యాన్ని పెంపొందించుకోవాలి అన్నారు. భగత్ సింగ్ అన్నట్లు- ఏ త్యాగమూ ఈ గొప్ప లక్ష్యము కంటే పెద్దది కాదు. స్ఫూర్తితో దేశ భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించడమే నేటి యువత ఆయనకిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో లో జిల్లా కమిటీ సభ్యులు శ్యాం నాయక్, అంజి, డివిజన్ నాయకులు విజయ్, యశ్వంత్,శశిధర్, శివాజీ, ఆది, విద్యార్థులు పాల్గొన్న .

## మనుషులకు ప్రాణాంతకం.. కీలక గడ్డిమందుపై కేంద్రం నిషేధం

ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన కలుపు సంహారకాల్లో (హెర్బిసైడ్) ఒకటైన పారాక్వాట్ డైక్లోరైడ్‌పై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. మానవులు, మూగజీవాల ఆరోగ్యానికి ఇది తీవ్ర ముప్పుగా పరిణమిస్తోందని నిపుణుల కమిటీ నిర్ధారించడంతో ఈ కీలక నిర్ణయం వెలువడింది.

# స్వర్ణ గ్రామ పంచాయతీలలో "దసరా ధమాకా"







## మహిళలకు ప్రోత్సాహకాలుగా డిన్నర్ సె ట్లు, రైస్ కుక్కర్లు, చీరలు

**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 28:** దసరా పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని స్వర్ణ గ్రామపంచాయితీలలో ప్రజల భాగస్వామ్యంతో దసరా ధమాకా అనే నూతన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమం ఈనెల 25 నుండి ప్రారంభం కాగా అక్టోబర్ 25వ తేదీ వరకు నిర్వహించాలని, స్వచ్ఛత అవగాహన మాస ఉత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు తప్పనిసరిగా అధికారులు అందరూ చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి గ్రామంలో ప్రజలకు ముందస్తుగా కార్యక్రమం పై అవగాహన కల్పించాల్సి ఉంటుంది. తమ ఇళ్లలో నిల్వ ఉన్న పొడి చెత్తను స్వచ్ఛరతానికి అందించేలా మహిళలను ప్రోత్సహించాలి. 10 కేజీలకు మించి అత్యధికంగా చెత్తను , వ్యర్థ పదార్థాలను అందజేసిన కుటుంబాలకు ప్రత్యేకంగా కూపన్లు ఇస్తారు. కార్యక్రమం ముగిసిన అనంతరం సేకరించిన కూపన్ల నుండి లక్కీ డీప్ ద్వారా విజేతలను ఎంపిక చేసి బహుమతులను ఇస్తారు. ఇందులో మొదటి బహుమతిగా డిన్నర్ సెట్ రెండవది రైస్ కుక్కర్ ,మూడవ బహుమతి క్రింద మూడు చీరలను ఇస్తారు. ప్రతి గ్రామంలో స్వచ్ఛ రథం పర్యటించే సమయం మార్గాన్ని ప్రజలకు అధికారులు ముందుగానే తెలియజేయాల్సి ఉంటుంది. స్వచ్ఛరథం గ్రామానికి వచ్చే రోజు పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ తప్పనిసరిగా స్వచ్ఛ రథం వెంట ఉండి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ ప్రజలను స్వయంగా భాగస్వామ్యం చేయాల్సి ఉంటుంది. గ్రామాలలో ఫ్లెక్సీలు బ్యానర్లు ఏర్పాటు చేయడంతో పాటు స్వర్ణ గ్రామం పాఠశాలలు మహిళా సంఘాలను ఇందులో భాగస్వామ్యం చేయాల్సి ఉంటుంది. స్వచ్ఛతపై నినాదాలు ర్యాలీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రతిరోజు సేకరించిన చెత్త వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్లు ,డిప్యూటీ ఎంపీడీవోలతో పాటు ఎంపీడీవో మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించాలి ఉంటుంది. అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించాలి. అత్యధికంగా పొడిచెత్తని సేకరించిన విద్యార్థులకు ప్రత్యేకంగా గుర్తింపు ఇవ్వాలి. నా ఇల్లు, నా బాధ్యత, నా గ్రామం, నా స్వచ్ఛత అనే అంశాలపై పోటీలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని సాధారణ పారిశుద్ధ్య కార్యక్రమం కాకుండా ఫెస్టివల్ మోడ్ లో నిర్వహించాల్సి ఉంటుంది.

**123 పంచాయతీలలో దసరా ధమాకా**

**డి ఎల్ డి ఓ అన్వరా బేగం** ఆత్మకూరు డివిజన్ పరిధిలో 123 గ్రామపంచాయతీలలో దసరా ధమాకా కార్యక్రమాన్ని చేపడుతున్నామని డి ఎల్ డి ఓ అన్వరా బేగం తెలిపారు. పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శక సూత్రాలను మండల పరిషత్ అధికారులకు పంపడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విషయంపై పాములపాడు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, హరిత రాయబారులతో సమావేశాన్ని నిర్వహించి దసరా ధమాకా కార్యక్రమం పై డిఎల్డిఓ అవగాహన కల్పించారు. వర్మీ కంపోస్ట్ తయారీపై సిబ్బందికి ఒకరోజు శిక్షణ ఇచ్చారు. గ్రామాలలో డి ఎల్ డి వో ఇంటింటా తిరిగి చెత్త సేకరణ విషయంలో మహిళ అవగాహన కల్పించే ప్రయత్నాలు చేస్తున్నారు.

## స్వర్ణ వార్డు సచివాలయంలో జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు.



**బద్వేల్ సెప్టెంబర్ 28 (నంది పత్రిక):** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ ఆరోగ్య కేంద్రం కోటవీధి పరిధిలోని అగ్రవతి వీధి,అగ్రహారం నందు పట్టణ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ జిల్లా టాస్కోర్స్ బృందము తనిఖీలు చేసింది పట్టణ స్థాయిలో ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలను నాణ్యతను పరిశీలించడమైనది ముఖ్య ఉద్దేశ్యము సందర్భంగా టాస్కోర్స్ అధికారులు తెలిపారు గర్భిణులకు ముందస్తు నమోదు బిపి, హిమోగ్లోబిన్ పరీక్షలు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు పంపిణీ సమర్థవంతంగా జరుగుతుందా లేదా అని రికార్డును పరిశీలించారు చిన్నారులకు సకాలంలో టీకాలు వేయిస్తున్నారా పోషకాహారము లోపం వలన పిల్లలకు గుర్తించి ప్రత్యేక సంరక్షణ అందిస్తున్నారా అనే విషయాలను ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున ఆర్ సిహెచ్ ఆన్లైన్ డేటాను కూడా అధికారులు పరిశీలించారుఈ కార్యక్రమం బద్వేల్ డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. మల్లేష్ మాట్లాడుతు ఏ ఎన్ యం అందరూ ఆర్ సి హచ్ లో పోర్టల్ అప్డేట్ చేయాలని సిబ్బంది కి ఆదేశాల ఇ వ డమైనది తనిఖీల్లో జిల్లా గణాంక అధికారి ఏ రమేష్ రెడ్డి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ నారాయణ హెచ్ ఎం ఐ ఎస్ ఆఫీసర్ రాజశేఖర్ ఎంపీహెచ్వో ఆరోగ్య విస్తరణ అధికారి ప్రసాదు హెల్త్ సూపర్వైజర్ రాఘవ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య హెల్త్ సూపర్వైజర్ సులోచి, హెల్త్ అసిస్టెంట్ వి జనార్దన్ రావు శ్రీరాములయ్య వెంకటేశ్వర్లు ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

## దాడి కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

**-ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి**



**నంద్యాల క్రైమ్ . సెప్టెంబర్ 28 . (నంది పత్రిక ):** గత నెల 8వ తేదీన ఆత్మకూర్ బస్టాండ్ సమీపంలోని త్రివేణి బార్‌లో జరిగిన గొడవకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి వెల్లడించారు. అరెస్ట్ అయిన వారిని ఇమ్రాన్ మరియు ఈశ్వర్‌లుగా గుర్తించారు. నిందితులు ఇద్దరూ సల్మాన్ రాజు అనే వ్యక్తిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు.బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, దర్యాప్తు చేపట్టి సోమవారం వారిని అరెస్ట్ చేశారు.విచారణలో ఇమ్రాన్‌పై నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీట్ ఉన్నట్లు తేలిందని పోలీస్ అధికారి తెలిపారు. పోలీసుల హెచ్చరికలి సమాజంలో రౌడీషీటర్లు మరియు ఇతర నేరస్థులు చట్టానికి కట్టుబడి, మర్యాదగా జీవించాలని పోలీసులు స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు.నిబంధనలు అతిక్రమించే వారిపై నాన్–బెయిలబుల్ కేసులు నమోదు చేయడమే కాకుండా, అవసరమైతే పీడీ యాక్ట్ ప్రయోగించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

## విద్యార్థుల వలసలను నివారించి, మూతపడిన హాస్టళ్లను పున:ప్రారంభించాలి: ఏఐఎస్ఎఫ్



**కర్నూలు ప్రతినిధి. సెప్టెంబర్ 28 . (నంది పత్రిక ):** కర్నూలు జిల్లాలో వర్షాభావ (ఎల్ నినో) పరిస్థితుల కారణంగా ఉపాధి లేక గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థుల వలసలు తీవ్రమవుతున్నాయని, వీటిని నివారించేందుకు జిల్లా యంత్రాంగం తక్షణమే చర్యలు చేపట్టడంతో పాటు మూతపడిన హాస్టళ్లను పున: ప్రారంభించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.ఈరేష్, జిల్లా కార్యదర్శి బి. రంగస్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సునయన అరిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ని కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఎస్.ఈరేష్, బి.రంగస్వామి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా తీవ్ర వర్షాభావ ఎలినో పరిస్థితుల వల్ల ఉపాధి కరువై గ్రామీణ ప్రాంతాల ప్రజలు తమ పిల్లలతో సహా బెంగళూరు, ముంబై, తెలంగాణ రాష్ట్రాలతో పాటు గుంటూరు తదితర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని తెలిపారు. కావున దీనివల్ల వందలాది మంది విద్యార్థులు తమ చదువుకు దూరమై ఉజ్వల భవిష్యత్తును నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల వలసలను నివారించేందుకు విద్యాశాఖ అధికారులతో తక్షణమే ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని డిమాండ్ చేశారు. కోసిగి మండలంలో మూసివేసిన 'ఇంటిగ్రేటెడ్ హాస్టల్'ను, అలాగే కోడుమూరు మండలంలోని 'బీసీ బాలుర హాస్టల్' ను వెంటనే పునరుద్ధరించి విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించాలని స్పష్టం చేశారు.ముఖ్యంగా వలసల ప్రభావం ఎక్కువగా ఉన్న మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగి, పెద్దకడుబూరు, కౌతాళం; ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరి, చిప్పగిరి, దేవనకొండ, హొళగుంద, ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని నందవరం మండలాలపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వలసల నివారణకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆటంకం కలగకుండా జిల్లా జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ ట్టగు చర్యలకు జిల్లా డిఈఓకి, ఎమ్ఈఓ లకు ఆదేశాలు ఇచ్చి, విద్యార్థుల వలసలను నీరించడానికి అధికారులకు జారీ చేస్తామని వారు అన్నారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు ఎస్.అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంటలకు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం**



**కొత్తపల్లి – నంది పత్రిక :** రైతన్నలు పంటలకు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిని అమిరున్నిసా బేగం సూచించారు సోమవారం మండలంలోని శివపురం, కొత్తపల్లి గ్రామంలో ఈపంట సమగ్ర తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఈపంట ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు ఈపంట ద్వారా వివిధ ప్రభుత్వ పధకాలకు అర్హులు అవుతారన్నారు వర్షాలను చూసి దీర్ఘకాలిక పంటలు వేసుకుంటే రైతులు నష్టపోయే అవకాశాలు ఉన్నాయన్నారు రైతులు తక్కువ నీటి ఆధారిత పంటలైన జొన్న, శెనగ, నువ్వులు వంటి పంటలను వేసుకోవాలని తెలిపారు రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి. ప్రతి రైతుకి ఒక ఐడి వస్తుందని వీటి ద్వారా వివిధ పథకాలకు రైతులు అర్హులు అవుతారని తెలియజేశారు.ప్రతి రైతు కి ఐడి తప్పనిసరి అన్నారు ఈ కార్యక్రమంలో రైతుసేవ సిబ్బంది అరుణ్ కుమార్, నాగశ్రీ ,రైతులు పాల్గొన్నారు

## పోషకాహారంతోనే ఆరోగ్యం పదిలం

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ**



**కొత్తపల్లి – నంది పత్రిక :** అంగన్వాడి కేంద్రాలలో ఇస్తున్న పోషకాహారంతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ తెలిపారు. సోమవారం మండలంలోని ముసలమడుగు గ్రామంలో అంగన్వాడి ఉత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటుచేసిన పోషకాహార స్టాల్స్ ను మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో ఇస్తున్న పోషకాహారం తీసుకోవడం వల్ల మెరుగైన ఆరోగ్యం అన్నారు. ప్రతిరోజు మనం తీసుకుంటున్న ఆహారంలో పోషక ఆహార విలువలు గల ఆహార పదార్థాలు ఉండే విధంగా చూసుకోవాలి అన్నారు. ఎక్కువ మోతాదులో ఆకుకూరలు కూరగాయలు తీసుకోవాలి అన్నారు. వీటివల్ల తల్లులతోపాటు పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందన్నారు. చిన్నారులకు బొమ్మలతో, రంగులతో కూడిన అక్షరాలు నేర్పించాలి అన్నారు. గర్భవతులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాలలో ఇస్తున్న పోషకాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని అన్నారు. చిన్నపిల్లలకు వేడివేడిగా భోజనం వండి తినిపించాలి అన్నారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ తస్లీమ్ అంగన్వాడీ టీచర్లు నాగమణి, సునీత, వెంకటలక్ష్మి హెల్పర్లు రమాదేవి సుజాత సరస్వతి ఆశ వర్కర్లు రాధమ్మ, స్వర్ణ రేఖ మహిళలు చిన్నారులు ఉన్నారు.

## దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలి



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 28 . (నంది పత్రిక ):** నంద్యాల జిల్లాలో దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ (స్వాభి మాన్ )ఏర్పాటు చేయాలని డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి డిమాండ్ చేశారు. కాకినాడ, తూర్పు గోదావరి, అనంతపురం, మరియు అనేక జిల్లాలలో త్రివ్యాంగులకు ప్రతి నెల మూడవ శుక్రవారం దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ ( స్వాభిమాన్ ) కార్యక్రమం ఏర్పాటు చేసి దివ్యాంగుల సమస్యలను వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమస్యలను పరిష్కరిస్తున్నారని అదేవిధంగా నంద్యాల జిల్లాలో కూడా దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించాలని దీనివల్ల నంద్యాల జిల్లా వ్యాప్తంగా దూర ప్రాంతాల నుండి దివ్యాంగులు తమ సమస్యలను చెప్పుకోవడానికి వీలుంటుందని అలాగే నంద్యాల జిల్లాలో దివ్యాంగుల అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయాలు ఉండాలని, దీనివలన దివ్యాంగులకు సుదూర ప్రాంతాల ప్రయాణం చేయకుండా సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.దివ్యాంగులకు సంబంధించి ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కారం అవుతాయని ప్రస్తుతం ఉమ్మడి జిల్లా ఎడి కార్యాలయము 72 కిలోమీటర్లు దూరంలో ఉందని దివ్యాంగులు అక్కడికి వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమస్యను ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ కి మెమరాండం అందించారు.ఈ కార్యక్రమంలో డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సభ్యులు హుస్సేన్ వలి, వెంకటసుబ్బయ్య మరియు సాక్ష్యం సేవా కేంద్ర ప్రముక్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నంది కథనానికి స్పందన

# స్పందిస్తున్న దాతలు





నంది
చిన్నదేవలాపురం గ్రామస్తుడు
బ్లడ్ క్యాన్సర్ కు గురైన డిగ్రీ విద్యార్థి
బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న విద్యార్థి

**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 28:** బ్లడ్ క్యాన్సర్ కు గురైన డిగ్రీ విద్యార్థి అన్న శీర్షికన నంది పత్రికలో సోమవారం వెలువడిన కథనంపై దాతలు స్పందిస్తున్నారు. క్యాన్సర్ వ్యాధికి గురై ప్రస్తుతం చెన్నై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అడ్డాకుల కార్తీక్ కథనం పలువురిని స్పందింపజేసింది. ఈ విషయంలో మానవతావాదులు, పలువురు అధికారులు స్పందించారు. బాధిత కుటుంబానికి ఉడతా భక్తి సాయంగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. నంది పత్రికలో కథనం చదివిన వెంటనే తహసిల్దార్ పద్మావతమ్మ 2000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి పంపించారు. ఏ కోడూరు కు చెందిన మన్నే కుమార్ 2000 సాయాన్ని పంపించారు. బండి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు మౌలాలి 2000 రూపాయలు, ప్రసాద్ 2000 రూపాయలు రామ తులసి వెయ్యి రూపాయలు, శివరామకృష్ణ చారి వేయి రూపాయలు ఇలా ఒక్కొక్కరు కార్తీ కుటుంబానికి వాట్సాప్ ద్వారా నేరుగా ఆర్థిక సహాయం అందించారు. కళాశాలలో చదివిన పూర్వపు విద్యార్థులు, సన్నిహితులు కార్తీ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తూ అండగా నిలుస్తున్నారు. ఈ విషయంపై కళాశాల లెక్చరర్లు ప్రసాద్, శివరామకృష్ణ చారి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడంలో తమ వంతు సహకారం అందజేస్తున్నారు. కార్తీక్ పేరిట ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్ తయారు చేయించి క్యాన్సర్ తో బాధపడుతున్న పేద విద్యార్థికి విరాళాలు సేకరించేందుకు కార్తీక్ మిత్ర బృందం ప్రయత్నాలు చేస్తూ ఉంది. బ్లడ్ క్యాన్సర్ తో పోరాడుతున్న కార్తీక్ అనే డిగ్రీ విద్యార్థి కథనాన్ని నంది పత్రికలో ప్రసారం చేయడం వల్ల దాతలు ఆదుకుంటున్నారని, ఈ విషయాన్ని వెలుగులోకి తెచ్చిన నందిపత్రికకు బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉంది.

## విశాఖలో వైద్య విద్యార్థిని శ్రావణి ఆత్మహత్య

విశాఖపట్నం నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఉన్నత చదువుల కోసం నగరానికి వచ్చిన ఓ వైద్య విద్యార్థిని తన జీవితాన్ని అర్ధాంతరంగా ముగించింది. ఆంధ్రా మెడికల్ కాలేజీ (ఏఎంసీ)లో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రావణి (22) అనే యువతి సోమవారం ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళితే, హైదరాబాద్‌కు చెందిన శ్రావణి విశాఖ ఏఎంసీలో పీజీలో చేరింది. నగరంలోని త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చినవాల్తేరులో ఓ ఇంట్లో అద్దెకు ఉంటోంది. సోమవారం ఉదయం ఆమె తన గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది.

## అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలో కళాశాలల హాస్టల్ పై చర్యలు తీసుకోండి

**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 28 . (నంది పత్రిక ):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించడం జరిగింది. జిల్లా కన్వీనర్ నరసింహ మాట్లాడుతూ నగరంలో పలు పాఠశాలలో కళాశాలలో కు అనుబంధంగా పలు హాస్టల్లో నిర్వహిస్తున్నారు. వాటికి ఎటువంటి అనుమతులు లేకుండా కనీస వసతులు కల్పించకుండా విద్యార్థులను మానసిక శోభకు గురి చేస్తున్నారు.ఒక గదిలో ఆరేడు మంది విద్యార్థులను ఉంచి విద్యార్థులను ఒక ఖైదీల లాగా బంధించి విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తూ తల్లిదండ్రుల నుండి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారు భవనా లకు అనుమతులు లేకుండా సరైన వెంటిలేషన్ ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకుండా నిర్వ హిస్తున్న హాస్టల్లో వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరడం జరి గిందని తెలిపారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు అధికారులు అప్పటికప్పుడు స్పందిస్తూ తీసుకునే చర్యలు కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్ర మంలో బాగ్ కన్వీనర్మనీష్ నాయుడు నగర సహాయ కార్యదర్శి సాయి,చైతన్య పాల్గొ న్నారు.



## భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా నివాళులు, పాలాభిషేకం.

**ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమైన నిర్ణయాలు**

**ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి**

**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 28 . (నంది పత్రిక ):** నంద్యాల: భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా డి వై ఎఫ్ ఐ, ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో స్థానిక డీగ్రీ కళాశాల మైదానంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. దేశం కోసం 21 సంవత్సరాలకే ప్రాణ త్యాగం చేసిన గొప్ప నాయకుడు భగత్ సింగ్ ఆయన ఆశయాల కోసం యువత కలిసికట్టుగా ముందుకు రావాలని అదేవిధంగా విద్యార్థులు యువకులు చెడు మార్గాలు పట్టకుండా దేశం బాగు కోసం అడుగులు వేయాలని వారిని కోరుతున్నామని అన్నారు. అనంతరం భారత ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై పలు అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఆర్.నాయక్, డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి శివ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన హక్కు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరుకు తన ఓటు హక్కును కాపాడుకునే అవకాశం కల్పించాలని, పారదర్శకతను పాటించాలని, ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని ఎస్ఐఆర్ ప్రక్రియలో అనుసరిస్తున్న విధానాలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉన్నాయని డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ అభిప్రాయపడుతున్నాయి. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ప్రజల విశ్వాసాన్ని కాపాడాలని, ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఈ నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నాయి. అనంతరం పట్టణంలో ఉన్నా భగత్ సింగ్ విగ్రహంకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ సహాయ కార్యదర్శి రాఘవ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, చిన్న కులయప్ప, ఆంజనేయులు, రవి,ఎస్ ఎఫ్ ఐ నగర కార్యదర్శి శివకుమార్, మున్నాఫ్, నాయకులు నాగార్జున, వరుణ్, తేజ, పాల్గొన్నారు.



## రబీకి 450 క్వింటాళ్ల పప్పు శనగ విత్తనాలు మంజూరు.



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 28 ( నంది పత్రిక )** నంద్యాల మండలం లో రబీ 2026 సంవత్సరానికి గాను 450 క్వింటాళ్ల పప్పు శనగ విత్తనాలు మంజూరు అయినవనీ నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల మండలంలో రబీ కాలంలో పలు గ్రామాల్లో పప్పు శనగ సాగు చేస్తారని, మండలంలో 477 హెక్టార్ల సాధారణ విస్తీర్ణం ఉన్నదని , ఇందుకు గాను ప్రభుత్వం 35% రాయితీ పై శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పప్పు శనగ పూర్తి ధర: 9000/- క్వింటాలుకు, రాయితీ: 3150/- క్వింటాలుకు, రైతు వాటా: 5850/- క్వింటాలుకు. ప్రతి రైతుకు వారి విస్తీర్ణంకు అనుగుణంగా ఒక బస్తా నుండి గరిష్టంగా 10 బస్తాలు అనగా 5 ఎకరాల వరకు ఇవ్వబడినని, కావున రైతులు వారి రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నంద్యాలలో 'ప్రపంచ రేబీస్ దినోత్సవం' పోస్టర్ ఆవిష్కరణ




**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 28 ( నంది పత్రిక )** ప్రపంచ రేబీస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నశీద్యాల జిల్లా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శారద బాయి, జిల్లా సర్వేలెన్స్ అధికారి డాక్టర్ యస్. అశ్రుఫ్ ఆలీ , జిల్లా "ప్రపంచ రేబీస్ దినోత్సవం - 2026" పోస్టర్ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డాక్టర్ ప్రసన్న లక్ష్మీ, డి పి యమ్ ఓ అధికారి డాక్టర్ శ్రీనివాసులు మరియు డాక్టర్ శ్రీజ ఇతర వైద్యులు మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. "కలిసి ఉంటే మరింత బలం" అనే నినాదంతో రేబీస్ వ్యాధిపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రేబీస్ వ్యాధి నివారణ, కుక్కలు మరియు తదితర జంతువుల కాటు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండటం, కుక్క కరిచిన వెంటనే గాయాన్ని సబ్బు మరియు నీటితో శుభ్రంగా కడిగి, ఆలస్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ వైద్యసంస్థను సంప్రదించి అవసరమైన యాంటీ రేబీస్ వ్యాక్సిన్ మరియు వైద్య చికిత్స పొందాలని అధికారులు సూచించారు. "రేబీస్‌ను నివారించవచ్చు అవగాహనతో ప్రాణాలను కాపాడవచ్చు" అనే సందేశంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులు పిలుపునిచ్చారు.

## పొడి చెత్త ఇవ్వండి.. లక్కీ డ్రా కూపన్లు గెలవండి :

### ఎంపీడీవో మహబూబ్ దౌలా



**మహానంది, సెప్టెంబర్ 28 (నంది పత్రిక):-** మహానంది మండలంలోని ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలోని పొడి చెత్తను పంచాయతీకి అందించి, లక్కీ డ్రా కూపన్లు పొందాలని ఎంపీడీవో మహబూబ్ దౌలా పిలుపునిచ్చారు. సోమవారం మహానంది మండలం తమ్మడపల్లె గ్రామంలోని 'చెత్త నుండి సంపద తయారీ కేంద్రం' వద్ద మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, హరిత రాయబారులకు వర్మీ కంపోస్ట్ ఉత్పత్తిపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఘన వ్యర్థాల నిర్వహణ, తడిపొడి చెత్త వేరు చేసే బిన్ బాగ్ విధానం, వర్మీ కంపోస్ట్ తయారీ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. రానున్న దసరా పండుగను పురస్కరించుకొని అక్టోబర్ 1వ తేదీన పంచాయితీలలో ప్రజల భాగస్వామ్యంతో 'దసరా ధమాకా- స్వచ్ఛ రథం' కార్యక్రమం గురించి వివరించారు. స్వచ్ఛ రథం వాహనం ద్వారా సిబ్బంది ప్రతి ఇల్లూ తిరిగి పొడి చెత్తను సేకరిస్తారని, అలాగే పరిశుభ్రత ప్రాముఖ్యతపై ప్రజలకు ప్రత్యక్షంగా అవగాహన కల్పిస్తారని సూచించారు. గ్రామాల్లో పొడి చెత్తను పంచాయతీకి అందించిన వారికి లక్కీ డ్రాలో పాల్గొనడానికి ప్రత్యేక కూపన్ అందజేస్తామని ఎంపీడీవో వెల్లడించారు. ఈ వినూత్న అవకాశాన్ని గ్రామస్తులందరూ వినియోగించుకుని తమ ప్రాంతాన్ని స్వచ్ఛంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో భార్గవి లత, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,హరిత రాయబారులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం జాషువా ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

### మాజీ ఎమ్మెల్సీ ఏఐసీసీ సభ్యులు సుధాకర్ బాబు



**కర్నూలు సిటీ నంది పత్రిక** గుర్రం జాషువా ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్సీ ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు అభిప్రాయపడ్డారు. కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 11 గంటలకు మహాకవి, సామాజిక చైతన్యవాది గుర్రం జాషువా 131వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ బాబు మాట్లాడుతూ.. గుర్రం జాషువా తన రచనల ద్వారా సమాజంలో నెలకొన్న అసమానతలు, వివక్ష, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను ప్రశ్నించారని అన్నారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం, సమానత్వం, మానవతా విలువల కోసం తన సాహిత్యాన్ని ఒక సామాజిక ఉద్యమంగా మలిచారని సుధాకర్ బాబు పేర్కొన్నారు. అనంతరం సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష మాట్లాడుతూ జాషువా "గబ్బిలం" వంటి రచనలు సామాజిక చైతన్యానికి ప్రతీకలుగా నిలిచాయని, ఆయన సాహిత్యం నేటి తరాలకు కూడా స్ఫూర్తినిస్తోందని అన్నారు. కుల, మత, ఆర్థిక వివక్షలకు తావులేని సమసమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహాకవి గుర్రం జాషువా ఆశయాలను, మానవతా సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు కె బాబు రావు, కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ని బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి ఎం సుంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు సయ్యద్ నవీద్, జాన్ సదానందం, యూ శేషయ్య వార్డు ఇన్చార్జి షేక్ షబ్బీర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య నంద్యాల జిల్లా అధ్యక్షుడిగా నరసింహమూర్తి ఏకగ్రీవ ఎన్నిక



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 28 ( నంది పత్రిక )** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య నంద్యాల జిల్లా అధ్యక్షుడిగా నరసింహమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా బ్రాహ్మణ సమాజ సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేయాలనే ఉద్దేశంతో నూతన జిల్లా అధ్యక్షుడిగా ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమాఖ్య ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సమాఖ్య సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నంద్యాల జిల్లాలోని బ్రాహ్మణ కుటుంబాల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. బ్రాహ్మణుల విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరినీ కలుపుకుని సమాఖ్యను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. నరసింహమూర్తి ఏకగ్రీవ ఎన్నికపై సమాఖ్య నాయకులు, సభ్యులు, బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఆయన నాయకత్వంలో నంద్యాల జిల్లాలో బ్రాహ్మణ సంక్షేమ కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ పత్రిక సమావేశంలో పాల్గొన్న వారు రాష్ట్ర కమిటీ సభ్యులు విశ్వనాథ్, నవీన్, జిల్లా కార్యదర్శి పురాణం సాయికిరణ్, ముల్లంగి కుమార్, గాదిరాజు దత్తాత్రేయ శర్మ, రవితేజ శర్మ, నందన శర్మ, శ్రీవత్సవ, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో ఘనంగా అంగన్వాడి ఉత్సవాలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 28 నంది పత్రిక** అంగన్వాడి ఉత్సవాల్లో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలో సోమవారం నాడు 2,3,4,5,6,7,8,10 14 16 23 కేంద్రాలలో అంగన్వాడి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ దస్తగిరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పైన తెలిపిన కేంద్రాల్లో సెప్టెంబరు 25,26 మరియు 28 తేదీలలో వరుసగా మూడు రోజులు అంగన్వాడి ఉత్సవాలు జరిగాయని కేంద్రాల్లోపౌష్టికాహార ప్రత్యక్ష ప్రదర్శన పోషక ఆహారం తల్లులకు పోషకాహారం గురించి అంగన్వాడీ కేంద్రాల్లో అందించే సేవలు మరియు అంగన్వాడి నుండి తల్లులకు మరియు పిల్లలకు అందించే పౌష్టికాహారం 3 నుండి 6 సంవత్సరంల పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య మరియు మధ్యాహ్న భోజనంగురించి తెలిపినట్లు అనంతరం గర్భవతులను తల్లులను సన్మానించామన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు మరియు తల్లులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నివారణపై మున్సిపల్ కమిషనర్ తనిఖీలు



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 28 (నంది పత్రిక )** పట్టణంలో ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న సోమవారం పలు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్ల నిల్వ, వినియోగాన్ని పరిశీలించి, నిషేధిత ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేందుకు చర్యలు చేపట్టారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వ్యాపారులు నిబంధనలు పాటించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగంపై మున్సిపల్ అధికారులు నిరంతర తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. తనిఖీల్లో మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు విక్రమ్, శానిటేషన్ సూపర్‌వైజర్లు లక్ష్మీనారాయణ, శివప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించకుండా అణచివేతా?

### ప్రభుత్వం తీరుపై నాగార్జున రెడ్డి ఆగ్రహం



**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 28 (నంది పత్రిక):** ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకుండా ఉక్కుపాదం మోపుతోందని మాజీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఆరోపించారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు రావాల్సిన ఐఆర్, పీఆర్సీ నోషనల్ ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు, జీవో 11 రద్దు, ఐదు డీఏలు తదితర బకాయిలను ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఉద్యోగులు శాంతియుతంగా నిరసన చేపడుతుంటే పోలీసులు లాఠీచార్జి చేయడం, మహిళలను ఈడ్చుకెళ్లడం, పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం, కేసులు నమోదు చేయడం బాధాకరమన్నారు. ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఒకే నోటిఫికేషన్ ద్వారా 1.34 లక్షల ఉద్యోగాలకు నిరుద్యోగులకు అవకాశం కల్పించడంతో పాటు, ఉద్యోగాల్లో చేరిన వారిని మూడేళ్లలో రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించి అమలు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల సమస్యలపై ప్రభుత్వం చర్చలు జరపాలని నాగార్జున రెడ్డి కోరారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏలు మంజూరు చేయడంతో పాటు 12వ పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ)ను నియమించాలని, తక్షణమే మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని ఏపీ ఉద్యోగుల సంఘం జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు డిమాండ్ చేసినట్లు తెలిపారు.

## కమ్యూనిటీ భాగస్వామ్యంతో అంగన్వాడి ఉత్సవం ముగింపు

### త్రివర్ణ కాలనీ అంగన్వాడి కేంద్రం01లో మూడో రోజు కార్యక్రమాలు



**డోన్ : నందిపత్రిక సెప్టెంబర్ 28**త్రివర్ణ కాలనీ అంగన్వాడి కేంద్రం నంబర్01లో అంగన్వాడి ఉత్సవం మూడో రోజు కార్యక్రమాలను కమ్యూనిటీ భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం తల్లులకు ఈసీస్ , ప్రీస్కూల్ విద్య, టీకాల ప్రాధాన్యత, పిల్లల ఆరోగ్యం, పోషకాహారంపై అవగాహన కల్పించారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాహారాన్ని ప్రతిరోజూ అందించాలని సూచించారు. చిరుధాన్యాలు, పప్పుదినుసులు, ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, పాలు, పండ్లను రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు అందిస్తున్న ప్రీస్కూల్ విద్య, పోషకాహారం, ఆరోగ్య సేవలు, తల్లులకు అందిస్తున్న వివిధ సేవలను వివరించారు. ఈ సందర్భంగా ఆరోగ్యవంతమైన తల్లి ఆరోగ్యవంతమైన బిడ్డఆరోగ్యవంతమైన సమాజం లక్ష్యంగా అంగన్వాడి కేంద్రాలు, తల్లిదండ్రులు, ఆరోగ్య సిబ్బంది, కమ్యూనిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం ధనలక్ష్మి, అంగన్వాడి టీచర్ కవితాబాయి, ఆయా తహరున్నిసాబీ, నాగమణి, ఆశా కార్యకర్తలు శాంత, కృష్ణవేణి, చిన్నారుల తల్లులు, స్థానికులు పాల్గొన్నారు.

## టి. నరసింహా రెడ్డి సబ్ - యూనిట్ ఆఫీసర్ పదవీ విరమణ సన్మానం



**కాశినాయన,సెప్టెంబర్ 28 (నంది పత్రిక):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నరసాపురంలో 28/9/2026న డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ పుష్ప అధ్యక్షతన వారి వైద్య సిబ్బంది తరపున టి. నరసింహా రెడ్డిని ఘనంగా దుశ్శాలువతో సత్కరించి, పూలదండలతో అలంకరించి సన్మానించడం జరిగింది. ఇందులో భాగంగా డిప్యూటీ డీఎం&హెచ్ఓ మల్లేష్, ఎక్స్ డిప్యూటీ డీఎం&హెచ్ఓ మార్కారెడ్డి, బి.కోడూరు వైద్యాధికారులు వినీత్ కుమార్ రాజు, ఉదయకుమార్ రాజు, వారి వైద్య సిబ్బంది, కలసపాడు వైద్యాధికారి సాయితేజ, వారి వైద్య సిబ్బంది, టేకూరుపేట వైద్యాధికారులు, వారి వైద్య సిబ్బంది టి. నరసింహా రెడ్డి వైద్య ఆరోగ్య సేవలను కొనియాడారు. హెచ్ఈఓ సుబ్బారాయుడు, హెల్త్ సూపర్‌వైజర్ బాలయ్య, వారి సిబ్బంది అందరూ కూడా సహకరించి నరసింహా రెడ్డి పదవీ విరమణ సన్మానాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా నుంచి వచ్చిన అధికారులు రమేష్ రెడ్డి, గణాంకాల అధికారి, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి జి. వెంకట రెడ్డి, డీపీఎంఓ నారాయణ సార్ ముఖ్యంగా హాజరయ్యారు. నరసాపురం గ్రామ అభివృద్ధికి, ప్రజలకు సేవలు అందించేందుకు అన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు ఉచితంగా స్థల దాతలుగా ఉన్న దివంగత నేత కర్ణాటి శివా రెడ్డి కుమారుడు, ప్రస్తుత యువ నాయకుడు కర్ణాటి వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నరసింహా రెడ్డి సేవలను కొనియాడారు.

## విద్యార్థులకు మండల స్థాయి వక్తృత్వ మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహణ



**మర్రిపాడు సెప్టెంబర్ 28నంది పత్రిక :** భారత ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మర్రిపాడు మండలం లోని పాఠశాలల్లో 6 నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు మర్రిపాడు మండల స్థాయి వక్తృత్వ మరియు చిత్రలేఖన పోటీలు మర్రిపాడు ఉన్నత పాఠశాల నందు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో చిత్రలేఖనం కేటగిరి-1 నందు మర్రిపాడు కేజీబీవీ విద్యాలయంకు చెందిన లక్ష్మీ కీర్తన మొదటి స్థానం,నందవరం మోడల్ స్కూల్ కు చెందిన సాహితీ శ్రీ ద్వితీయ స్థానం,క్యాటగిరి -2 నందు నందవరం మోడల్ స్కూల్ కు చెందిన వైష్ణవి మొదటి స్థానం,దివ్య వైష్ణవి ద్వితీయ స్థానం సాధించారు. వక్తృత్వ పోటీ క్యాటగిరి-1 నందు నందవరం మోడల్ స్కూల్ కు చెందిన గోపి ప్రియ చౌదరి మొదటి స్థానం,చిలకపాడు ఉన్నత పాఠశాల చెందిన యశస్విని ద్వితీయ స్థానం,కేటగిరి-2 నందు చిలకపాడు ఉన్నత పాఠశాలకు చెందిన హర్షవర్ధన్ మొదటి స్థానం,నందవరం మోడల్ స్కూల్ కు చెందిన వాసశ్రీ ద్వితీయ స్థానం సాధించి అక్టోబర్ 1వ తేదీ నెల్లూరులో జరిగే జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి-2 ధనలక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రజాసేవ,అభివృద్ధి,దేశ నిర్మాణం మరియు వికసిత్ భారత్-2047 లక్ష్యానికి సంబంధించి ఆలోచనలు,సృజనాత్మకత,ఆకాంక్షలను వ్యక్తపరచేందుకు భారత ప్రభుత్వం వారు సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థినులకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన.

**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 28 (నంది పత్రిక):**రుద్రవరం లోని కస్తూరిబా గురుకుల పాఠశాల విద్యార్థినులకు సోమవారం ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అధికారి సుమతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు సేంద్రీయ వ్యవసాయం, సహజ పద్ధతులు, పంటల సాగులో సేంద్రియ ఎరువుల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సేంద్రీయ వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన పంటలు పండించడంతో పాటు, నేల సారాన్ని కాపాడుకోవచ్చని అధికారులు విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు,సిబ్బంది పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

## భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి - సిపిఎం




**కర్నూలు సిటీ నంది పత్రిక** భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. సోమవారం కల్లూరు మండల తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం కల్లూరు మండలం కమిటీ ఆధ్వర్యంలో నాయకులు మధు అధ్యక్షతన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలతో ప్రజాస్వామ్యానికి ప్రమాదం వచ్చిందని తెలిపారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి చెదలు పట్టిందనీ ఆయన తెలిపారు. ముగ్గురు ఎన్నికల అధికారులలో మిగిలిన ఇద్దరు చెప్పిన ఏ విషయాన్ని జ్ఞానేష్ కుమార్ వినలేదని, ఏకపక్షంగా 13 కోట్ల ఓట్లను తొలగించారని పేర్కొన్నారు. 14 సార్లు క్యాబినెట్ సెక్రటరీకి లేక రాసినా స్పందించలేదనీ ఇంత నిస్సిగ్గుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జ్ఞానేష్ కుమార్ ని వెనకేసుకుని రావడం దుర్మార్గమని ఆయన ఘాటుగా విమర్శించారు. జ్ఞానేష్ కుమార్ అనే వ్యక్తి ప్రజాస్వామ్య వ్యవస్థకు పనికిరాడు సీఈసీగా తొలగిస్తే తప్ప ప్రజాస్వామ్యం బతకదనీ, గతంలో ఎన్నికలు జరిగిన పశ్చిమబెంగాల్లో 17 లక్షల ఓట్లు తొలగించి ఎన్నికలు పూర్తయిన తర్వాత వాటిని కొనసాగించారని ఇది అక్కడికి ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపిందనీ ఆయన తెలిపారు. ప్రధాని మోడీ, అమిత్ షా ఆదేశాలతో జ్ఞానేష్ కుమార్ భారత ఎన్నికల వ్యవస్థను పూర్తిగా దెబ్బ తీశారని తొలుత సీఈసీ ఎంపిక కమిటీలో ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగించి క్యాబినెట్ ర్యాంకు మంత్రిని పెట్టారనీ అనంతరం ఎన్నికల వ్యవస్థను నాశనం చేశారనీ తెలిపారు. ఓట్లు తగ్గించే విధంగా సాఫ్ట్వేర్ను తయారుచేసి సిఈసీని తన గుప్పెట్లో పెట్టుకుని రాష్ట్ర అధికారులు కూడా ఏమి చేయలేని విధంగా డేటా మొత్తాన్ని మోడీ అమిత్ షా చేతిలో పెట్టాడని ఓటర్ల డేటాబేస్ క్రమంగా కేంద్రీకృతం కావడం రాష్ట్ర నియోజకవర్గాల్లో చట్టబద్ధమైన అధికారుల ప్రమేయంపై ఆంక్షలు విధించడం వంటి విషయాలను ఆ ఇద్దరు కమిషనర్లు ప్రత్యేకంగా ఎత్తి చూపినప్పటికీ జ్ఞానేశ్ కుమార్ వాటిని పెడచెవిని పెట్టాడని, ఇప్పటివరకు సర్ ప్రక్రియపై తాము చెప్పిందే నిజమైందని ఆయన తెలిపారు. సర్ ప్రక్రియను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పార్టీ మండల కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ భారత ఎన్నికల వ్యవస్థపైనే ప్రజలకు నమ్మకం లేకుండా చేసిన జ్ఞానేష్ కుమార్ ఎన్నికల ప్రధాన అధికారిగా ఉండరాదని ఏమాత్రం అర్హత లేని ఆయన తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పందిపాడు శీను,షేక్షావలి, భాస్కర్, రాజు, రాజశేఖర్, కోటి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె.సుధాకర్ రెడ్డి



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 28 ( నంది పత్రిక )** సమగ్ర శిక్షా అభియాన్ నంద్యాల జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ (ఏపీసీ) గా బాధ్యతలు స్వీకరించిన కె. సుధాకర్ రెడ్డి, నంద్యాల మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా చార్జ్ తీసుకున్న సందర్భంగా ఆయన మంత్రి ఎన్ఎండి ఫరూక్, యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్లకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు సుధాకర్ రెడ్డి కి అభినందనలు తెలియజేస్తూ, జిల్లాలో సమగ్ర శిక్షా అభియాన్ ద్వారా విద్యాభివృద్ధికి, పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. విద్యారంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పకడ్బందీగా ముందుకు తీసుకెళ్లాలని అన్నారు

## కర్నూలు నగరంలో అంగన్వాడీల మహోత్సవం

### అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిగెల మురళీకృష్ణ



**కర్నూలు సిటీ నందిపత్రిక** భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా కర్నూలు నగరంలోని గీతా ముఖర్జీ నగర్ పరిధిలో అంగన్వాడీల మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ అంగన్వాడీల జిల్లా కన్వీనర్, కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిగెల మురళీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీతా ముఖర్జీ నగర్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు 130082, 130083, 130084లను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పోషకాహారం సక్రమంగా అందుతున్నదా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా అనే విషయాలను అంగన్వాడీ సిబ్బంది, లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పోషకాహారం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు, కేంద్రాల్లో ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారం మరియు సంక్షేమ పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించడమే అంగన్వాడీల మహోత్సవం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా చేరేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం బీజేపీ పార్టీ ఎస్టీ మోర్చా కర్నూలు జిల్లా అధ్యక్షులు ఆవుల రమేష్,మహిళా మోర్చా నాయకురాలు శ్రీమతి జయ సంగీతా,కర్నూలు రూరల్ మండల అధ్యక్షులు రవి కుమార్ యాదవ్,బాష,షేక్ మాబాషా మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరితో సంబంధం లేకపోయినా అందరికీ అండగా నిలుస్తున్న కోడుమూరు మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ

**కర్నూలు సిటీ నందిపత్రిక** రోడ్డు ప్రమాదంలో గాయపడిన ధూళిపాల బాల వెంకట గోపిని పరామర్శించిన పరిగెల మురళీకృష్ణ పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణానికి చెందిన ధూళిపాల బాల వెంకట గోపి రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం గురించి ఆయన కుటుంబ సభ్యులు బీజేపీ నేత, కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు పరిగెల మురళీకృష్ణ కి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పరిగెల మురళీకృష్ణ వెంటనే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ధూళిపాల బాల వెంకట గోపి ని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోపి కి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. ప్రాంతం, ఊరు అనే తేడా లేకుండా ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్న పరిగెల మురళీకృష్ణ సేవాభావాన్ని పలువురుఅభినందించారు.



## రుద్రవరం మండలంలో అభివృద్ధి పనులకు 3 కోట్ల 45 లక్షల నిధులు మంజూరు



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 28 (నంది పత్రిక):** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో రుద్రవరం మండలంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు జి రాంజీ పథకం కింద రూ3 కోట్ల 45 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు పంచాయతీరాజ్ ఏఈ కమల్ సాహెబ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ 3.0 పల్లె పండగ మూడవ విడతగా జి రాంజీ పథకం కింద నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాలలో సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు త్వరలోనే మొదలుపెట్టడం జరుగుతుందని ఏఈ తెలిపారు.

## 28,32 వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి,

### ఏపీ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ



**కర్నూలు సిటీ నందిపత్రిక** కల్లూరు అర్బన్ 28 వ వార్డ్ లక్ష్మీపురం , పందిపాడు గ్రామాలలో మరియు 32 వ వార్డు ముజఫర్ నగర్ లలో పలు అభివృద్ధి పనులలో భాగంగ రూ 2 కోట్ల 20 లక్షల నిధులతో కమ్యూనిటీ హాల్ ప్రారంభం , సిసి రోడ్డు పనులు, మరియు రోడ్డు వైడింగ్ పనులకు భూమి పూజ చేసి, శిలఫలకాలను ఆవిష్కరించిన పాణ్యశీ నియోజకవర్గం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి , మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ మరియు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు వార్డు నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పీజీఆర్ఎస్ అర్జీలపట్ల అధికారులు వెంటనే స్పందించాలి..!

### జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీమీనా



**కడప బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 28 నంది పత్రిక :** ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత, పారదర్శకతతో పాటు ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని.. అర్జీల.పట్ల అధికారులు వెంటనే స్పందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీమీనా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సభాభవన్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీమీనా.. డిప్యూటీ కలెక్టర్లతో కలిసి ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం అధికారులతో జేసీ మాట్లాడుతూ.. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్న తర్వాతే తగిన పరిష్కారం చూపాలని సూచించారు. అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. పిజిఆర్ఎస్ వ్యవస్థపై అధికారులు పారదర్శకంగా వ్యవహరిస్తూ.. ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలన్నారు. ప్రజల్లో పీజీఆర్ఎస్ ద్వారా పరిష్కరించిన ఫిర్యాదులపై ప్రజల అభిప్రాయం ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పీజీఆర్ఎస్ ఫీడ్బ్యాక్ క్యూఆర్ కోడ్లను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. అలాగే ప్రజలు తమ ఫిర్యాదుల స్థితిగతులను టోల్ఫ్రీ నంబర్ 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. తహసీల్దార్లు, శాఖాధిపతులు, పీజీఆర్ఎస్ సిబ్బంది ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి "గ్లోబల్ హార్టికల్చర్ హబ్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..జిల్లాలోని హార్టికల్చర్ క్లస్టర్ల నుంచి అధిక సంఖ్యలో రైతులు మదనపల్లె కార్యక్రమానికి హాజరుకానున్న నేపథ్యంలో, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేసీ సూచించారు. రైతులను సురక్షితంగా కార్యక్రమ ప్రాంగణానికి తీసుకెళ్లడం, తిరిగి స్వస్థలాలకు చేర్చడం వరకు సంబంధిత ఇన్చార్జి అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు. రైతులకు తాగునీరు, ఆహారం, ఇతర మౌలిక సదుపాయాల్లో ఎలాంటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. వాహనాల రాకపోకలు, రైతుల సమీకరణ, సమయపాలనలో సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి పట్టణ నూతన కమిటీ ఎన్నిక.



**నందికొట్కూరు సెప్టెంబర్ 28(నంది పత్రిక )** నందికొట్కూరు పట్టణంలో ఏబియం పాలెం నందు సోమవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కాటేపోగు జాన్ మాదిగ ఆధ్వర్యంలో చలో అమరావతి సమయత సదస్సులో భాగంగా ఎమ్మార్పీఎస్ నూతన పట్టణ కమిటీ ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ సీనియర్ జిల్లా నాయకులు విజ్జి మాదిగ, రామకృష్ణ మాదిగ, ప్రేమ్ రాజ్ మాదిగ, పరిమళ రాజ్ మాదిగ హాజరయ్యారు. కార్యక్రమానికి ముందుగా ఏబీయం పాలెం చెందిన మాదిగ ప్రజలు యువకులు కాటేపోగు జాన్ మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు జిల్లా నాయకులకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కమిటీ హాల్ నందు సమావేశమై జాన్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి నూతన పట్టణ కమిటీని ప్రజల సమక్షంలో ఎన్నుకున్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ సీనియర్ జిల్లా నాయకులు రామకృష్ణ మాదిగ, సగ్గేలా విజ్జి మాదిగ, మండల అధ్యక్షుడు కాటే పోగు జాన్ మాదిగ లు మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు స్థాయిలో జీవనాన్ని కొనసాగిస్తున్న మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలను ఏకతాటిపై నడిపించి విద్య ఉద్యోగ వైద్య, రాజకీయ రంగాలలో తగిన ప్రాధాన్యత గౌరవప్రదంగా దక్కేల ప్రభుత్వంపై పోరాటాలు చేసిన మాదిగల జాతి ముద్దుబిడ్డ మహనీయులు మందకృష్ణ మాదిగని వారు కొనియాడారు. ఎస్సీ వర్గీకరణే సాధనమే ధ్యేయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై సుదీర్ఘ పోరాటాలు చేసి ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వాలు అమలు చేయడంతో మాదిగ మాదిగ ఉపకులాలకు చెందిన ప్రజలు ఉద్యోగ అవకాశాలు దక్కాయి అంటే ఆ ఘనత మందకృష్ణ మాదిగ దక్కుతుందని పేర్కొన్నారు. మాదిగ మాదిగ ఉపకులాల ప్రయోజనాల కోసం జరగబోయే భవిష్యత్తు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని, వచ్చే నెలలో అమరావతి నందు జరిగే కార్యక్రమానికి భారీ ఎత్తున ఎమ్మార్పీఎస్ నాయకులు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం పట్టణ నూతనకమిటీ ని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులుగా కాటేపోగు ప్రమోద్, అధికార ప్రతినిధిగా కె రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా నవీన్ మరియు మిగతా 8 మంది సభ్యులను ఉపాధ్యక్షులు కార్యదర్శులుగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ఎంఎస్పి పట్టణ నూతన కమిటీలో అధ్యక్షులుగా తిక్క స్వామి, అధికార ప్రతినిధిగా అంబ్రేజ్ బాబు, ప్రధాన కార్యదర్శి కే రాజు, ఎస్ రాజేష్ లను ఎన్నుకోగా మిగిలిన వారిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏబీయం పాలెం సంఘ పెద్దలు గానేట్ మహేష్, పెద్దన్న, రాజా, నాగేశ్వరరావు, దేవదానం కుమార్ రాజా,మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి కూటమి పాలనలో దళితుల మారణకాండ - బిబహుజన్ సమాజ్ పార్టీ




**కర్నూలు సిటీ నందిపత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన 27 మంది దళిత వ్యక్తుల హత్యలపై నేటికి సరైన న్యాయం అందలేదు ఇందలి బాధ్యులుపై ఎటువంటి చట్టపరమైన చర్యలు లేకపోవడాన్ని ఖండిస్తూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమార్ పిలుపు మేరకు కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద దళితుల మారణకాండ మహా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా ఇంచార్జి గాడి అరుణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు రామలింగయ్య హాజరయ్యారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళితుల హత్యలకు కారకులైన వారిని చట్టపరంగా శిక్షించాలని అధికార కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో దళిత కుటుంబాలపై మారణకాండ సృష్టిస్తుందని రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగం నడుస్తుందని దాని ఫలితంగా రాష్ట్రంలో 27 మంది దళితులు హత్య చేయబడ్డారని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి మానుకోవాలని తక్షణమే బాధితులకి జరిగిన అన్యాయానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు, ఒక్క కర్నూల్ జిల్లాలోన బాధితులు కామవరం శివన్న చిప్పగిరి లక్ష్మీనారాయణ బొందిమడుగుల టిఎమ్ రమేష్ సతీష్ కర్నూల్ మనోహర్ సంజన కల్కుంట గోవిందమ్మ గుండమ్మ జానకమ్మ ఆరోస్మిత్ద బురుజుల ఈ దళితుల పట్ల కులాంతర వివాహాలు గ్రామపంచాయతీలో ఆర్థిక ఎదుగుదల కారణంతో వివక్ష తో కూడిన హత్యలు దారుణమని బాధిత కుటుంబాలకి కోటి రూపాయలు ఎక్స్గ్రెసియా అందించాలని తక్షణమే బాధ్యులు పై కఠిన చర్యలు అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమానికి జిల్లా సలహాదారులు సుంకన్న, శాంత రాజు, కోశాధికారి సలీం భాష కార్యదర్శి నాగన్న కర్నూల్ సిటీ కన్వీనర్ సాదిక్ భాషా బిఎస్ఎఫ్ రాయలసీమ జోనల్ ఇన్చార్జిలు బొగ్గుల హనుమన్న పత్తికొండ డివిజన్ అధ్యక్షుడు అశోక్ ఆలూరు అధ్యక్షులు కొమ్ము రమేష్ మంత్రాలయం అధ్యక్షులు బోయ రవికుమార్ ఎమ్మిగనూరు అధ్యక్షులు ఆంధ్ర బంగారప్ప కోడుమూరు అధ్యక్షులు భాస్కర్ ఆదోని అధ్యక్షులు ఫయాజ్ బాషా అబ్రహాము యేసు రామాంజనేయులు బాలు రాజు మండల కమిటీ సభ్యులు యోగానంద యోసేపు లింగన్న లక్ష్మీనారాయణ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు ధర్నా అనంతరం డి ఆర్ ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది



## నలుగురు పేకాట రాయుళ్ల అరెస్టు - ఎస్సై రామిరెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 28, నంది పత్రిక** ఉయ్యాలవాడ మండల పరిధిలోని ఆర్.జంబులదిన్నె గ్రామ పొలిమేరలోని కంప చెట్లలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను ఉయ్యాలవాడ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ రామిరెడ్డి తెలిపిన సమాచారం మేరకు పేకాట ఆడుతున్నారన్న సమాచారం అందిన వెంటనే తమ సిబ్బందితో కలిసి ఆ ప్రాంతంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని, వారి వద్ద నుండి రూ. 5,200 నగదుతో పాటు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామిరెడ్డి మాట్లాడుతూ ఉయ్యాలవాడ మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కార్యక్రమానికి కడప నుంచి విస్తృత భాగస్వామ్యం కల్పించాలి...!

## 30 హార్టికల్చర్ క్లస్టర్ల నుంచి సుమారు 3,000 మంది రైతులు.. ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులతో సమీక్ష




**కడప బ్యూరో చీఫ్, సెప్టెంబరు 28: నంది పత్రిక** రాయలసీమను ప్రపంచస్థాయి ఉద్యాన పంటల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అక్టోబర్ 2న అన్నమయ్య జిల్లా మదనపల్లెలో నిర్వహించనున్న "రాయలసీమ రైజింగ్గ్లోబల్ హార్టికల్చర్ హబ్" ప్రారంభ కార్యక్రమానికి వైఎస్ఆర్ కడప జిల్లా నుంచి విస్తృత భాగస్వామ్యాన్ని కల్పించేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో జేసీ డా. నిధి మీనా, సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, డీఆర్వో కే. మల్లికార్జునుడుతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మదనపల్లెలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి పాల్గొననున్న గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లాలోని ఉద్యానవన క్లస్టర్ల భాగస్వామ్యం, రైతుల తరలింపు, రవాణా, భద్రత, సమన్వయం తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లాలోని 30 హార్టికల్చర్ క్లస్టర్ల నుంచి సుమారు 3,000 మంది రైతులు మదనపల్లె కార్యక్రమానికి హాజరుకానున్న నేపథ్యంలో, ప్రతి క్లస్టర్ నుంచి రెండు బస్సుల చొప్పున ఏర్పాటు చేసేలా రవాణా అధికారులకు సూచించారు. రైతులను సురక్షితంగా కార్యక్రమ ప్రాంగణానికి తీసుకెళ్లడం, తిరిగి స్వస్థలాలకు చేర్చడం వరకు సంబంధిత ఇన్‌చార్జి అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి క్లస్టర్‌కు కేటాయించిన బస్సుల వివరాలను ముందుగానే సిద్ధం చేసి, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన సమన్వయంతో రవాణా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. రైతుల సంఖ్యకు అనుగుణంగా వాహనాలను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి వాహనానికి ఇన్‌చార్జిలను నియమించి నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని సూచించారు. రైతులకు తాగునీరు, ఆహారం, ఇతర మౌలిక సదుపాయాల్లో ఎలాంటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. వాహనాల రాకపోకలు, రైతుల సమీకరణ, సమయపాలనలో సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

**జిల్లా వ్యాప్తంగా సాంస్కృతిక, వక్తృత్వ పోటీలు నిర్వహించాలి...**

గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కార్యక్రమం ప్రాధాన్యతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా జిల్లా వ్యాప్తంగా సాంస్కృతిక, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులను పెద్దఎత్తున భాగస్వామ్యం చేయాలని, ఆయా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

**అన్ని నియోజకవర్గాల్లో ట్రాక్టర్ ర్యాలీలు...** రైతుల్లో ఉత్సాహాన్ని నింపేలా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ట్రాక్టర్ ర్యాలీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక్కో నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లను సమీకరించి ర్యాలీలను నిర్వహించాలని, స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. రైతులను చైతన్యపరిచేలా, రాయలసీమను ఉద్యాన పంటల హబ్‌గా అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రతిబింబించే విధంగా ఈ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

**సోషల్ మీడియా, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం..**

రాయలసీమ రైజింగ్గ్లోబల్ హార్టికల్చర్ హబ్" కార్యక్రమానికి సంబంధించి సోషల్ మీడియా, పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమం లక్ష్యాలు, ఉద్యాన పంటల అభివృద్ధి, రైతులకు కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు.జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు కూడా సోషల్ మీడియా వేదికగా భాగస్వామ్యం కావాలని, స్థానికంగా కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. సామాజిక మాధ్యమాల్లో సమన్వయంతో ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, కార్యక్రమానికి ప్రజలు, రైతులు, విద్యార్థులు, మహిళా సంఘాల భాగస్వామ్యం పెరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాయలసీమ రైజింగ్గ్లోబల్ హార్టికల్చర్ హబ్"లో భాగంగా జిల్లాలోని ప్రతి ఉద్యానవన క్లస్టర్‌కు సంబంధించిన కార్యక్రమాలు, రైతుల భాగస్వామ్యం, క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఉద్యాన పంటల ఆధారంగా రైతులకు మెరుగైన ఆదాయం, మార్కెట్ అవకాశాలు, సూక్ష్మ సేద్యం, పంట అనంతర నిర్వహణ, శీతల గిడ్డంగులు, ఎగుమతులు వంటి అంశాలపై ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను రైతులకు విస్తృతంగా వివరించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రకారం అవగాహన, రైతుల సమీకరణ, క్షేత్రస్థాయి ప్రదర్శనలు, ప్రచార కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు అక్టోబర్ 2న మదనపల్లెలో జరిగే ప్రారంభ కార్యక్రమాన్ని జిల్లాలోని రైతులు వీక్షించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో కడప, పులివెందుల ఆర్డీవోలు మురళి, చిన్నయ్య, డీఆర్డీఏ, ఉద్యానవన, ఏపీఎంఐపి, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, రవాణా, పోలీసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధు పట్ల అప్రమత్తముగా ఉండాలి... డాక్టర్ సాబా



**జూపాడుబంగ్లా, సెప్టెంబర్ :28: (నంది పత్రిక)** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సాబా సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాబా మాట్లాడుతూ కలుషిత ఆహారం, కలుషితమైన నీరు వలన ఈ కాలంలో జ్వరాలు అతిసారము ఇంటివి ప్రబోల్లే అవకాశం ఉందని విష జ్వరాలు రాకుండా కాచి చల్లార్చి వడబోసిన నీటిని తాగాలి, అతిసారం లక్షణాలు కనిపిస్తే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలి అన్నారు . దోమల వలన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వంటి విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో మురుగు నీరు నిలువ లేకుండా జాగ్రత్త తీసుకోవాలి. సిజినల్ వ్యాధులు వ్యాపించకుండా దోమతెరలు ఉపయోగించుకోవాలి అన్నారు. వర్షాకాలంలో వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, అతిసారం, జలుబు, దగ్గు, చర్మవ్యాధులు, తదితర వ్యాధులు వస్తే వెంటనే సమీపంలోని ప్రభుత్వ హాస్పటల్ వైద్యులను సంప్రదించాలి. ప్రభుత్వం పేదలకు ఉచితముగా అందిస్తున్న ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## రెగ్యులర్ యోగ కోచ్ ను నియమించాలి

### పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేసిన జిల్లా యోగా సంఘం అధ్యక్షుడు అవినాష్ శెట్టి



**కర్నూలు సిటీ నంది పత్రిక** జిల్లాలో యోగా కోచ్ ను శాశ్వత ప్రాతిపదికను నియమించాలని జిల్లా యోగా సంఘం అధ్యక్షుడు అవినాష్ శెట్టి డిమాండ్ చేశారు ఈ మేరకు సోమవారం పిజిఆర్ఎస్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్లా కమర్ ను అవినాష్ శెట్టి కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా అవినాష్ శెట్టి మాట్లాడుతూ శాప్ బోర్డు నిర్ణయానికి వ్యతిరేకంగా రిటైర్డ్ యోగ కోచ్ ను ఎలా కొనసాగిస్తున్నారు అని ప్రశ్నించారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నందు రెగ్యులర్ యోగ కోచ్ ను నియమించాలని డిమాండ్ చేశారు సత్యనారాయణ యోగ కోచ్ ఉన్న సమయంలో ఏ ఒక్క క్రీడాకారున్ని తీర్చిదిద్దలేదని ఆరోపించారు. రిటైర్ అయిన తర్వాత కూడా క్రీడాకారుల తయారు చేసి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలకు పంపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన స్థానంలో మరొకరిని నియమించి యోగా క్రీడాభివృద్ధికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ను కోరినట్లు వివరించారు. జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ డిఎస్డివో భూపతిరావును పిలిచి ఆరా తీశారు. సమస్యని త్వరతరగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డిఎస్డిఓకు సూచించారు.

## ఇన్విటేషనల్ టైక్వాండో ఛాంపియన్షిప్ లో సంసీద్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ




**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూల్ నగరం ప్రభుత్వ టౌన్ మోడల్ పాఠశాల నందు నిర్వహించిన ఇన్విటేషన్ టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలలో సంసిద్ పాఠశాల విద్యార్థులు పాల్గొని పథకాలను సాధించారు. ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు మోహిత్ రామ్, ఇర్ఫాన్, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులు ఆరుష్ రెడ్డి, సనా, తృతీయ స్థానం సాధించిన విద్యార్థులు విశ్వక్, కార్తీక్, రానా, సాన్విక, అసదుల్లా. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థులకు మెడల్స్ ను అందజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ పి రహమతుల్లా మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలు నేర్చుకోవడం వల్ల మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు మా పాఠశాలలో ఇలాంటి ఆత్మరక్షణ క్రీడల్లో విద్యార్థులు రాణిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ షేక్ ఇర్ఫాన్ తైక్వాండో కోచ్ ఎస్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## మచిలీపట్నం కర్నూలు మధ్య కొత్త త్రి-వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు

### నంద్యాల ప్రజలకు మరింత మెరుగైన రైలు కనెక్టివిటీ



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 28 . (నంది పత్రిక ):**ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమైన రైల్వే శుభవార్తగా, మచిలీపట్నం కర్నూలు సిటీ మధ్య కొత్త త్రి-వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును భారతీయ రైల్వే ఆమోదించింది. ఈ రైలు విజయవాడ మీదుగా నడుస్తూ కోస్తా ఆంధ్ర, మధ్య ఆంధ్ర మరియు రాయలసీమ ప్రాంతాల మధ్య రైలు కనెక్టివిటీని మరింత బలోపేతం చేయనుంది.ఈ కొత్త రైలు ద్వారా గుడివాడ, విజయవాడ, నరసరావుపేట, వినుకొండ, దొనకొండ, మార్కాపురం రోడ్, కంభం, గిద్దలూరు, దిగువమెట్ట, నంద్యాల, బేతంచెర్ల, డోన్ తదితర ప్రాంతాలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుంది.

**నంద్యాల ప్రజలకు ప్రత్యేక ప్రయోజనాలు**ఈ రైలు నంద్యాల ప్రాంత ప్రజలకు అనేక విధాలుగా ఉపయోగకరంగా ఉండనుంది. – మచిలీపట్నం విజయవాడ నంద్యాల మధ్య నేరుగా రైలు ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వస్తుంది.– విజయవాడ, గుడివాడ వంటి ముఖ్యమైన వాణిజ్య, విద్యా, వైద్య కేంద్రాలకు నంద్యాల నుంచి అదనపు రైలు కనెక్టివిటీ లభిస్తుంది. – గుంటూరు, నరసరావుపేట, వినుకొండ, మార్కాపురం, కంభం, గిద్దలూరు ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన ప్రత్యామ్నాయం లభిస్తుంది. – నంద్యాల నుంచి కోస్తా ఆంధ్ర ప్రాంతాలకు ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, రోగులు, సాధారణ ప్రయాణికులకు ఈ రైలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. – కర్నూలు, నంద్యాల, గిద్దలూరు, కంభం, మార్కాపురం ప్రాంతాల మధ్య పర్యాటక, వాణిజ్య మరియు ఆర్థిక కార్యకలాపాలకు కూడా ఈ రైలు దోహదపడే అవకాశం ఉంది.

**రైలు సమయాలు**

**మచిలీపట్నం కర్నూలు సిటీ:** సాయంత్రం 4:55 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5:45 గంటలకు కర్నూలు సిటీ చేరుతుంది.

**కర్నూలు సిటీ మచిలీపట్నం:** ఉదయం 9:30 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 9:35 గంటలకు మచిలీపట్నం చేరుతుంది. మచిలీపట్నంకర్నూలు సిటీ రైలు సోమవారం, బుధవారం, శనివారం నడుస్తుంది. తిరుగు ప్రయాణంలో కర్నూలుమచిలీపట్నం రైలు మంగళవారం, గురువారం, ఆదివారం నడుస్తుంది.మొత్తం 499 కిలోమీటర్ల దూరాన్ని ఈ రైలు కవర్ చేయనుంది.నంద్యాల రైల్వే ప్రయాణికులకు మరో ముందడుగునంద్యాల ఇప్పటికే రాయలసీమలో ముఖ్యమైన రైల్వే కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, ఈ కొత్త రైలు సేవ నంద్యాల ప్రజల రవాణా అవసరాలను మరింతగా తీర్చే కీలకమైన అదనపు కనెక్టివిటీగా నిలవనుంది. మచిలీపట్నంవిజయవాడనంద్యాలకర్నూలు మధ్య ఈ కొత్త రైలు సేవను ఆమోదించిన భారతీయ రైల్వేకు నంద్యాల ప్రజల తరఫున కృతజ్ఞతలు.

## నాగసానిపల్లెలో వైఎస్సార్‌సీపీ ఐడీ కార్డుల పంపిణీ

**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 28** ఖాజీపేట: నాగసానిపల్లె గ్రామపంచాయతీలో సోమవారం వైఎస్సార్‌సీపీ ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీలు పీవీ రాఘవరెడ్డి, డీబీ కొండారెడ్డి, కూనవారిపల్లె సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్, గ్రామ కమిటీ అధ్యక్షులు సుధాకర్, సురేష్ పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు రామచంద్ర, సుబ్బరాయుడు, శీను నాయక్, నాగార్జున నాయక్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాలకు ఉచిత క్రీడా సామాగ్రి



**కర్నూలు సిటీ నంది పత్రిక** మాధవి నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కర్నూలు బి.క్యాంప లోని ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అందించిన ఉచిత క్రీడా సామగ్రిని కళాశాల ప్రిన్సిపాల్ డా ఎస్ నాగస్వామి నాయక్ కి టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పంపించిన క్రికెట్ బాల్స్, ఫుట్‌బాల్స్, వాలీబాల్స్, బ్యాడ్మింటన్ రాకెట్లు, క్యారమ్, చెస్ బోర్డులు తదితర క్రీడా సామగ్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మల్లికార్జున, విజయశేఖర్, ఉల్గోజి రావు, బాలశంకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ ఆలయ అభివృద్ధికి విరాళం



**బనగానపల్లె సెప్టెంబర్ 28నందిపత్రిక** బనగానపల్లె మండలంలోని టంగుటూరు గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కొరకు కర్నూలు జిల్లా పత్తికొండ తాలూకా మద్దికేర గ్రామానికి చెందిన కొత్తపేట శ్రీకాంత్ రెడ్డి వారి ధర్మపత్ని తులసమ్మ వారి కుమారులు సుమంత్ రెడ్డి మరియు వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ. 50,000 వేల రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.వారి కుటుంబ సభ్యుల పై శ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారిని కోరారు.

## 52 వార్డులకు 217 తుది పోలింగ్ కేంద్రాలు పోస్టర్ విడుదల చేసిన కమిషనర్ బి. శేషన్న




**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 28 ( నంది పత్రిక )** నంద్యాల పురపాలక సంఘం పరిధిలోని 52 వార్డులకు సంబంధించి 217 తుది పోలింగ్ కేంద్రాల జాబితాను మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న సోమవారం మున్సిపల్ కార్యాలయంలో పోస్టర్ రూపంలో విడుదల చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జాబితాను ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వివరాలు మున్సిపల్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం, జిల్లా కోర్టు, మున్సిపల్ మేజిస్ట్రేట్ కోర్టు, ప్రధాన తపాలా కార్యాలయం, రైల్వే స్టేషన్ ఉప తపాలా కార్యాలయం, పోలీస్ కార్యాలయం, పబ్లిక్ గ్రంథాలయాలు, లీడ్ బ్యాంక్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శించినట్లు కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ కళ్యాణి బాయి, ఎసిపి నరసింహ మూర్తి, మున్సిపల్ ఇంజనీర్ నాగభూషణం రెడ్డి,శివుడు నాయక్,రిజ్వానా,రెవెన్యూ ఇన్స్పెక్టర్ శబరీష్,టౌన్ సర్వేయర్ కేశవరెడ్డి ,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సమాయత్తం కావాలి

### మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమావేశం ఏఎస్ పి చిన్ని కృష్ణ



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 28 నంది పత్రిక**రానున్న మున్సిపల్ ఎలక్షన్లను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం అందరు సమాయత్తం కావాలని నంద్యాల జిల్లా ఏ ఆర్ రిజర్వ్ విభాగం అడిషనల్ ఎస్పీ చిన్ని కృష్ణ సూచించారు.ఆళ్లగడ్డ పట్టణం లోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో సోమవారం సబ్ డివిజన్ పరిధిలోని హోమ్ గార్డులకు ఆయన రానున్న ఎన్నికల నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఆదేశాల మేరకు రానున్న స్థానిక సంస్థలు మున్సిపల్ ఎన్నికలలో ఏ ఒక్క చిన్న సమస్య తలెత్తకుండా శాంతిభద్రతల సంరక్షణలో ప్రతి ఒక్క సిబ్బంది భాగస్వాములు కావాలని ఏ ఎస్ పి చిన్ని కృష్ణ పిలుపునిచ్చారు. వారికి కేటాయించిన ప్రదేశాలలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ బివి రమణ,పట్టణ సీఐ నాగరాజరావు పాల్గొన్నారు.

## ఎన్నాళ్లు ఈ వెట్టి చాకిరి? ఏడో రోజుకు చేరిన వీ ఆర్ ఏ ల సహాయ నిరాకరణ సమ్మె

### రాష్ట్రవ్యాప్త సమ్మెకు పోరుమామిళ్ల ఎమ్మార్వోకు నోటీసు అందజేసిన వీ ఆర్ ఏ లు లు

**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 28 (నంది పత్రిక):** తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు ( వీఆర్ఏ )లు చేపట్టిన సహాయ నిరాకరణ సమ్మె ఏడో రోజుకు చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెను కొనసాగించనున్న నేపథ్యంలో కడప జిల్లా పోరుమామిళ్ల మండలానికి చెందిన వీఆర్ఏ లు సోమవారం ఎమ్మార్వోకు సమ్మెకు సంబంధించిన లేఖను అందజేశారు. వీఆర్ఏ లు ఎన్నో ఏళ్లుగా రెవెన్యూ వ్యవస్థలో వివిధ రకాల విధులు నిర్వహిస్తున్నప్పటికీ, తమకు తగిన గౌరవం, వేతనం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పనికి తగ్గ వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో సమాన స్వభావం ఉన్న రెవెన్యూ పోస్టులకు మెరుగైన వేతనాలు అందుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా వీఆర్ఏ లకు సమన్యాయ వేతనాలు అందించాలని కోరారు.

**వీఆర్ఏ ల ప్రధాన డిమాండ్లు:**వీఆర్ఏ లను (వీఆర్వో )లుగా ప్రమోట్ చేయాలి.

వీఆర్ఏ లకు ఉద్యోగ భద్రత కల్పించి గౌరవ వేతనాన్ని పెంచాలి.ప్రస్తుతం అందుతున్న వేతనాన్ని న్యాయబద్ధంగా పెంచి పనికి తగ్గ పారితోషికం అందించాలి. రెవెన్యూ శాఖలో తమ సేవలకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించాలి. "ఎన్నాళ్లు ఈ వెట్టి చాకిరి?" అంటూ వీఆర్ఏ లు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తమపై పని భారం పెరుగుతున్నప్పటికీ, అందుకు అనుగుణంగా వేతనాలు, సౌకర్యాలు కల్పించడం లేదని పేర్కొన్నారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఐక్య పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వీరి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, పనికి తగ్గ గౌరవం, సమన్యాయ వేతనం కల్పించాలని వారు కోరారు. తమ హక్కులు, డిమాండ్లు సాధించే వరకు పోరాటం ఆగదని వీఆర్ఏ లు తెలిపారు.



## పార్టీ బలోపేతమే లక్ష్యంగా సైనికుల్లా పనిచేద్దాం: పాణ్యం బీసీ సెల్ అధ్యక్షుడు భవాని

**కార్యకర్తల కష్టానికి తగిన గుర్తింపు ఇచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ**

**మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు**

**గ్రామ స్థాయి బాధ్యులకు నియామక కార్డుల పంపిణీ**




**నందిపత్రిక కర్నూలు ప్రతినిధి**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు పునరంకితం కావాలని, పార్టీ శ్రేయస్సు కోసం నిరంతరం కష్టపడే ప్రతి ఒక్కరికీ సముచిత గుర్తింపు లభిస్తుందని నూతనంగా నియమితులైన పాణ్యం బీసీ సెల్ అధ్యక్షుడు భవాని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి క్యాంప్ కార్యాలయం నుంచి వివిధ హోదాలకు సంబంధించిన గుర్తింపు కార్డులు మంజూరైన నేపథ్యంలో స్థానికంగా నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రామాల వారీగా నియమితులైన బాధ్యులకు నియామక పత్రాలు (కార్డులు) అందజేశారు. ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ.. నియోజకవర్గ నాయకుడు, గురుతుల్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆశీస్సులతోనే కార్యకర్తలకు ఈ పదవులు దక్కాయని తెలిపారు. ఇన్నాళ్లు పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన సేవాభావాన్ని గుర్తించి వైఎస్సార్‌సీపీ నాయకత్వం గౌరవించిందని కొనియాడారు. కష్టకాలంలోనూ పార్టీ జెండాను మోస్తూ ముందుకెళ్లిన వారికి అండగా నిలవడం వైఎస్సార్‌సీపీ నైజమని అన్నారు. తాను మొదటి నుంచి పార్టీ కోసం నిబద్ధతతో శ్రమిస్తున్నానని, తన పనితీరును గుర్తించి కాటసాని రాంభూపాల్ రెడ్డి పాణ్యం బీసీ సెల్ అధ్యక్షుడిగా కీలక బాధ్యతలను అప్పగించినందుకు ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా ఐక్యంగా నిలిచి పార్టీ పటిష్టతకు అహర్నిశలు శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో వైయస్సార్ సిపి నాయకులు భవాని అభిమానులు పాల్గొన్నారు




## తణుకు ఎస్ కే ఎస్ డి మహిళా కళాశాలలో అక్టోబర్ 03న నిర్వహించే మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ ను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగంచేసు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 28 నంది పత్రిక**సోమవారం భీమవరం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థచే తణుకు కే ఎస్ డి మహిళా కళాశాల నందు అక్టోబర్ 03 వ తారీఖున మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో సుమారు 13 ప్రముఖ కంపెనీలతో పాటు, మరికొన్ని ఇతర కంపెనీలలో ఉద్యోగఅవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. వివిధ కంపెనీలలో మొత్తం 800 లకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందని, 18 – 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులన్నారు. కంపెనీల నియమాలను అనుసరించి ఎంపిక చేస్తారని, నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి ఉన్న వారు ఈ లింక్ నందు ష్ట్రజూం://ఖుఱజూబఅఖుఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కావాలని, ఇతర వివరములకు ఈ క్రింది నెంబర్ల నందు 7330803719961856 0188 సంప్రదించాలని తెలిపారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డిఆర్ఓ పి .గ్లోరియా, జిల్లా కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ బి పి.పెంచల ప్రభాకర్ , జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.లోకమాన్, ఎన్సిఎస్ వై పి కిషోర్ రెడ్డి , జిల్లా పి జి ఆర్ ఎస్ ప్రత్యేక అధికారి వై దోసిరెడ్డి డ్వామా పిడి డా కె సి హెచ్ అప్పారావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ఉండకూడదు

**అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారాలు అందించాలి**

**పీజీఆర్ఎస్‌లో 'రీ-ఓపెన్', 'ఇంప్రాపర్ రెడ్రెసల్' కేసులు పూర్తిగా తగ్గాలి**

**కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి అర్జీని అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారాలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుపై అధికారులు సత్వరంగా స్పందించి,పరిష్కరించాలని, అర్జీదారులకు అందించే ఎండార్స్‌మెంట్‌లు స్పష్టంగా, పూర్తి వివరాలతో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. పరిష్కరించడం సాధ్యం కాని సమస్యల విషయంలో అందుకు గల కారణాలను అర్జీదారులకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో నమోదవుతున్న 'రీ–ఓపెన్', 'ఇంప్రాపర్ రెడ్రెసల్' కేసులను పూర్తిగా తగ్గించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఒకసారి పరిష్కరించిన అర్జీ మళ్లీ రీ–ఓపెన్ అయ్యే పరిస్థితి రాకుండా, సమస్యకు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం అందించాలని సూచించారు. నిబంధనల పరిధిలో సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అర్జీలను గడువు లోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, శివ ప్రసాద్ రెడ్డి, రామ సుబ్బయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు

# పీజీఆర్ఎస్ కు వచ్చిన దరఖాస్తులకు వేగవంతంగా పరిష్కారం చూపాలి

### పిజిఆర్ఎస్‌కు 299 దరఖాస్తులు

### జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్

**నంద్యాల బ్యూరో, సెప్టెంబరు 28(నంది పత్రిక):–** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత నిస్తుందని పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను నిర్ణీత పరిష్కారం చూస్తూ అర్జీదారులు సంతృప్తి చెందేలా చూడాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ద్వారా 299 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. అధికారుల పిజిఆర్ఎస్ లాగిన్‌లలో ఇప్పటివరకు పరిశీలించని 135 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే ఓపెన్ చేసి పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలని, బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. రీఓపెన్ అయిన దరఖాస్తుల్లో ఇంకా 13 అర్జీలు పరిష్కరించాల్సి ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా, ప్రతి అర్జీపై తీసుకున్న చర్యలను పిజిఆర్ఎస్‌లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 158 అర్జీల స్వీకరణ** రెవెన్యూ క్లినిక్స్ ద్వారా జిల్లాలో మొత్తం 158 దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించి 3, అడంగల్ సవరణలకు 17, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22–ఎ భూములకు సంబంధించి 18, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించి 25, రెవెన్యూ కోర్టు విచారణలు/ఆర్ఓఆర్‌కు సంబంధించి 53, సర్వే, రీ–సర్వేలకు సంబంధించి 35, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించి 7 దరఖాస్తులు ఉన్నట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు. రెవెన్యూ క్లినిక్స్‌లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.



**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

1) పురపాలక ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ షరీఫ్ తన ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో జమైన నగదును ఉపసంహరణ చేసుకొనుటకు అవకాశం ఇవ్వడం లేదని కేవలం అసలు నగదుపై జమైన వడ్డీ మాత్రమే ఉపసంహరణకు అవకాశం ఇస్తున్నారని, మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ నిధులపై సమగ్ర విచారణ చేపట్టి ప్రావిడెంట్ ఫండ్ ఖాతా నుండి అవసరమ మేరకు నగదు ఉపసంహరణకు అవకాశం కల్పించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు. 2) నంద్యాల మండలం, అయ్యలూరు గ్రామానికి చెందిన నాగప్ప సర్వే నెం.402/1లో 4.23 ఎకరాలు, 403/ఎలో 1.13 ఎకరాలు, 403/బిలోని 0.47 ఎకరాల పొలాన్ని సాగు చేసుకుంటున్నారని,

ప్రస్తుతం సదురు భూమి సర్వీసు ఈనామ్ నుండి తొలగించగలరని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు. 3) సిరివెళ్ల మండలానికి చెందిన కొల్లి ఓబన్నకు సర్వే నెం.975/2లో 0.25 సెంట్ల భూమి కలదని, సదురు భూమి సబ్ రిజిస్టర్ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా చూపుతోందని విచారణ జరిపి సదురు పొలాన్ని ప్రభుత్వ భూరికార్డుల నుండి తొలగించగలరని జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రాము నాయక్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాక వినాయకుడికి మహానంది దేవస్థానం తరపున పట్టువస్త్రాలు అందజేత



**మహానంది సెప్టెంబర్ 28 (నంది పత్రిక):–** మహానంది దేవస్థానం తరపున కాణిపాకంలో వెలసిన వరసిద్ధి వినాయకస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సోమవారం చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి దంపతులు,ఈవో శ్రీనివాసరెడ్డి, పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాల సమయంలో మహానంది దేవస్థానం తరపున పట్టువస్త్రాలను సమరిస్తున్నట్లు వారు తెలిపారు.కాణిపాక ఆలయ చైర్మన్ మణి నాయుడు , ఈవో పెంచల కిషోర్,ఏఈవో ధనుంజయ అర్చకులు, వేదపండితులు మహానంది దేవస్థానం చైర్మన్, ఈవో, ధర్మకర్త మండలి సభ్యులను ఘనంగా ఆహ్వానించారు.అనంతరం సంప్రదాయ బద్ధంగా మేళతాళాలతో స్వయంభు వరసిద్ధి వినాయక స్వామికి మహానంది దేవస్థానం తరుపున పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం మహానంది దేవస్థానం చైర్మన్, ఈవో, ధర్మకర్త మండలి సభ్యులు , అర్చకులను కాణిపాక చైర్మన్, ఏఈవో వేదపండితులు వేద ఆశీర్వచనాలు చేసి, సత్కరించారు. వీరి వెంట ఆలయ ఏఈవో మధు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.



# పరిశ్రమల మార్గదర్శక కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి..



### కొత్తగా పరిశ్రమలు స్థాపించాలనుకునే ఔత్సాహికులకు ప్రభుత్వం ప్రోత్సాహం

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 28 నంది పత్రిక** జిల్లాలో కొత్తగా పరిశ్రమలు, స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించాలనుకునే ఔత్సాహికులకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల ద్వారా రుణ సదుపాయాలు కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం, పథకాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో పరిశ్రమల మార్గదర్శక కేంద్రం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.సోమవారం కలెక్టరేట్‌లో డీఆర్‌డీఏ, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశ్రమల మార్గదర్శక కేంద్రంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఔత్సాహికులకు రుణ మంజూరు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్త్రీనిధి, ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తుల అభివృద్ధి పథకం (పీఎంఎఫ్ఎంఈ), ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ) వంటి సంబంధించిన పథకాలు తదితర ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా పరిశ్రమలు స్థాపించాలనే ఆసక్తి ఉన్న వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు.కొత్తగా వ్యాపారాలు, పరిశ్రమలు ప్రారంభించాలనుకునే వారికి పథకాల ఎంపిక, రుణాల దరఖాస్తు విధానం, అవసరమైన అనుమతులు, ఆహార భద్రతా లైసెన్సులు తదితర అంశాలపై ఒకే చోట అవసరమైన మార్గదర్శకత్వం అందించడమే పరిశ్రమల మార్గదర్శక కేంద్రం ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ తెలిపారు. ఈ కేంద్రం ద్వారా మరింత మంది యువత, మహిళలు, ఔత్సాహికులు స్వయం ఉపాధి, పరిశ్రమల స్థాపన వైపు వచ్చేలా ప్రోత్సహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.ఇప్పటివరకు ఈ కార్యక్రమం ద్వారా ఆహార లైసెన్సులకు సంబంధించి 50 మందికి, ప్రధానమంత్రి ఉద్యమీ ఆధార్ ద్వారా 145 మందికి రుణ సదుపాయం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు.సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 27 మంది ఔత్సాహికులకు రుణాలు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. ఇందులో స్త్రీనిధి ద్వారా 23 మందికి ఒక్కొక్కరికి రూ.3 లక్షల చొప్పున, ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తుల అభివృద్ధి పథకం ద్వారా నలుగురికి ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున రుణాలు మంజూరు చేసినట్లు వివరించారు.మంజూరైన రుణాలకు సంబంధించిన చెక్కులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఔత్సాహికులకు అందజేశారు. రుణాలను సద్వినియోగం చేసుకుని ప్రణాళికాబద్ధంగా పరిశ్రమలను నిర్వహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు.జిల్లాలో పరిశ్రమలు, స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేయాలనుకునే యువత, మహిళలు, ఔత్సాహికులు ప్రతి సోమవారం నిర్వహించే పరిశ్రమల మార్గదర్శక కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఎం.ఎస్.ఎస్ వేణుగోపాల్, పరిశ్రమల శాఖ అధికారి మంగపతి, డిపిఎం ఎస్ కుసుమకుమారి, స్త్రీనిధి నుంచి ఏజీఎం ఆర్ రమణమ్మ , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నంద్యాలలో 'ప్రపంచ రేబీస్ దినోత్సవం' పోస్టర్ ఆవిష్కరణ




**నంద్యాల బ్యూరో: సెప్టెంబర్. 28(నంది పత్రిక):–** ప్రపంచ రేబీస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నశీద్యాల జిల్లా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎం &హెచ్ఓ) డాక్టర్ శారద బాయి, జిల్లా సర్వేలెన్స్ అధికారి డాక్టర్ యస్. అశ్రుఫ్ ఆలీ, జిల్లా "ప్రపంచ రేబీస్ దినోత్సవం – 2026" పోస్టర్ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డాక్టర్ ప్రసన్న లక్ష్మి, డి పి యమ్ ఓ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ శ్రీజ ఇతర వైద్యులు మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. "కలిసి ఉంటే మరింత బలం" (స్ట్రాంగర్ టూగెథర్) అనే నినాదంతో రేబీస్ వ్యాధిపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రేబీస్ వ్యాధి నివారణ, కుక్కలు, తదితర జంతువుల కాటు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండటం, కుక్క కరిచిన వెంటనే గాయాన్ని సబ్బు, నీటితో శుభ్రంగా కడిగి, ఆలస్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ వైద్యసంస్థను సంప్రదించి అవసరమైన యాంటీ రేబీస్ వ్యాక్సిన్ మరియు వైద్య చికిత్స పొందాలని అధికారులు సూచించారు. "రేబీస్‌ను నివారించవచ్చు అవగాహనతో ప్రాణాలను కాపాడవచ్చు" అనే సందేశంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులు పిలుపునిచ్చారు.

# ఫిర్యాదుల పరిష్కారంలో తక్షణ చర్యలు తీసుకోవాలి







## నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,

**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 28 నంది పత్రిక**ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య ఇస్తుందని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదుల పై తక్షణమే స్పందించి నిర్ణీత గడువు లోగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ, డిఆర్ఓ పి.గ్లోరియా, కలెక్టరేట్ కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ బి. పెంచల ప్రభాకర్, పిజిఆర్ఎస్ జిల్లా ప్రత్యేక అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డా. కె సి హెచ్ అప్పారావు,జిల్లాలో పలు ప్రాంతం నుండి వచ్చిన ప్రజల నుండి పి జి ఆర్ ఎస్ 161 రెవెన్యూ 42 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులతో సమీక్షిస్తూ, ప్రజలు తమ సమస్య పరిష్కారం కోసం పదేపదే కార్యాలయాలు చుట్టూ తిరగకుండా పి జి ఆర్ ఎస్ లో నమోదయ్యే ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు బాధ్యతగా తీసుకొని ఫిర్యాదుదారులకు సంతృప్తికరమైన పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులను శాఖల వారీగా సమీక్షించి వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పరిష్కారంలో జాప్యం జరగకుండా నిర్ణీత గడువు లోగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదుల్లో మరలా పునరావృతం అవుతున్న సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు.

కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ దత్తత గ్రామం పెదమైన వాని లంక లో అమలవుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఇంకా పూర్తికాని పనులకు నిధులు అవసరాన్ని బట్టి ప్రభుత్వానికి నివేదికలు పంపే విధంగా డి ఎల్ డి వో భీమవరం వారిని ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

**లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలి** పైన నుండి వస్తున్న గోదావరి వరద కారణంగా పశ్చిమగోదావరి జిల్లా గోదావరి నది పరివాహక ప్రాంతాలైన లంక గ్రామాలు వరద ముంపుకు గురి అయ్యే అవకాశం ఉన్నందున లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసి ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలైన రెవెన్యూ, వ్యవసాయ, హార్టికల్చర్, మత్స్యశాఖ, , తదితర శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. ఏటువంటి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ, పారిశు ధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని పంచాయతీ శాఖ అధికారులను ఆదేశించారు.

**పి జి ఆర్ ఎస్ లో స్వీకరించిన ఫిర్యాదులలో కొన్ని**

పెనుగొండ గ్రామం జడ్డు వారి వీధి నివాసి ముత్యాల సూర్యకాంతం 75 సంవత్సరములు వారి ఇంటికి ఆనుకుని ఉన్న పక్క స్థలములో చుట్టుపక్కల వారు వ్యర్థపదార్థాలు చెత్తను తీసుకొచ్చి పాడవేస్తున్నారు. దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఆన్లైన్ లో గ్రీవెన్స్ ఫిర్యాదు చేసినప్పటికీ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు చర్యలు తీసుకుని చెత్త తొలగించాలని కోరారు. భీమవరం మండలం యనమదుర్రు గ్రామం నుండి రాయి రాజేష్, గొల్లపల్లి మార్తా, గొల్ల లక్ష్మి, పూల.వెంకటేష్ తదితరులు 100 సంవత్సరాలుగా వాడుకలో ఉన్న రహదారిని దౌర్జన్యంగా ఆక్రమించి దారిని మూసివేశారు. చర్యలు తీసుకుని దారిని పునరుద్దించాలని కోరారు,

కాళ్ల మండలం కాళ్లకూరు గ్రామం నుండి నంద్యాల సత్యం రెండు కళ్ళు కనిపించడం లేదు వృద్ధాప్య పెన్షన్ వస్తుంది సరిపోవడం లేదు వికలాంగు పెన్షన్ 6 వేల రూపాయలు మంజూరు చేయాలని కోరారు.వీరవాసరం మండలం అండలూరు గ్రామం నుండి కుసుమే లక్ష్మి, ప్రభుత్వ వారు ఇచ్చిన ఇంటి స్థలంలో ఇల్లు నిర్మించుటకు ఆటంకం కల్పిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు వీరవాసరం మండలం రాయకుదురు గ్రామం నుండి సెలబోయిన సూర్య వెంకట సత్యనారాయణ, రాయకుదురు గ్రామం రెవిన్యూ పరిధిలో సర్వే నెంబరు 56-బి నందు నాకు 97 సెంట్లు భూమి కలదు ప్రభుత్వం వారు చేసిన రీ సర్వేలో ఎల్పీ నెంబర్ నిర్ణయించినప్పుడు 95 సెంట్లుగా నిర్ధారించినారు. సరిహద్దు భూమీ 25 సెంట్లుకు గాను 29 సెంట్లుగా నమోదు చేసినారు. నా భూమి మరల సర్వే చేసి ఎఫ్.ఎం.బి ప్రకారం నమోదు చేసి ఎల్పీ నెంబర్లు ఇప్పించాలని కోరారు.పెంటపాడు మండలం ముదునూరు గ్రామం నుండి అడ్డగర్ల వీరన్న 62 సంవత్సరములు తెల్ల రేషన్ కార్డు కలిగియున్నాను మరి ఏ ఇతర ఆదాయం లేదు వృద్ధాప్య పింఛన్ కొరకు మంజూరు చేసుకోగా అనర్హుడునని అంటున్నారు. పరిశీలించి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలనివివి కోరారు.ఉండి మండలం ఉప్పులూరు గ్రామం నుండి పాపోలు వెంకట సత్యలక్ష్మి శేష కుమారి 46 సంవత్సరాలు భర్త నుండి విడిపోయి చాలా కాలముగా వంటరి గా జీవిస్తున్నాను ఒంటరి మహిళ పింఛన్ మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు వయోవృద్ధుల సంక్షేమం అప్పిలేట్ ట్రిబునల్ మెంబరు మేళం దుర్గాప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 28 నంది పత్రిక**జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం భీమవరంలోని ఏఆర్కేఆర్ ఎం.పి.ఎల్. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు పరిశుభ్రతను పాటించడంతో పాటు నులిపురుగుల నివారణ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.నులిపురుగులు ఎలా ఏర్పడతాయి, వాటి వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై వాటి ప్రభావం వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం ద్వారా అనేక రకాల వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. భోజనం చేయడానికి ముందు, మరుగుదొడ్డిని ఉపయోగించిన తర్వాత, బయట నుంచి ఇంటికి వచ్చినప్పుడు చేతులను తప్పనిసరిగా శుభ్రం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో ముందుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సి. భారత లక్ష్మి, జిల్లా నులిపురుగుల నిర్మూలన వైద్యాధికారి డాక్టర్ వి. క్రాంతి కుమార్ స్వయంగా నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకున్న పిల్లలకు స్ఫూర్తి కల్పించారు. అనంతరం విద్యార్థులు మాత్రలను చక్కగా వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఓ.వి.ఎస్. అనిల్ కుమార్, మారుతినగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎ. సుమా, మండల విద్యాశాఖ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిపై కఠిన చర్యలు జిల్లా వైద్య శాఖ అధికారి డా. సి హెచ్ వి భారతలక్ష్మి



**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 28 నంది పత్రిక** జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టవిరుద్ధంగా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయకూడదని పశ్చిమ గోదావరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డా. సిహెచ్ వి భారతలక్ష్మి, అన్నారు. సోమవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిహెచ్ వి భారతలక్ష్మి అధ్యక్షతన జిల్లా స్థాయి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కమిటీ సలహా సంఘం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న అన్ని స్కానింగ్ కేంద్రాలను ఎప్పటికప్పుడు ఆకస్మికంగా తనిఖీ చేయాలని మరియు అక్కడ ఉన్న రికార్డులు, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అలాగే లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిని పట్టుకోవడానికి క్రమం తప్పకుండా స్ట్రింగ్ ఆపరేషన్లు నిర్వహించాలని, జిల్లాలో ఆడపిల్లల నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలను ప్రోత్సహించేలా గోడ పత్రికలు, హోర్డింగులు లేదా ఎలాంటి వాణిజ్య ప్రకటనలు చేసినా సహించేది లేదని ఆయన హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే పి.సి.పి.ఎన్.డి.టి చట్టం 1994, నిబంధనలు 1996 ప్రకారం స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులపై కఠిన చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇలాంటి అసాంఘిక విధానాలను ఎవరూ ప్రోత్సహించకూడదని, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రోగనిరోధక శాఖ అధికారి డాక్టర్ దేవసుధాలక్ష్మి, డాక్టర్ ఎం. సుబ్బలక్ష్మి, డాక్టర్ కె. ప్రవీణ్ కుమార్, డిప్యూటీ డెమో రాజా అక్కులు, డీ వై హెచ్ఈ వి.ఎస్.ఆర్.కె. కుమారి, ఎం పి హెచ్ ఇ ఓ తదితరులు పాల్గొన్నారు.

## పేదల జీవితాల్లో వెలుగులు

### 30వ తేదీ పట్టాభిషేకానికి అందరూ హాజరు కావాలి 7వ డివిజన్ చంద్ర రాజేశ్వరరావు నగర్‌లో నివాసితులను స్వయంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్



**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 28 నంది పత్రిక**పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా తమ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. సోమవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 7వ డివిజన్ చంద్ర రాజేశ్వరరరావు నగర్‌లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. ఈ నెల 30వ తేది జరిగే పట్టాభిషేకం కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా అక్కడి నివాసితులను ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా తమ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి మొదటి రోజు నుంచే పేదల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకుంటోందని చెప్పారు. అందులో భాగంగానే ఇప్పుడు పేదలకు పూర్తిస్థాయి హక్కులతో పట్టాలను అందచేస్తున్నామని, ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క హాజరు కావాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అక్కడివారిని కలిసి కోరారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పడమట సతీష్‌చంద్ర, పెనుకొండ శ్రీనివాస్, పడాల గంగాధర్, దయాల శిరీషా గాంధీ, కోటా లక్ష్మి, కర్రీ రాజేష్, పడాల వాసు తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్‌పై బండి సంజయ్ ఫైర్.. దేవుళ్లను కూడా విభజిస్తారా?

**రాముడు, శివుడి మధ్య రేవంత్ రెడ్డి రాజకీయ చిచ్చు పెడుతున్నారన్న బండి సంజయ్**

**కులం, ప్రాంతం తర్వాత దేవుళ్లను కూడా విభజిస్తున్న కాంగ్రెస్ అని విమర్శ**

**దక్షిణ కాశీ, దక్షిణ అయోధ్య ఉన్న రాష్ట్రంలో ఇలాంటి రాజకీయాలు సరికాదంటూ హితవు**

**ప్రధాని మోదీ కాశీ విశ్వనాథుని భక్తుడని, వేములవాడకు వచ్చారని గుర్తుచేశారు**

**ఓట్ల కోసం దేవుళ్లను వాడుకుని, ఇప్పుడు విభజిస్తున్నారని తీవ్ర ఆరోపణ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దేవుళ్లను కూడా విభజించే నీచమైన ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. రాముడు, శివుడి మధ్య రాజకీయ విభజన రేఖలు గీస్తూ, ఉత్తర, దక్షిణ భారత దేవుళ్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో దుయ్యబట్టారు."కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు దేవుళ్ల మధ్య కూడా విభేదాలు సృష్టిస్తూ కొత్త హాలాహలాన్ని తయారు చేస్తోంది" అని బండి సంజయ్ విమర్శించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ, దక్షిణ అయోధ్యగా పిలవబడే భద్రాచలం ఉన్న తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డికి ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు. "మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న మహబూబ్‌నగర్‌లోనే హరిహర క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన మన్యంకొండ ఉంది. శివుడు, విష్ణువుల ఐక్యతకు ప్రతీక అయిన ఆ క్షేత్రం గురించి మీకు తెలియదా?" అని నిలదీశారు.ప్రధాని నరేంద్ర మోదీ కాశీ విశ్వనాథుడైన శివుడికి ప్రాతినిధ్యం వహిస్తున్నారని, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న మొట్టమొదటి ప్రధాని కూడా ఆయనేనని బండి సంజయ్ గుర్తుచేశారు. "ఎన్నికల సమయంలో దేవుళ్లపై ప్రమాణాలు చేసి ఓట్లు అడిగిన మీరు, ఇప్పుడు అదే ప్రజలను విభజించడానికి దేవుళ్లకు కులం, ప్రాంతం అంటగడుతున్నారు. శివుడి హృదయంలో విష్ణువు, విష్ణువు హృదయంలో శివుడు ఉంటారనేదే సనాతన ధర్మం" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ విభజన రాజకీయాలను హిందువులు గమనించాలని, బీజేపీ నేతలు 'హర్ హర్ మహాదేవ్' అనరని చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని, ప్రధాని మోదీ స్వయంగా ఆ నినాదం చేస్తారని స్పష్టం చేశారు.



## 30వ తేదిన పేదలకు పట్టాభిషేకం కార్యక్రమం

### వేల కోట్ల విలువైన భూముల పట్టాలను పేదలకు అందచేస్తున్నాం 14వ డివిజన్‌లో రూ.80 లక్షల అంచనా వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్



**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 28 నంది పత్రిక**ఈ నెల 30వ తేది, రేపు బుధవారంనాడు నగరంలో పట్టాభిషేకం పేరుతో వేల కోట్ల రూపాయల విలువైన భూములకు చెందిన పట్టాలను పేదలకు ఉచితంగా అందచేస్తున్నామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. సోమవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 14వ డివిజన్ చేపల మార్కెట్ దగ్గర రూ.80 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హజరై భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో ఈ నెల 30వ తేదిన పట్టాభిషేకం పేరుతో పేదలకు వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములలో నివాసం ఉంటున్న వారికి పూర్తి హక్కులతో పట్టాల పంపిణీ చేయనున్నామన్నారు. ప్రభుత్వ భూముల్లో పేదలు నివాసాలు ఏర్పాటు చేసుకున్నప్పటికీ, వాటికి పట్టాలు లేకపోవడంతో బ్యాంకు రుణాలను పొందలేకపోతున్నారు. తమ పిల్లలకు ఈ ఆస్తిని వారి పేరుతో ఇవ్వడం సాధ్యం కావడంలేదన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రెవెన్యూ శాఖా మంత్రి సత్యప్రసాద్ కలిసి చర్చించుకుని ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారందరికి పట్టాలు మంజూరు చేయాలని నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం దాదాపు రూ.25 వేల కోట్ల రూపాయల విలువైన భూములను పేదలకు పట్టాల రూపంలో అందిస్తోందన్నారు. ఒక్కో కుటుంబానికి 50 గజాల నుంచి వంద గజాల వరకు స్థలం ఉన్న ఇళ్ళకు పట్టాలు ఇవ్వనున్నామని, దీనివల్ల పేద కుటుంబాలకు జీవితాంతం ఉపయోగపడే స్థిరాస్తి వారి సొంతం అవుతుందన్నారు. ఈ పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని దసరా, దీపావళి, క్రిస్మస్, సంక్రాంతి ఈ నాలుగు పండగలు ఒకేసారి వచ్చినంత సంతోషంగా ప్రజలు నిర్వహించుకుంటారని అన్నారు. ముమ్మనేని ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 30వ తేదిన పండుగ వాతావరణం నెలకుందన్నారు. తూర్పు నియోజకవర్గంలోని ఎంతో మంది పట్టాలు ఉన్నా రిజిస్ట్రేషన్ కాని వారికి పూర్తిస్థాయి హక్కులతో పట్టాలు ఇస్తున్నామన్నారు. ఈ రోజు సంజయ్‌గాంధీ కాలనీలో 45 మందికి రిజిస్ట్రేషన్ చేయిస్తున్నామన్నారు. తూర్పు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టాలు ఇచ్చేలా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కృషి చేశారన్నారు. చెన్నుపాటి గాంధీ మాట్లాడుతూ డివిజన్‌లో రూ.80 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులకు చేపట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. డ్రైనేజీ పనులు పూర్తి అయిన తర్వాత మిగిలిన రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేస్తామన్నారు. బిజెపీ నాయకులు పోతంశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ దర్శిపేటలో శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.25 వేల కోట్ల విలువైన పట్టాలను ఈ నెల 30వ తేదిన అందచేస్తున్నారన్నారు. సమస్యను తెలియజేసిన వెంటనే ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్పందించి ఆ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తున్నారని అన్నారు. ఈ నెల 30వ తేదిన పట్టాల పండుగ జరిగే కార్యక్రమాన్ని అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కర్ణ రమేష్, గరికపాటి బద్రి, చెరుకూరు సాంబయ్య, చెన్నుపాటి వజీర్, కర్ణ కోటేశ్వరరావు, అన్నాబత్తుల బాబి, యడ్లపల్లి నాగరాజు, వీరంకి డాంగే కుమారి, గద్దె రమేష్, రేపాకుల ప్రసాద్, షేక్ ఫాతిమా, పాతరెడ్డి వెంకట్రావ్, కెల్లా రమేష్ నాయుడు, గల్లా రవి. ఈఈ రామారావు, ఏఈ భావన తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com